manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
మంగళవారం
25-07-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 174
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


శ్రావణ మాసం, మంగళవారం, తిథి : సప్తమి మ.03.08 వరకు, నక్షత్రం: చిత్తా, తె :12.03 వరకు, వర్జ్యం: ఉ.05.55-07.35 వరకు, దుర్ముహూర్తం: రా.11.15-12.00 వరకు, రాహుకాలం: మ.03.35-05.11 వరకు



## జ్ఞానవాపి మసీద్ కేసులో సర్వే ఆపండి

భారత పురావస్తు శాఖ సర్వేకు సుప్రీం ఆదేశం 2

## మణిపూర్ ఘటనపై చర్చకు మేము సిద్ధమే

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా



**న్యూఢిల్లీ, జూలై 24 :** మణిపూర్ భగభగలు పార్లమెంటులో అలజడి రేపాయి. వెంటనే చర్చ చేపట్టాలని విపక్షాలు సభలో ఉభయసభల్లో ఆందోళన చేపట్టాయి. పార్లమెంట్‌లో ఏం జరిగిదన్న అంశంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ట్వీట్ చేశారు. లోక్‌సభలో ఈవిషయంపై చర్చకు సిద్ధంగా ఉన్నామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించారు. ఈ సున్నితమైన అంశం గురించి దేశం మొత్తం తెలుసుకోవడం చాలా ముఖ్యం అని కూడా ఆయన అన్నారు. ఈ అంశంపై పార్లమెంట్‌లో చర్చించాలని ప్రతిపక్ష పార్టీల నేతలను ..మిగతా 2లో



## మరో రాకెట్ ప్రయోగానికి పిఎస్ఎల్‌వి సిద్ధం..

ఈ నెల 30న ప్రయోగించనున్న ఇస్రో
ఆరు ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టే అవకాశం 2

# ఉచిత విద్యుత్తే మా పాలసీ





బీఆర్ఎస్ ఓ లక్ష్యం కోసం పుట్టిన పార్టీ : సీఎం కేసీఆర్

యాదాద్రిలో కాంగ్రెస్‌కు షాక్! కారెక్కిన అనిల్ కుమార్ రెడ్డి.. జిమ్మేదారి తనదేనన్న కేసీఆర్

బీఆర్ఎస్‌లోకి భువనగిరి డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

మహారాష్ట్రకు చెందిన 76 మంది సర్పంచ్‌ల చేరిక

వీఆర్ఏల పిల్లలకు అర్హతను బట్టి ఉద్యోగాలు : సీఎం కేసీఆర్

### భూములపై సర్వాధికారాలు యజమానులకు..

> వీఆర్వోలు భూముల వివరాలు గందరగోళం చేశారు. ధరణి ద్వారా భూముల డిజిటలైజేషన్‌తో వాటిపై సర్వాధికారాలు యజమానుల చేతికి వచ్చాయి. రాష్ట్రంలోని 2.76 కోట్ల ఎకరాల్లో 1.56 కోట్ల భూమి ఇప్పటికే ధరణిలోకి వచ్చింది. ధరణి మూలంగా రైతుబంధు, భూమికి రక్షణ, ధాన్యం కొనుగోలు వంటివి సులభంగా సాధ్యమవుతాయి. ఇప్పుడు రాష్ట్రంలో భూముల విలువ ఎంతో పెరిగింది. ధరణి లేకపోతే శాంతిభద్రతల సమస్యలు తలెత్తేవి. కొందరు చెప్తున్నట్లు ధరణి తీసేస్తే మళ్లీ లంచాలు మొదలవుతాయి..
>
> - సీఎం కేసీఆర్

హైదరాబాద్, జూలై24 (మనం న్యూస్): 'వ్యవసాయానికి ఉచిత విద్యుత్ మా ప్రభుత్వ పాలసీ. ఈ విషయానికి సంబంధించి కొందరు తెలిసీ తెలియక మాట్లాడుతున్నారు. వాటిని నేను పట్టించుకోను. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో ఈ పథకం నిలబడాలి. గ్రామీణ ప్రాంతాలు, రైతులు బాధలు తొలగిపోయి వంద శాతం బాగుండాలి..'అని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అన్నారు. భూముల డిజిటలైజేషన్ కోసం తెచ్చిన ధరణిని సమస్యగా చిత్రీకరించేందుకు కొన్ని దుష్టశక్తులు పనిచేస్తున్నాయని విమర్శించారు. ధరణితో భూముల మీద యజమానులకు సంపూర్ణ అధికారం వచ్చిందని చెప్పారు. ఈ అధికారాన్ని మీ వద్దే పెట్టుకుంటారా? లేక వదిలేసుకుంటారా? అనేది మీరే నిర్ణయించుకోవాలన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ..మిగతా 2లో

## జల దిగ్బంధంలో ఢిల్లీ!

యమునా నది మళ్లీ మహోగ్రరూపం

ప్రమాదకరస్థాయిని మించి ప్రవహిస్తోన్న యమునా

రైల్వే వంతెనపై రైళ్ల రాకపోకల నిలిపివేత

ఘజియాబాద్‌ను ముంచెత్తిన హిండన్ నది వరదనీరు

నీటిమట్టం పెరగుతుండడం వల్ల.. లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలపై ప్రభావం పడుతోంది: ఢిల్లీ సర్కార్



**న్యూఢిల్లీ, జూలై 24 :** ఎగువనుంచి కురుస్తున్న భారీ వర్షాలతో ఢిల్లీలో యమునమ్మ మళ్లీ మహోగ్రరూపం దాల్చింది. పాత రైల్వే బ్రిడ్జి వద్ద యమునా నది .. 206.42 మీటర్ల ఎత్తులో ప్రమాదకరస్థాయిని మించి ప్రవహిస్తోంది. యమునా ఉద్ధతితో రైల్వే వంతెనపై రైళ్ల రాకపోకలను అధికారులు నిలిపివేశారు. ఢిల్లీ-షాహదారా మధ్య రాకపోకలు నిలిపేశామని, రైళ్లు న్యూఢిల్లీ మీదుగా మళ్లించామని వివరించారు. యమునా నది నీటిమట్టం పెరగుతుండడం వల్ల.. లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలపై ప్రభావం పడుతోందని ఢిల్లీసర్కార్ తెలిపింది. సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు యమునా నది నీటిమట్టం 206.54 మీటర్లకు పెరిగిందని కేంద్ర జల కమిషన్ వెల్లడించింది. సోమవారం సాయంత్రానికల్లా యమునా నది నీటి ఉధృతి తగ్గే అవాకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. జులై 25 వరకు హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో ఢిల్లీ వణికిపోతోంది. హత్నికుండ్ బ్యారేజీ నుంచి భారీగా వరద పోటెత్తితే దేశ రాజధాని మరోసారి జల దిగ్బంధంలో చిక్కుకోవడం ఖాయమని అధికారులు అంచనా వేస్తున్నారు. దీనికి తగ్గట్లుగా ఢిల్లీ నీటిపారుదల, ..మిగతా 2లో



## ట్విట్టర్ పిట్ట ఎగిరిపోయింది

ట్విటర్‌కు కొత్త లోగో.. పిట్ట స్థానంలో 'ఎక్స్'

పిట్టకు ఎలాన్ మస్క్ వీడ్కోలు పలికారు

**న్యూఢిల్లీ, జూలై 24 :** ట్విట్టర్ అధినేత ఎలాన్ మస్క్ అనుకున్నంత పని చేసేశారు. ఫేమస్ ట్విట్టర్‌లోగో 'పిట్ట'ను మార్చేసి 'ఎక్స్' లోగోను తీసుకొచ్చారు. ఆదివారం ట్విట్టర్ లోగో మారుస్తామని ప్రకటించిన మస్క్.. కేవలం 24 గంటల్లోనే పిట్టను ఎగరేశారు. మొదటి నుంచి ట్విట్టర్‌కు బ్లూబర్డ్ ప్రధాన లోగోగా ఉంది. ఇది వరల్డ్ వైడ్‌గా ఫేమస్ అయ్యింది. కోట్లాది ఫాలోవర్స్‌ను సొంతం చేసుకుంది. కానీ నేడు దానికి ఎలాన్ మస్క్ వీడ్కోలు పలికారు. ట్విట్టర్‌ను సూపర్ యాప్‌గా మార్చే ..మిగతా 2లో

### మంచిమాట

మంచి అయినా చెడు అయినా
మన చేతుల్లోనే ఉంటుంది
వాటిని సరిదిద్దుకునే సామర్థ్యం
కూడా మనలో దాగి ఉంటుంది.
తప్పును గ్రహించి సరిదిద్దుకున్న
రోజే పతనానికి దూరంగా
విజయానికి దగ్గరగా అడుగులు
వేయగలుగుతాం.

శుభోదయం

## కేసీఆర్‌కు ఓటేస్తే మన బతుకులు ఆగమే



కేసీఆర్ దమ్ముంటే హుజురాబాద్‌లో తెల్చుకుందాం

హుజురాబాద్ గెలుపులో హుస్నాబాద్ నాయకుల శ్రమ ఉంది

కాంగ్రెస్‌కు ఓటేస్తే కేసీఆర్‌కే పోతుంది

సీఎం కేసీఆర్‌ను గద్దె దించడమే బీజేపీ లక్ష్యం

బీజేపీ ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటేల రాజేందర్

**హుస్నాబాద్, జూలై 24 (మనం న్యూస్) :** సీఎం కేసీఆర్ దమ్ముంటే హుజురాబాద్‌కు వచ్చి పోటీ చేయి తెల్చుకుందాం అంటూ బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటేల రాజేందర్ సవాలు విసిరారు. మండలంలోని పోతారం(జే) గ్రామ శివారులో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుభం గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ మంత్రి, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ హజరైనారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుండి బీజేపీలో చేరిన కార్యకర్తలకు ఆయన కండువా కప్పి బీజేపీలోకి స్వాగతం పలికారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ మోడీ, అమిత్ షా, ..మిగతా 2లో

## నా ముక్కు కాదు.. కేసీఆర్ ముక్కునే నేలకు రాయిస్తా



ఇక్కడ నొక్కేసిన నిధులతోనే కవిత లిక్కర్ వ్యాపారం

జీవన్‌రెడ్డి నాకు తండ్రిలాంటి వారు: అర్వింద్

**నిజామాబాద్, జూలై 24 (మనం న్యూస్):** 'నేను నిరాధార ఆరోపణలు చేస్తున్నానని, నా ముక్కును నేలకు రాయాలని కవిత అంటోంది. నేను ముక్కు కాదు కదా.. ..మిగతా 2లో

# హైదరాబాద్‌లో కుండపోత



రహదారులు జలమయం

భారీగా ట్రాఫిక్ జామ్..

ఇంటి నుంచి బయటకు రావొద్దని డీఆర్ఎఫ్ హెచ్చరిక

'కష్టా' ప్రాజెక్టుల్లోకి చేరుతున్న వరద

55 టీఎంసీలకు చేరిన ఆలమట్టి నీటిమట్టం

కాళేశ్వరం వద్ద తగ్గుతున్న గోదావరి

**హైదరాబాద్, జూలై 24 (మనం న్యూస్):** రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను సోమవారం సాయంత్రం జడివాన వణికించింది. గంటపాటు ఉరుములు, మెరుపులతో కుండపోత వర్షం కురిసింది. రాత్రి వరకు ఓ మోస్తరు వాన కొనసాగుతూనే ఉంది. అత్యధికంగా శివరాంపల్లిలో 6.2, చార్మి నార్లో 6 సెం.మీ. వర్షపాతం నమోదైంది. చాలా ప్రాంతాల్లో నాలుగైదు సెంటీమీటర్ల వరకు పడింది. అనేక ప్రాంతాల్లో రోడ్లపైకి నీరు చేరింది. నాలాలు, మ్యాన్హోల్లు పొంగి పొర్లాయి. దీంతో నగరమంతా ట్రాఫిక్ ..మిగతా 2లో

## మరోమారు అధికారం బిఆర్ఎస్‌దే



అభివృద్ధి, సంక్షేమం మా లక్ష్యం

ప్రజల అండదండలే కొండంత బలం

మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

**నిజామాబాద్, జూలై 24 (మనం న్యూస్):** అభివృద్ధి చేసేవారిని ప్రజలు ఆదరిస్తారని తెలంగాణ ప్రజలు రుజువు చేశారని రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహనిర్మాణ శాఖ మంత్రివేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ..మిగతా 2లో

## నేడు ధర్నాచౌక్‌లో బీజేపీ ధర్నా

బీజేపీ మహాధర్నాకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ 2



## గెలుపే లక్ష్యంగా దూసుకెళ్లండి

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టండి

పార్టీ అంతర్గత విషయాలను బహిరంగ వేదికలపై మాట్లాడొద్దు

బండి సంజయ్‌కు అమిత్ షా దిశానిర్దేశం 2

## జ్ఞానవాపి మసీద్ కేసులో సర్వే ఆపండి

న్యూఢిల్లీ, జూలై 24 : జ్ఞానవాపి మసీదుపై సుప్రీంకోర్టు బ్రేక్ ఇచ్చింది. భారత పురావస్తు శాఖ సర్వేను ఆపాలంటూ స్టే విధించింది. ఈ నెల 26 వరకు సర్వే పనులు ఆపాలంటూ ఆదేశించింది. శాస్త్రీయ సర్వే చేపట్టాలన్న వారణాసి కోర్టు ఉత్తర్వులపై మసీదు నిర్వహణ కమిటీ ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించింది. వెంటనే దీనిపై విచారణ చేపట్టాలని పిటిషన్ దాఖలు చేసింది. ఈరోజు విచారణ జరిపిన చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనం వెంటనే మసీదులో బుధవారం సాయంత్రం 5.00 గంటల వరకు సర్వే పనులు ఆపాలంటూ ఆదేశించింది. ఇదిలా ఉండగా సోమవారం ఉదయం ఈ పురావస్తు సర్వే జరగనుందని వారణాసి జిల్లా మెజిస్ట్రేట్ ఇంతకు ముందే చెప్పారు. ముందుగా పోలీసు బందం మసీదులోకి వెళ్లారు. ఆ తర్వాత 40 పురావస్తు శాఖ అధికారులు లోపలికి వెళ్లారు. అయితే ఓ వైపు సర్వే జరుగుతుండగానే.. మరోవైపు మసీద నిర్వాహణ కమిటీ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేయడం ప్రారంభించింది. ఈ నేపథ్యంలో ఈ సర్వేను తాత్కలికంగా ఆపాలంటూ ఏఎస్ఐను ఆదేశించింది.

## మణిపూర్ ఘటనపై చర్చకు మేము సిద్ధమే

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర హోంమంత్రి అభ్యర్థించారు. సోమవారం లోక్‌సభలో అమిత్ షా మాట్లాడుతూ.. 'ఈ అంశంపై పార్లమెంటులో చర్చించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. ఈ అంశంపై చర్చించాలని ప్రతిపక్షాలను కోరుతున్నాను. ఈ సున్నితమైన అంశం గురించి దేశం తెలుసుకోవడం చాలా ముఖ్యం. అయితే ఈఅంశంపై పార్లమెంట్‌లో ప్రధాని ప్రకటన చేయాలని విపక్షాలు పట్టుబట్టాయి. అయితే ప్రతిపక్షాలు లేవనెత్తిన డిమాండ్‌ను అంగీకరించారు. చర్చను సజావుగా నడపాలని లోక్‌సభ స్పీకర్ స్వయంగా విపక్షాలను పదేపదే అభ్యర్థించారు. అయితే రాజకీయాలు మాత్రమే ఎజెండాగా ఉన్న వారికి జాతీయ విధానం గురించి అర్థం కాలేదన్నారు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్. టీవీల్లో, ట్విట్టర్‌లో చర్చకు పిలుపునిచ్చే ప్రతిప క్షం.. సభలో మాత్రం చర్చను అడ్డుకోవాలని నిర్ణయించుకున్నట్లుగా కనిపించాయి. పొలిటికల్ షో నడపడం తప్ప నిజానిజాలు తెలుసు కోవాలన్నదే ప్రతిపక్షాలకు అసలు లేదని విమర్శించారు. ఇదిలావుం టే, ప్రధాని మోదీ స్టేట్‌మెంట్ ఇచ్చాకే చర్చ జరగాలని విపక్షాలు పట్టుబట్టాయి. చర్చకు అమిత్ షా ఓకే చెప్పినా ఆయన ప్రసంగాన్ని విపక్షాలు అడ్డుకోవడంతో లోక్‌సభ మంగళవారానికి వాయిదా పడింది.

## మరో రాకెట్ ప్రయోగానికి పిఎస్ఎల్‌వి సిద్ధం..

శ్రీహరికోట, జూలై 24 : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో మరో వాణిజ్యపరమైన రాకెట్ ప్రయోగానికి సిద్ధమవుతోంది. పీఎస్ఎల్వీ సి-56 రాకెట్ ప్రయోగం కోసం శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్‌లో సన్నాహాలు జరుగుతున్నాయి. జూలై 30 ఉదయం 6.30 గంటలకు మొదటి లాంచ్ ప్యాడ్ నుంచి డీఎస్ ఎల్ వీ-ఎస్ ఏఆర్ ఉపగ్రహాన్ని పీఎస్ఎల్వీ-సీ56 ప్రయోగించనున్నారు. ఈ ప్రయోగం ద్వారా సింగపూర్‌కు చెందిన డీఎస్-ఎస్ఏఆర్ శాటిలైట్‌తో పాటు మరో ఆరు ఉపగ్రహాలను నింగిలోకి పంపనున్నట్లు ఇస్రో తెలిపింది. సింగపూర్ ప్రభుత్వ ఏజెన్సీలకు ఉపగ్రహ ఛాయాచిత్రాల అవసరాల నిమిత్తం డీఎస్-ఎస్ఏఆర్‌ను ప్రయోగిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. డీఎస్-ఎస్ఏఆర్ తోపాటు టెక్నాలజీ డెమాన్ స్ట్రేషన్ మైక్రో శాటిలైట్ వెలాక్స్-ఏఎం, ఎక్స్‌పెరిమెంటల్ శాటిలైట్ ఆర్కేడ్, 3యూ నానోశాటిలైట్ స్కూబ్-2, ఐవోటీ కనెక్టివిటీ నానోశాటిలైట్ నూలయన్, గలాసియా-2, ఓఆర్బ్-12 స్ట్రైడర్ శాటిలైట్లను కూడా రోదసిలోకి పంపనుంది. గత ఏప్రిల్లో విజయవంతంగా ప్రయోగించిన పిఎస్ఎల్వి-సి55 మిషన్ లాగే.. పిఎస్ఎల్వి-సి56 దాని కోర్-అలోన్ మోడ్లో కాన్ఫిగర్ చేయబడిందని ఇస్రో తెలిపింది. పిఎస్ఎల్వియొక్క ఈ వేరియంట్ ..అదనపు నమ్మకం కోసం దాని మొదటి దశలో.. రాకెట్ స్ట్రాప్-ఆన్ మోటార్లను ఉపయోగించనుంది. ఇది మిషన్ అవసరాలకు తగినట్లుగా.. అనువైన లాంచ్ వెహికల్‌గా మారబోతోంది. డీఎస్టీఏ సింగపూర్ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తోంది. డీఎస్టీఏ, ఎస్టీ ఇంజినీరింగ్ భాగస్వామ్యంతో డీఎస్-ఎస్ఏఆర్ ఉపగ్రహాన్ని అభివృద్ధి చేశారు. ఇది అందుబాటులోకి వస్తే సింగపూర్ ప్రభుత్వంలోని వివిధ ఏజెన్సీల ఉపగ్రహ చిత్రాల అవసరాలకు తోడ్పడుతుంది. ఎస్టీ ఇంజినీరింగ్ తమ వాణిజ్య వినియోగదారుల కోసం మల్టీ మోడల్, హై రెస్పాన్సిబిలిటీ ఇమేజర్, జియోస్పేషియల్ సేవల కోసం దీనిని ఉపయోగిస్తుందని ఇస్రో గత వారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది.

## జల దిగ్బంధంలో ఢిల్లీ!

(మొదటిపేజీ తరువాయి)

వరద నియంత్రణ విభాగం అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇటీవల దేశ రాజధాని ఢిల్లీని యమునా నది వరద ముంచెత్తింది. లోతట్టు ప్రాంతాలతో పాటు రాజ్‌ఘాట్ నుంచి ఢిల్లీ సచివాలయం వరకు ఉన్న ప్రాంతాలన్నీ జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. సీఎం అరవింద్ కేజ్రీవాల్, మంత్రుల కార్యాలయాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. రోడ్లు.. కాలువలను తలపించాయి. మోకాళ్ల లోతుకుపైగా వరదనీరు నిలిచిపోయింది. యమునా నదిలో నీటి ప్రవాహం గంటగంటకూ తీవ్రరూపం దాలుస్తుండటం వల్ల కేంద్రం జోక్యం చేసుకోవాలని ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ విజ్ఞప్తి చేశారు. హరియాణాలోని హత్నికుంద్ బ్యారేజ్ నుంచి తక్కువ మొత్తంలో నీటిని విడుదల చేసేలా ఆ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించాలని ఢిల్లీ సీఎం కేజ్రీవాల్.. కేంద్ర రెశాఖ మంత్రి అమిత్ షాను అభ్యర్థించారు. నది సమీపంలోని రోడ్లు వినియోగించొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రాణాలు కాపాడడం చాలా మఖ్యమని.. అందుకోసంప్రజలు సహకరించాలని సీఎం కోరారు. గడచిన నాలుగురోజులుగా కురుస్తున్న భారీవర్షాలతో హిండన్ నదీ నీటి మట్టం గణనీయంగా పెరిగింది. హిండన్ నదిలో నుంచి వరదనీరు ఘజియాబాద్‌లో కర్హేరా గ్రామాన్ని ముంచెత్తింది. వరదల్లో చిక్కుకున్న 50 మందిని అధికారులు రక్షించారు. యమునాకు ఉపనది అయిన హిండన్ నదిలో నీటి విడుదల పెరగడంతో వరదలు ముంచెత్తాయి. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్ఎఫ్) బందం, సాహిబాబాద్ పోలీసులు మోటర్‌బోట్‌లను ఉపయోగించి గ్రామంలోని నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కొంతమంది గ్రామస్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించగా, మరికొందరిని బంధువుల ఇళ్లకు తరలించినట్లు సాహిబాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) భాస్కర్ వర్మ తెలిపారు. గ్రామంలోని పాఠశాలలో సహాయక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. హిండన్ నీటి మట్టం పెరగడంతో యమునా మళ్లీ ప్రమాదకర స్థాయికి చేరుకుంది. హిండన్ నది అటవీప్రాంతానికి సమీపంలో ఉన్న కట్టమీదుగా వరదనీరు పారింది. దీంతో అడవులు, సమీపంలోని కాలనీలు నీట మునిగాయి. స్థానిక యంత్రాంగం సిటీ పార్కును కూడా మూసివేసింది. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షం తర్వాత హత్నికుండ్ బ్యారేజీ నుంచి నదిలోకి విడుదల చేయడంతో ఆదివారం ఢిల్లీలోని యమునా నీటి మట్టం మళ్లీ 205.33 మీటర్ల ప్రమాద స్థాయిని అధిగమించింది.

# ఉచిత విద్యుతే మా పాలసీ

(మొదటిపేజీ తరువాయి)

సోమవారం ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్ సమక్షంలో భారత్ రాష్ట్ర సమితిలో చేరారు. అనిల్‌కుమార్ రెడ్డితో పాటు ఆయన వెంట వచ్చిన అనుచరులకు కేసీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

**లోతుగా ఆలోచించిన తర్వాతే..**

'తెలంగాణ ఉద్యమంతో పాటు రాష్ట్ర సాధనను ఒక టాస్క్‌గా తీసుకుని పనిచేశాం. మాకు రాజకీయం ఒక టాస్క్ లాంటిది. నేను సిద్దిపేట శాసనసభ్యుడిగా పనిచేసిన నాటి నుంచి మొదలుకుని తెలంగాణ రాష్ట్రం ఏర్పడేంత వరకు కరెంటు విషయంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు వర్ణనాతీతం. రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు అధికారులతో జరిపిన చర్చల ద్వారా సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు తదితర మౌలిక వసతుల్లో సమతుల్యత సాధించాం. ప్రభుత్వ సంపూర్ణ మద్దతు ఉంటే 24 గంటల ఉచిత విద్యుత్ సాధ్యమవుతుందనే అధికారుల వాదనకు కట్టుబడి, పూర్తిస్థాయిలో అండగా నిలిచి ఏడెనిమిది నెలల్లోనే విద్యుత్ సరఫరా లేక ఏర్పడిన దుష్పరిణామాలను సరిదిద్దాం. ఏడు గంటల పాటు ఒకేమారు వ్యవసాయ అవసరాలకు విద్యుత్ ఇవ్వడం వల్ల ఉత్పన్నమయ్యే సమస్యలను దృష్టిలో పెట్టుకునే 24 గంటల కరెంటుకు మొగ్గు చూపాం. గ్రిడ్ కుప్పకూలకుండా అవసరమైన సమయంలో విద్యుత్ కొనుగోలుకు అవసరమైన విచక్షణాధికారం అధికారులకు ఇవ్వడంతో పాటు సాంకేతిక అంశాలపై అవగాహన ఉండదనే ఉద్దేశంతో ట్రాన్స్‌కో, జెన్‌కో తదితర సంస్థల నుంచి ఐఏఎస్ అధికారులను తొలగించాం. విద్యుత్ అంశంపై ప్రతి విషయాన్ని లోతుగా ఆలోచించిన తర్వాతే తొమ్మిదేళ్లుగా అమలు చేస్తున్నాం. మూడు గంటల కరెంటు అంటే రైతులు తిడుతున్నారు. రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్, ధాన్యం కొనుగోలు అంశంపై ఆర్థికవేత్తలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నా గ్రామీణ ప్రాంతాలు కుదుటపడే వరకు కొనసాగిస్తాం. దీంతో ఆర్థికాభివృద్ధిజరిగి తెలంగాణ అన్ని రంగాల్లోనూ అగ్రస్థానానికి చేరుతుంది.

**జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళ్లండి**

'భువనగిరిలో ఇద్దరూ పోటీ పడి డబ్బులు తగలేయొద్దు. చెరి ఒక పదవి తీసుకుని జోడెడ్ల బండిలా నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్లండి.. అని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, అనిల్ కుమార్‌రెడ్డికి చెప్పా. కోడె లేగల మాదిరిగా వెలపల, దాపల సమానంగా ఉంటే కచ్చురంగా బాగా ముందుకు పోతుంది. అనిల్‌కుమార్ రెడ్డి రాజకీయ భవిష్యత్తుకు నాదే బాధ్యత. నాకు ఫిబ్రవరిలో 70 ఏళ్లు వస్తాయి. రేపటి తెలంగాణను పాలించేది మీరే. దారి చూపించి వెళతా..'అని కేసీఆర్ అన్నారు. సమావేశంలో మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్రెడ్డితో పాటు ప్రభుత్వ విప్‌లు బాల్క సుమన్, గొంగిడి సునీత, ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, కె.ప్రభాకర్‌రెడ్డి, గ్యాదరి కిషోర్, భాస్కర్‌రావు, రవీంద్రకుమార్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మహారాష్ట్రలో రెండేళ్లలో ఉచిత విద్యుత్: కేసీఆర్**

మహారాష్ట్రలో రైతు ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని కేసీఆర్ ప్రకటించారు. మహారాష్ట్రలోని వివిధ పార్టీలకు చెందిన 76 మంది సర్పంచ్లు కూడా సోమవారం బీఆర్ఎస్లో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత వ్యవసాయంతో పాటు అనేక రంగాల్లో అభివృద్ధి చెంది దేశానికే ఆదర్శంగా నిలిచామని సీఎం చెప్పారు. మహారాష్ట్రలో కూడా రైతులు, ప్రజల జీవన ప్రమాణాలు మారాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా పరిశీలించాల్సిందిగా సర్పంచ్లకు సూచించారు. వారిని తెలంగాణ గ్రామాల పర్యటనకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే జీవన్రెడ్డిని ఆదేశించారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో మహారాష్ట్ర అమరావతి డివిజన్ నుంచి బీజేపీ, శివసేన, కాంగ్రెస్, ఎన్సీపీతో పాటు రైతు సంఘటన, వంచిత్ బహుజన్ అఘాడీ, షెట్కారీ సంఘటనతో పాటు వివిధ పార్టీలకు చెందిన 76 మంది సర్పంచ్‌లు, ఉప సర్పంచ్లు, మహారాష్ట్ర మీడియా యూనియన్ ప్రతినిధులు ఉన్నారు.

**వీఆర్ఏల పిల్లలకు అర్హతను బట్టి ఉద్యోగాలు : సీఎం కేసీఆర్**

వీఆర్ఏల పిల్లలకు అర్హతను బట్టి ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖరరావు ప్రకటించారు. ప్రగతి భవన్లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఫ్యూడల్ వ్యవస్థకు అవశేషంగా, ప్రజాకంటకంగా వీఆర్ఏ వ్యవస్థ కొనసాగిందని సీఎం కేసీఆర్ అన్నారు. రతరాలుగా అతితక్కువ జీతంతో రైతుల కల్లాల వద్ద దైన్య స్థితిలో పని చేస్తూ వచ్చారని, మహారాష్ట్రలో తక్కువ జీతంతో పని చేస్తున్నారని అక్కడి బీఆర్ఎస్ నాయకులు తెలిపారని చెప్పారు. తెలంగాణలో బీఆర్ఏల క్రమబద్ధీకరణ వీరంతా అభినందిస్తున్నారన్నారు. కొత్త ఉద్యోగాలు చేపట్టనున్న వీఆర్ఏలందరికీ శుభాభినందనలు తెలిపారు. పదో తరగతి అర్హత ఉన్న 10,317 మంది నీటిపారుదల, మిషన్ భగీరథ విభాగాల్లో విధులు కేటాయించనున్నట్లు తెలిపారు. ఇంటర్ అర్హత ఉన్న 2,761 మందికి రికార్డు అసిస్టెంట్ హోదాతో పని చేస్తారని, డిగ్రీ ఆపై విద్యార్హత ఉన్న 3680 మంది జూనియర్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తారన్నారు. ఫైనాన్స్ డిపార్ట్మెంట్ ఈ పోస్టులకు అప్రూవల్ ఇచ్చిందని సీఎం తెలిపారు. 61 ఏళ్లు నిండిన 3797 మంది సంతానానికి మానవీయ కోణంలో ఉద్యోగాలు ఇస్తామన్నారు. వీఆర్ఏల జేఏసీ ఎంత త్వరగా లిస్ట్ అంత త్వరగా వారికి ఆర్డర్లు ఇస్తామని, వీఆర్ఏల పిల్లల విద్యార్హతలలను బట్టి ప్రభుత్వం తదుపరి చర్యలు చేపడుతుందన్నారు. మీ డిపార్ట్మెంట్లో బాగా పని చేసి మంచి పేరు, ప్రమోషన్లు తెచ్చుకోవాలని కోరుతున్నానన్నారు. కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఉత్తర్వులు ఇస్తే బాగుంటుందని భావించి సీఎస్ శాంతికుమారి, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఇవాళ జీవో జారీ చేశారని చెప్పారు.

**ధాన్యం ప్రాసెసింగ్.. జపాన్ కంపెనీతో చర్చలు**

ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టు, చెక్డ్యాంలు తదితరాలతో భూగర్భ జలాలు పెరిగి పంటల దిగుబడి పెరిగింది. తెలంగాణలో ఇసుక పండినట్లు 3 కోట్ల టన్నుల ధాన్యం వస్తుండటంతో గిర్నీల సామర్థ్యం కూడా సరిపోవడం లేదు. 2.5 కోట్ల టన్నుల ధాన్యం ప్రాసెసింగ్ కోసం జపాన్ సటాకా కంపెనీతో మాట్లాడుతున్నాం. నేను రైతుబిడ్డగా సిద్దిపేట మార్కెట్లో పడిగాపులు పడిన రోజులను దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు వేస్తున్నాం..'అని సీఎం చెప్పారు.

ప్రక్రియలో లీగల్ సమస్య తలెత్తకుండా జీవో రూపొందించిన వారికి ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు.

## హైదరాబాద్‌లో కుండపోత

(మొదటిపేజీ తరువాయి)

స్తంభించి పోయింది. వాహనదారులు గంటల కొద్దీ అవస్థ పడ్డారు. అబిడ్స్ ప్రాంతంలో ఈదురుగాలుల ధాటికి రేకులు ఎగిరిపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. లంగర్హౌజ్ ప్రాంతంలో ఒక మసీదుపై పిడుగు పడటంతో గోడలకు పగుళ్లు వచ్చాయి. పైన ఉన్న గుమ్మం కింద పడిపోయింది. వర్షంతో అప్రమత్త మైన అధికార యంత్రాంగం.. ప్రజలెవరూ అవస రమైతే తప్ప బయటికి రావొద్దని విజ్ఞప్తి చేసింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో భారీ వర్షం పడుతోంది. నగరంలోని బోరబండ, ఎర్రగడ్డ, సనత్ నగర్, యూసఫ్ గూడ, అమీర్‌పేట్, ఎస్సార్ నగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఖైరతాబాద్, పంజాగుట్ట ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తోంది. మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, కొండాపూర్ ప్రాంతాల్లో మెరుపులతో కూడిన భారీ వర్షం పడుతోంది. రాజేంద్రనగర్, అత్తాపూర్, గండిపేట, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, బేగంబజార్, నాంపల్లి, బషీర్ బాగ్, నారాయణగూడ, హిమాయత్ నగర్, లిబర్టీ, అంబర్పేట్, కాచిగూడ, నల్లకుంట విద్యానగర్‌లో భారీ వర్షం కురుస్తోంది. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై భారీ వర్షం కారణంగా వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. కొన్ని ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో చెట్లు నేలకూలి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. నగరంలో కురిసిన భారీ వర్షానికి రహదారులన్నీ జలమయం అయ్యాయి. చెరువులను తలపించేలా మారిన రోడ్లపై రాకపోకలు సాగించేందుకు నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. నగరంలో భారీ వర్షం నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావొద్దని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) అధికారులు హెచ్చరించారు. అనవసర ప్రయాణాలు చేయవద్దని డీఆర్ఎఫ్ బందాలు హెచ్చరించాయి. అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యల కోసం 040-21111111, 9000113667 నంబర్లను సంప్రదించాలని జీహెచ్ఎంసీ సూచించింది. కాళేశ్వరం పుష్కర ఘాట్ వద్ద గోదావరి నది తగ్గుతూ వస్తున్నది. సోమవారం 9.30 మీటర్ల ఎత్తులో 5.11 లక్షల క్యూసెక్కులతో ప్రవహిస్తోంది. అదేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్టులోని సరస్వతీ(అన్నారం) బరాజ్‌లో సోమవారం 32 గేట్లు ఎత్తి 75799 క్యూసెక్కుల నీటిని కిందకు వదులుతున్నారు. బరాజ్‌కు పార్వతి బరాజ్, మానేరు వాగు నుంచి 94910 క్యూసెక్కుల నీరు వస్తోంది. 10.87 టీఎంసీలకు 6.668 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. లక్ష్మీ బరాజ్‌లో వరద ప్రవాహం స్వల్పంగా తగ్గింది.. ఆదివారం 5,49,210 క్యూసెక్కుల ప్రవాహం రాగా, సోమవారం 5,11,480 క్యూసెక్కులకు తగ్గింది.

**నేడూ భారీ వర్షాలు..**

అతిభారీ వర్షాలు: మహబూబాబాద్ వరంగల్ హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ అధికంగా భారీ వర్షాలు ములుగు భద్రాద్రికొత్తగూడెం నల్లగొండ ఖమ్మం సూర్యాపేట జనగాం సిద్దిపేట జిల్లాల్లో భారీవర్షాలు కురవచ్చు.

మోస్తరు నుంచి భారీ వర్షాలు: జగిత్యాల రాజన్న సిరిసిల్ల కరీంనగర్ పెద్దపల్లి జయశంకర్ భూపాలపల్లి యాదాద్రి భువనగిరి రంగారెడ్డి హైదరాబాద్ మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్ సంగారెడ్డి మెదక్ కామారెడ్డి మహబూబ్నగర్ నాగర్కర్నూల్ జిల్లాల్లో పలుచోట్ల వర్షాలు కురవచ్చు.

# కేసీఆర్‌కు ఓటేస్తే మన బతుకులు ఆగమే

(మొదటిపేజీ తరువాయి)

నడ్డాలు ఎన్ని సార్లు అయినా రాష్ట్రానికి వస్తాం.. ప్రజల ప్రేమను పొందుతాం అని చెప్పారని ఆయన గుర్తు చేసారు. రాష్ట్రంలో బీజేపీ గెలవడానికి జాతీయ నాయకత్వం సీరియస్‌గా పని చేస్తుందన్నారు. దానిలో కొద్ది మంది బీఆర్ఎస్, బీజేపీకి ఒప్పందం ఉందంటూ చర్చ పెడుతున్నారని ఆయన తెలిపారు. బీజేపీ రాష్ట్రంలో స్వంత కాళ్ళ మీద నిలబడి అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేస్తుంటే గిట్టని వాళ్లు మాట్లాడే మాటలు తప్ప ఎలాంటి ఒప్పందం లేదన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓటెస్తే మళ్ళీ కేసీఆర్ దగ్గరికే పోతారని ఆయన ఆరోపించారు. కేసీఆర్ నీకు దమ్మంటే హుజురాబాద్‌కు రా తెల్చుకుందాం అంటూ ఆయన సవాలు విసిరారు. హుజురాబాద్ ప్రజల ఆశీర్వాదంతోని గెలిచాన నీ బొమ్మతో నేను గెలిచనా తెల్చుకుందాం రా అంటూ ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం లేకపోతే ఎమ్మెల్యే కాలేరన్నారు. హుజురాబాద్ గెలుపులో హుస్నాబాద్ నాయకుల శ్రమ ఉందన్నారు. తెలంగాణ కోసం 14 ఏళ్ల పోరాటం చేస్తే చిల్లర ఆరోపణ చేసి నన్ను బీఆర్ఎస్ పార్టీ నుండి బయటకి పంపారంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. రాత్రి, పగలు కష్టపడి తెలంగాణలో పార్టీని గెలిపించాలని వరంగల్ సభలో ప్రధాని మోడీ, జెపి నడ్డా చెప్పారన్నారు. సీఎం కేసీఆర్‌ను గద్దె దించడమే బీజేపీ లక్ష్యం అన్నారు. తెలంగాణలో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా పంచని సీఎం కేసీఆర్ ఏం మోహం పెట్టుకొని గ్రామాల్లో తిరుగుతాడంటూ ఆయన ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ఇంట్లో ఇద్దరు వృద్ధులకు పెన్షన్ అందజేస్తామన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల పేరిట రూ.25 వేల కోట్లు మన చేతిలో పెట్టి, గల్లి గల్లీలో బెల్ట్‌షాపులు నడుపుతూ సంవత్సరానికి రూ.45 వేల కోట్లు దండుకుంటున్నాడని ఆయన ఆరోపించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల వద్ద 8 కిలోల తరుగు తీస్తు రైతులను దోచుకున్నారని ఆయన మండిపడ్డారు. సీఎం కేసీఆర్‌కు ఈ సారి ఓటెస్తే మన బతుకులు ఆగమే అన్నారు. ధనిక రాష్ట్రం, అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అంటున్న సీఎం కేసీఆర్ 2018 లో రాష్ట్రంలోని రైతులకు రూ.1 లక్ష రుణమాఫీ ఎందుకు చేయలేదంటూ ఆయన ప్రశ్నించారు. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే బీజేపీకీ ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బొమ్మ శ్రీరాం చక్రవర్తి, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, బత్తుల శంకర్‌బాబు, లక్కిరెడ్డి తిరుమల, దొడ్డి శ్రీనివాస్, తదితరులున్నారు.

## మరోమారు అధికారం బిఆర్ఎస్‌దే

(మొదటిపేజీ తరువాయి)

నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై యువకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. ఎవరెన్ని మాటలు చెప్పినా బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయంగా కేసీఆర్ సర్కార్ పని చేస్తున్నదని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తరవాత సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు కారణంగా తెలంగాణ స్వరూపం మారిందని మంత్రి అన్నారు. దీంతో కాంగ్రెస్,బిజెపిలకు భంగపాటు తప్పదన్నారు. గత ఎన్నికల్లో గెలుస్తామంటూ విర్రవీగిన ఈ రెండు పార్టీలకు ప్రజలు చెంపదెబ్బ కొట్టి తీర్పు చెప్పడంతో చతికిల పడ్డారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా మళ్లీ అదే జరగగబోతున్నదని అన్నారు. తెలంగాణలో ఇక బిఆర్ఎస్ తిరుగులేని శక్తిగా ఎదుగిందని ఆయన అన్నారు. ప్రజలే తమ పథకాల ప్రచారకర్తలన్నారు. సంక్షేమం,అభివృద్ధి కళ్లకు కనినిస్తోందని అన్నారు. వ్యయసాయానికి మూడు గంటల కరెంట్ చాలన్న వారికి షాక్ ఇచ్చేందుకు రైతులు, ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బంగారు తెలంగాణ నిర్మాణానికి కృషి చేస్తున్న బిఆర్ఎస్‌కు పట్టం కట్టిన ప్రజలు , మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ఎన్నో అవమానాలు, భరించి లక్ష్యాన్ని సాధించారని గుర్తు చేశారు. ఉద్యమ నేత కేసీఆర్ వల్లే తెలంగాణ బాగు పడుతుందని ప్రజలు అధికారాన్ని అప్పగించారని తెలిపారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా కేసీఆర్ పాలన సాగుతోందని అన్నారు. రేపటి తెలంగాణ బిడ్డల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు.

## నేడు ధర్నాచౌక్‌లో బీజేపీ ధర్నా

హైదరాబాద్,జూలై 24 (మనం న్యూస్): రాష్ట్రంలోని పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు పంపిణీ చేయాలంటూ ఈ నెల 25న బీజేపీ తలపెట్టిన ధర్నాకు.. షరతులు విధిస్తూ హైకోర్టు అనుమతినిచ్చింది. నిర్మాణం పూర్తయిన రెండు పడక గదుల ఇళ్లను లబ్ధిదారులను కేటాయించాలంటూ నేడు ఉదయం 10 నుంచి 5 గంటల వరకు ఇందిరాపా ర్కు వద్ద బీజేపీ ధర్నా తలపెట్టింది. ఈనెల 14న, 20న దరఖాస్తు చేసినప్పటికీ పోలీసులు అనుమతి ఇవ్వడం లేదని బీజేపీ లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ప్రదీప్ కుమార్ హైకోర్టులో వేసిన లంచ్‌మోషన్‌పై.. జస్టిస్ సి.వి.భాస్కర్‌రెడ్డి అత్య వసర విచారణ జరిపారు. పోలీసులు ధర్నాచౌక్ వద్ద ధర్నాకు ఎందుకు అనుమతివ్వడం లేదని హైకోర్టు ప్రశ్నించింది. ఫ్లై ఓవర్ పనులు జరుగుతున్నాయని.. వెయ్యి మంది ధర్నాలో పాల్గొంటే ట్రాఫిక్, శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతాయని పోలీసుల తరపు న్యాయవాది తెలిపారు. అధికార పార్టీ కూడా ధర్నాలు చేసిన సందర్భాలు ఉన్నాయని.. అలాంటప్పుడు మాత్రం అభ్యంతరాలు రావని హైకోర్టు వ్యాఖ్యానించింది. ధర్నాలో 500 మందికి మించరాదని.. ఆ మేరకు పోలీసులకు లిఖితపూర్వక హా మీ ఇవ్వాలని బీజేపీకి హైకోర్టు స్పష్టం చేసింది. ర్యాలీలు నిర్వహించవద్దని.. ధర్నాకు హాజరయ్యే ముఖ్య నేతల వివరాలు పోలీసులకు సమర్పించాలని తెలిపింది. బీజేపీ ర్యాలీకి అనుమతివ్వాలని హైదరాబాద్ సీపీని హైకోర్టు ఆదేశించింది.

## ట్విట్టర్ పిట్ట ఎగిరిపోయింది

(మొదటిపేజీ తరువాయి)

దిశగా ఎలాన్ మస్క్ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అందులో భాగంగా దానిని ఎక్స్ కార్ప్ సంస్థలో విలీనం చేశారు. ఎవ్రీథింగ్ యాప్ రూపకల్పనలో ట్విటర్‌ను సమిధగా చేయడానికి నిర్ణయించుకున్నారు. సోమవారం ట్విట్టర్ లోగో మారిపోయింది. ఇది జరిగిన వెంటనే ప్రపంచ వ్యాప్తంగా ఎక్స్ లోగో ట్రెండ్ కావడం మొద లైంది. ట్విట్టర్ బాస్ ఎలాన్ మస్క్ సోమవారం కంపెనీ హెడ్ క్వార్టర్స్‌లో కొత్త లోగో ఎక్స్‌ను ప్రదర్శించారు. అలాగే కంపెనీ సీఈఓ లిండా కూడా కొత్త లోగోను తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు. ట్విటర్ వెబ్‌సైట్‌ను కూడా ఎక్స్.కామ్‌తో అనుసంధానం చేశారు. ఎలన్ మస్క్ యాజమాన్యంలోని విస్తృత రీ బ్రాండింగ్ ప్రయత్నంలో ఈ మార్పు భాగమని మీడియాకి వివరించారు.

## గెలుపే లక్ష్యంగా దూసుకెళ్లండి

న్యూఢిల్లీ/హైదరాబాద్, జూలై 24 (మనం న్యూస్): తెలంగాణలో రానున్న అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు బండి సంజయ్ కుమార్‌కు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టేందుకు మరింత దూకుడుగా వ్యవహరించాలని చెప్పారు. సోమవారం ఢిల్లీలో తనను కలిసిన బండి సంజయ్‌తో సుమారు 30 నిమిషాలపాటు రాష్ట్ర రాజకీయ వ్యవహారాలపై అమిత్ షా చర్చించారు. ఇటీవల పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి అప్పగించిన తర్వాత మొదటిసారి బండి సంజయ్ అమిత్ షాను కలిశారు. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన వ్యవహారాలు, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడం, ప్రధాని సహా కేంద్రమంత్రుల పర్యటనలు తదితర అంశాలపై అమిత్ షా పలు సూచనలు చేశారు. అంతేగాక ఇటీవల కిషన్‌రెడ్డి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల స్వీకరణ రోజు బండి సంజయ్ సహా పలువురు నాయకులు చేసిన వ్యాఖ్యల గురించి అమిత్ షా అడిగి తెలుసుకున్నారని సమాచారం. పార్టీ అంతర్గత విషయాలను బహిరంగ వేదికలపై, మీడియా తో మాట్లాడరాదని అమిత్ షా సూచించారని తెలిసింది. బండితో భేటీకి సంబంధించిన సమాచారాన్ని అమిత్ షా స్వయంగా ట్విట్టర్ వేదికగా పంచుకున్నారు. తెలంగాణకు సంబంధించిన పలు అంశాలను బండితో చర్చించినట్లు చెప్పారు. షాతో భేటీకి సంబంధించి బండి సైతం ట్వీట్ చేశారు. రాజకీయ చాణక్యుడు అమిత్ షాను కలవడం సంతోషంగా ఉందని, ఆయన మార్గదర్శనంలో పార్టీని బలోపేతం చేసి అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేస్తానని బండి వెల్లడించారు.

## నా ముక్కు కాదు.. కేసీఆర్ ముక్కునే నేలకు రాయిస్తా

(మొదటిపేజీ తరువాయి)

కాలు కూడా నేలకు రాయను, కవిత తండ్రి కేసీఆర్ ముక్కునే గజ్వేల్లో నేలకు రాయిస్తాను'అని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో డబుల్ బెడ్రూం ఇళ్లపై నిర్వహించిన ధర్నాలో అర్వింద్ మాట్లాడుతూ, తెలంగాణకు పట్టిన దరిద్రం కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. పేదలకు నాలుగు లక్షల డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టిస్తానని భారీగా హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం, అందుకు విరుద్ధంగా వ్యవహరించిందని విమర్శించారు. డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం వివిధ బడ్జెట్లలో కలిపి రూ.30 వేల కోట్లు కేటాయించినట్లు ప్రభుత్వం చూపించినా ఇళ్లు మాత్రం కట్టించలేదని, ఈ విషయాన్ని రాష్ట్ర ఆడిట్ విభాగమే తేల్చిందన్నారు. ఇక్కడ నొక్కేసిన డబ్బులతోనే కేసీఆర్ కుమార్తె కవిత ఢిల్లీలో లిక్కర్ వ్యాపారం చేసిందని, ఐరన్లెగ్ కవితను నమ్ముకున్న ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా జైలుపాలయ్యారని అన్నారు. పక్కనున్న ఆంధ్రప్రదేశ్లో కేంద్ర నిధులకు రాష్ట్ర ప్రభుత్వ వాటా జోడించి పేదలకోసం 8 లక్షల ఇళ్లు కట్టించగా, తెలంగాణలో మాత్రం ఈ ప్రభుత్వం కట్టించిన ఇళ్లు గుండుసున్నా అని అర్వింద్ వ్యాఖ్యానించారు.

**జీవన్‌రెడ్డి నాకు తండ్రిలాంటి వారు**

ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి తనకు తండ్రిలాంటి వారని, కానీ, ఆయన సేవలు అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ పని ఖతమైందని అర్వింద్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రం తహసీల్ చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో అర్వింద్ మాట్లాడుతూ, పేద మహిళలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కట్టించి ఇస్తానన్న హామీని కేసీఆర్ తుంగలో తొక్కారన్నారు.

# చోరీకి పాల్పడ్డ ప్లంబర్

- 32 తులాల బంగారం, నగదు అపహరించి పరారీ
- 48 గంటల్లోనే పట్టుకున్న కొమురవెల్లి పోలీసులు





కొమురవెల్లి, జూలై 24, మనం న్యూస్ : కొమురవెల్లి మండల కేంద్రంలోని మల్లికార్జున స్వామి ఆలయ సమీపంలో నివసిస్తున్న అంబడిపల్లి అర్చన నాగరాజుగుప్తల ఇంటిలో శనివారం రోజున ప్లంబింగ్ పని చేస్తానని అదే గ్రామానికి చెందిన మేడికుంట మల్లేశం అనే వ్యక్తి వచ్చాడు. కాగా అతను పని చేసిన నాటి నుండి ఇంట్లో 32 తులాల బంగారం, వెండి, నగదు రూ. 1, 17, 000 వేలు ఇంట్లో కనిపించకపోవడంతో శనివారం ఇంట్లో ప్లంబింగ్ పనికి వచ్చిన వ్యక్తి చోరీకి పాల్పడి ఎత్తుకెళ్లినట్లు ఇంటి యజమానురాలు అర్చన గుర్తించారు. అనుమానంతో దుండగుని ఇంటికి వెళిల చూడగా ఇంట్లో లేడు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా గత రెండు రోజుల నుండి దుండగున్ని పోలీసులు వెతికేపనిలో పడ్డారు. కాగా సోమవారం ఉదయం తిమ్మారెడ్డిపల్లి స్టేజి వద్ద నిందితుడు ఉన్నాడన్న నమ్మదిగన సమాచారం మేరకు ఎస్ఐ చంద్రమోహన్, ఏఎస్ఐ రామ్మూర్తి, హెడ్ కానిస్టేబుల్ బాబు గౌడ్, కానిస్టేబుళ్లు సతీష్ గౌడ్, తిరుపతి, అఖిల్ వెళ్లి నిందితున్ని పట్టుకొని అతని వద్ద నుండి 32 తులాల బంగారం, వెండి, నగదు రూ.1, 17, 000 రికవరీ చేశారు. ఈ సందర్భంగా చేర్యాల సిఐ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇళ్లల్లో పనులు జరుగుతున్న సమయంలో ఎవరైనా ఇంట్లో పని చేయించేటపుడు ఆ పని పూర్తయ్యే వరకు ఇంటి యజమానులు పనివారి వెంటే ఉండాలని తెలిపారు. ఎవరికైనా ఏమైనా అనుమానం కలిగి వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో లేదా డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. అనంతరం 48 గంటల గంటల పాటు శ్రమించి దుండగుడిని పట్టుకున్న కొమురవెల్లి ఎస్ఐ చంద్రమోహన్, పోలీస్ సిబ్బందిని సిఐ అభినందించారు. త్వరలో వారికి రివార్డు కొరకై ఉన్నతాధికారులకు ప్రతిపాదను పంపిస్తామని తెలిపారు. చోరీపై కేసు నమోదు చేసి దుండగుడిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## రాములవారి ఆలయానికి స్థలం కేటాయించిన మంత్రి

- హర్షం వ్యక్తం చేసిన ప్రజాప్రతినిధులు



సిద్దిపేట అర్బన్, జూలై 24, మనం న్యూస్ : సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామంలో నిర్మించనున్న శ్రీరాముడి దేవస్థానానికి మంత్రి హరీష్‌రావు 22 గుంటల స్థలాన్ని కేటాయించినట్లు గ్రామ సర్పంచ్ రవిందర్ గౌడ్, వైస్ ఎంపిపి ఎల్లం తెలిపారు. సోమవారం మంత్రి హరీష్‌రావు, సుడా ఛైర్మన్ రవిందర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రొసీడింగ్ కాపీ అందుకున్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ గత పదిహేను సంవత్సరాలుగా గ్రామంలో సీతారాముల కల్యాణాన్ని చెట్ల కింద, ఆరుబయట నిర్వహించాల్సి వస్తోందన్నారు. ఈ విషయాన్ని మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించి దేవస్థాన నిర్మాణానికి 22 గుంటల స్థలం కేటాయించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నాగుల స్రవంతి ప్రశాంత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



బెజ్జంకి, జూలై 24, మనం న్యూస్ : రాష్ట్ర పరిశ్రమలు, ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి అధ్యక్షతన బెజ్జంకి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి లింగాల నిర్మల లక్ష్మణ్, జెడ్పిటిసి కనగండ్ల కవిత తిరుపతి, సర్పంచ్ ద్యావనపల్లి మంజుల శ్రీనివాస్‌లు హాజరై కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొని ఉద్యోగాన్ని సైతం వదిలి తండ్రి కేసీఆర్ అడుగు జాడల్లో నడుస్తూ ఎమ్మెల్యేగా, మంత్రిగా పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులుగా నాయకులు, కార్యకర్తలను సమన్వయపరుస్తూ యువతకు రాజకీయాల్లో దిక్సూచిగా నిలుస్తూ తనదైన పాలనలో ముందుకు దూసుకువెళ్తున్న మంత్రి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఉప సర్పంచ్‌లు, గ్రామశాఖ అధ్యక్షులు, రైతు సమన్వయ సమితి, ఏఎంసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన డిఎంఅండ్‌హెచ్ఓ



దమ్మపేట, జూలై 24(మనం న్యూస్) : దమ్మపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డి ఎం అండ్ హెచ్ ఓ సుకృత, అన్నా మేరీ అగస్మిక తనిఖీ నిర్వహించారు. అన్ని వార్డులను పరిశీలించారు. సిబ్బందికి తగు సూచనలు చేశారు అదేవిధంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్వరాలు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం దమ్మపేట లోని బాబు హాస్పిటల్ ని తనిఖీ చేశారు. వారికి కూడా తగు సూచనలు సలహాలు ఇచ్చారు. తదనంతరం మారప్పగూడెం ఆశ్రమ పాఠశాలలో జరిగిన హెల్త్ క్యాంప్ ని మానిటరింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మణిదీప్ సూపర్వైజర భద్రమ్మ రామారావు తదితరులు పాల్గొన్నారు

## నకిలీ గల్ఫ్ ఏజంట్ అరెస్టు



సిరిసిల్ల టౌన్, జులై 24 (మనం న్యూస్): యువకులను మలేషియాకు పంపిస్తానని నమ్మబలికి మోసం చేసిన ఘటనలో రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలానికి చెందిన ఇరిగె నాగరాజు అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం.. గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన ఇరిగె నాగరాజు అనే నకిలీ గల్ఫ్ ఏజెంట్ మండలంలోని లక్ష్మీపూర్ తండాకు చెందిన ముగ్గురు యువకులను, బరిగెల గూడెంకు చెందిన ముగ్గురు యువకులను మలేషియా పంపిస్తానని వారి వద్ద నుండి మూడు లక్షల అరవై వేల రూపాయలు వసూలు చేశాడు. డబ్బులు తీసుకుని చాలా రోజులు గడిచినా తమను పంపకపోవడంతో సదరు యువకులు నిలదీయగా, నకిలీ వీసాలు అందించి మోసానికి పాల్పడ్డాడు. ఈ విషయమై యువకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్టు తెలిపారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

- బిఎస్పి మండల అధ్యక్షులు అజ్మీర వెంకన్న



గార్ల జూలై 24(మనం న్యూస్): గత నాలుగు ఐదు రోజులుగా వర్షాలు పడుతుండటం వలన గ్రామాలలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని సంబంధిత అధికారు ప్రజాప్రతినిధులు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని సీజనల్ వ్యాధులు ప్రభలకుండా చూడాలని బిఎస్పి మండల అధ్యక్షులు అజ్మీర వెంకన్న డిమాండ్ చేశారు. సోమవారంనాడు గార్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకన్న మాట్లాడుతూ గార్ల మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలపై దృష్టి సారించి సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు గ్రామ సర్పంచులు కార్యదర్శులు జాగ్రత్తలు పాటించాలని కోరారు. గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు మురికి గుంతలు ఏర్పడి దోమల బెడదతో సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉందని తాగునీరు కలుషితమవకుండా ముందుస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.వర్షాల వల్ల రోడ్లు దెబ్బతిని రాకపోకలకు అంతరాయం కలిగిన చోట మరమత్తులు చేయించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. వైద్య నిమిత్తం గ్రామ ప్రజలకు అంటూ వ్యాధులు ప్రబలకుండా ఏఎన్ఎం ఆశ వర్కర్లు అందుబాటులో ఉంటూ ప్రజలకు వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు సూచిస్తూ వారికి అందుబాటులో ఉండే విధంగా చూడాలని ప్రతీ గ్రామంలో వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.వర్షాల కారణంగా చాలా వరకు కొన్ని చోట్ల ఇల్లులు కూలిపోయాయని కూలిపోయిన ఇల్లులు సర్వేలు జరిపి వారికి ప్రభుత్వం తరపున సహాయం అందేట్టుగా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ మీడియా ఇంచార్జ్ హలాత్ వాగ్య, యూత్ వైస్ ప్రెసిడెంట్ జీవన్ ,విజయ్, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

## తండ్రికి తగ్గ తనయుడు కేటీఆర్

- తెలంగాణ ఐటీకి బ్రాండ్ అంబాసిడర్ కేటీఆర్
- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- గిఫ్ట్ ఏ స్మైల్ భాగంగా సుమారు 2 వేల గొడుగులు పంపిణీ



మణుగూరు జూలై 24 (మనం న్యూస్) : తండ్రికి తగ్గ తనయుడు, తెలంగాణ ఐటికి బ్రాండ్ అంబాసిడర్ కేటీఆర్ అని ప్రభుత్వ విప్, పినపాక ఎంఎల్ఏ రేగా కాంతారావు పేర్కొన్నారు. మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో కేటీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సంద ర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా గులాబీ కలర్ సింబల్ తో ప్రత్యేకంగా చేపించిన సుమారు 2000 గొడుగులను కాంతారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా మార్చి వేలాది మంది యువతకు ఉద్యోగాలు అవకాశాలు కల్పిస్తూ రాష్ట్రా న్ని దేశంలో అగ్రస్థానంలో నిలుపుతున్న యువ నాయకుడు కేటీఆర్ అన్నారు. నేడు యువత అంతా కేటీఆర్ బాటలో పరిగెడు తున్నారని ఆయన అన్నారు.

## ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



పెద్దవంగర, జూలై 24, (మనం న్యూస్): మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. సోమవారం రోజున మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు కేటీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య ఆధ్వర్యంలో వికలాంగుల చేత కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ రాష్ట్రానికి దిక్సూచి, తండ్రికి తగ్గ తనయుడిగా పేరు ప్రతిష్ఠలు సంపాదించిన మహా నేత కేటీఆర్ అని, వికలాంగులకు 4016 రూపాయలు ఇస్తున్నం దుకు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థానం కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పాలకుర్తి యాదగిరి రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, మండల ఉపాధ్యక్షులు జనగాం సత్యనారాయణ, మాజీ ఎఫ్ఎసిఎస్ వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, నాయకులు శ్రీరామ్ సుధీర్, బొమ్మెరబోయిన రాజు, సలిదండి సుధాకర్, జ్ఞానేశ్వర చారి, మల్లికార్జున చారి, లింగమూర్తి, వెంకటరామయ్య, షరబుద్దిన్, కాసాని హరీష్, దంతాలపల్లి ఉపేందర్, చిలుక బిక్షపతి, వికలాంగులు శివరాత్రి సుగుణమ్మ, అశోక్, పద్మ,అశ్విని, వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## తొలిసారి దివ్యాంగుల నుండి దరఖాస్తు తీసుకున్న కలెక్టర్



భద్రాద్రి కొత్తగూడెం జూలై 24 (మనం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ ప్రియాంక అల సోమవారం ఐడిఓసిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టర్ ప్రజావాణిలో మొదటి పిటిషన్ దివ్యాంగుల నుండి తీసుకున్నారు. దివ్యాంగుల వద్దకే స్వయంగా వెళ్లి కలెక్టర్ దరఖాస్తు తీసుకున్నారు. సమస్య పరిష్కరానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. దివ్యాంగుల పట్ల తనకున్న కన్సర్న్ దీనితో కలెక్టర్ చాటుకున్నట్లయింది. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరు హాజరయ్యారు. ప్రజావాణికి పెద్ద ఎత్తున ప్రజలు తమ ఫిర్యాదులతో తరలి వచ్చారు. కలెక్టర్ వెంట వెంటనే స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి తగిన ఆదేశాలు జారీ చేస్తూ సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు మధుసూధన రాజు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ప్రజావాణికి పెద్ద ఎత్తున మహిళలు తరలి వచ్చారు.

## విద్యార్థులకు పుస్తకాల అందజేత అభినందనీయం

- మరిపెడ వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, చిల్లంచర్ల సర్పంచ్ నూర్జహాన్



మరిపెడ, జూలై 24 (మనం న్యూస్): ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు చేయూతనందించేందుకు దాతలు ముందుకు రావటం అభినందనీయమని మరిపెడ వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, చిల్లంచర్ల సర్పంచ్ నూర్జహాన్ అన్నారు. సోమవారం వారు మరిపెడ మండలంలోని చిల్లంచర్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని 1వ తరగతి విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం, గణితం వర్క్ బుక్కులను అందించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల పుస్తకాల కోసం చెన్నబోయిన నాగన్న రూ.5వేల ఆర్థిక చేయూతనందించటం అభినందనీయమని కొనియాడారు. అంనతరం ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలకు వచ్చే పిల్లలందరు పేద, బలహీన వర్గాలకే సంబంధించిన వారే కనుక నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రిన్సిపాల్ అమరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, చంద్రశేఖర్, వెంకట రెడ్డి, క్రిష్ణ పాల్గొన్నారు.

## వాహనాల మీదికి దూసుకెళ్లిన కారు

తిరుమలగిరి, జూలై24 (మనం న్యూస్): మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా సమీపంలో ఒక కారు ద్విచక్ర వాహనాలు, కూరగాయల పండ్ల మీదకు దుసుకెళ్లి సోమవారం సాయంత్రం బీభత్సం సృష్టించింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండకు చెందిన చిలుకల ప్రవీణ్ తన బంధువులు చనిపోతే తిరుమలగిరికి వచ్చి అంత్యక్రియల హాజరై తిరిగి ఇంటికి వెళుతున్న సమయంలో తెలంగాణ చౌరస్తా సమీపంలో ఏడవ పక్కకు ఉన్న బైకు బైకులకు ఢీ కొట్టి కూరగాయల బండ్లపైకి దూసుకుంటూ వెళ్లింది కారులో వెంటనే ఆగిపోయింది. కూరగాయల బండి మీద ఉన్న ఉడుగు లక్ష్మికి తీవ్ర గాయాలు కావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఈప్రమాదంలో ద్విచక్ర వాహనాలు తోపుడు పండ్లు ధ్వంసం అయినాయి. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### కేసీఆర్ చిత్రపటానికి వీఆర్ఏల పాలాభిషేకం

తిరుమలగిరి, జూలై24(మనం న్యూస్): వీఆర్ఏలకు పే స్కేల్ చేసినందుకు గాను ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో సోమవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వీఆర్ఏలు గణపతి, సత్తయ్య, నాగయ్య, క్రాంతి, యాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే-143 యూనియన్ కమిటీ ఎన్నిక



నేరేడుచర్ల, జూలై 24, మనం న్యూస్ : నేరేడుచర్ల టీయూడబ్ల్యూజే -143 జర్నలిస్టుల యూనియన్ నూతన కమిటీని సోమవారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఎన్నుకోవడం జరిగింది. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా పా రుపల్లి సుధీర్, గౌరవ అధ్యక్షులుగా మానుకొండ రాంరెడ్డి, ప్రధాన కార్య దర్శిగా యారవ సురేష్, కోశాధికారిగా దేవులపల్లి శంకరాచారి, ఉపాధ్య క్షులు రావిరాల యుగేందర్, బెల్లంకొండ శ్యాంసుందర్‌రెడ్డి, సతీష్‌కుమా ర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నాగలవంచు శ్రీనివాస్‌రావు, నందిపాటి గుర్వ య్య, సహయ కార్యదర్శిలుగా కొప్పు రామకృష్ణ, పిల్లలమర్రి పుల్లయ్య, కార్యవర్గ సభ్యులు నందిపాటి ఇందూజ, అంతటి జానకి రాములు, చిం తల శ్రీకాంత్, గుంజా సురేష్, కొనతం అనిల్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఎన్నికల పరిశీలకులుగా నియోజకవర్గ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మానుకొండ రాంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు దుగ్గి ఉషశ్రీ, నియోజకవర్గ ఉపాధ్యక్షులు నాగరాజు, సుంకరి కాంత్రికుమార్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు కామళ్ళ క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ సరైన వేదిక

- కలెక్టర్ పి ప్రావీణ్య

వరంగల్, జులై 24, మనం ప్రతినిధి : ప్రజల సమస్యల పరిష్కారికి గ్రీవెన్స్ సరైన వేదిక అని, అన్ని శాఖల అధికారులు గుర్తించి సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అ న్నారు. సోమవారం ప్రజావాణి ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అశ్విని తానాజీ వాకాడే, అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీవత్స, వరంగల్ ఆర్డీఓ వాసుచంద్ర, నర్సంపేట ఆర్డీఓ కష్ణవేణి, డిఆర్డిఏ పిడి సంపత్ రావు, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వినతులను స్వీకరించారు. కలెక్టరెట్ లోని సమావేశ హాలు ముందు ఏర్పాటు చేసిన ఈవిఏం అవగాహన కేంద్రం దగ్గరికి కలెక్టర్ ముందుగా చేరుకొని అక్కడి సిబ్బంది కి పలు సూచనలు ఇచ్చారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా అధిక సంఖ్యలో ప్రజలు విచ్చేస్తారని, వారికి ఓటు హక్కు వినియోగంపై అలాగే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వా రా ఓటు వేసే పద్దతి ని వివరించి అవగాహన కల్పించలన్నారు. అనంతరం వివిధ సమస్యలపై ప్రజావాణికి విచ్చేసిన ప్రజల నుండి మొత్తం 88 దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. సోమవారం నాటి గ్రీవెన్స్ వినతుల వివరాలు తెలుపుతూ భూ సమస్యలు... 30, డిస్టిక్ ఎంప్లాయిమెంట్. 01, కలెక్టరేట్ వరంగల్... 01, ఇతర సమస్యలు. 56 ఉన్నాయని తెలిపారు.





## కేటీఆర్ జన్మదినం సందర్భంగా టమాటా బుట్టలను పంపిణీ చేసిన రాజనాల శ్రీహరి



వరంగల్ టౌన్, జులై 24, మనం న్యూస్ : వరంగల్ తూర్పునియోజకవర్గం లోని చౌరస్తా సెంటర్ నందు రాజనాల శ్రీహ రి బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ ఐటీ మున్సిపల్ శాఖ మంత్రి కల్వ కుంట్ల తారక రామారావు (కేటీఆర్) 47 వ జన్మదినం సంద ర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి వినూత్న రీతిలో టమాట బుట్టల పంపిణీ కార్యక్రమం చేపటారు. అనం తరం వారు మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ రాష్ట్రానికి ఎనలేని కషి చేస్తూ యువతకు ఉపాధి కల్పించడం కోసం ప్రపంచ దేశా ల కంపెనీలను రాష్ట్రానికి తీసుకువచ్చి యువతకు ఉపాధి కల్పి స్తూ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ ఎల్లవేళలా పేద ప్రజల కు అందుబాటులో ఉంటున్న కేటీఆర్ రాబోయే రోజులలో సీఎం పీఠాన్ని అధిరోహించాలని వారు ఆకాంక్షిస్తున్నట్టు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కత్తుల అభిలాష్, పోలేపాక ప్రసాద్, మాగంటి శివకుమార్, రాజశేఖర్, శివపటేల్, కుమార్, సంజు తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్య కర్తలు అభిమానులు మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన పోలీస్ అధికారులు



వరంగల్, జులై 24, మనం న్యూస్ : ఇన్స్పెక్టర్లు గా పదోన్నతి పొందిన టాస్క్ ఫోర్స్ ఎస్ఐ పెండ్యాల దేవందర్, జఫర్‌గడ్ ఎస్ఐ శంకర్ నాయక్ తో పాటు బదిలీ పై వచ్చిన ఆర్ఐ శ్రీధర్ సోమవారం వరంగల్ పోలీస్ కమీషనర్ ఏవి రంగనాథ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్లుగా పదోన్నతి పొందిన పెండ్యాల దేవేందర్, శంకర్ నాయక్ భుజాలపై పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా స్టార్లను అలంకారించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పదోన్నతులతో పాటు భాద్యతలు పెరుగుతాయని పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



బచ్చన్నపేట, జులై 24, మనం న్యూస్ : సోమవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర భవిష్యత్, రథ సారథి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రధాన చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అనంతరం స్వీట్ పంచుకున్నారు. అనంతరం జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, పాల్గొన్నారు.

## గౌడ సంఘాల జేఏసి చైర్మన్‌గా బైరి రవికృష్ణ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక



హనుమకొండ, జులై, 24, మనం న్యూస్ : హన్మకొండ హంటర్ రోడ్ లోని గౌడ హాస్టల్ లో వరంగల్ ఉమ్మడి జిల్లా వివిధ గౌడ సంఘాల సమన్వయ సమావేశం గోపా హనుమకొండ జిల్లా అధ్యక్షులు డా చిర్ర రాజు గౌడ్ అధ్యక్షతన సోమవారం జరిగినది. ఈ సమావేశంలో వరంగల్ ఉమ్మడి జిల్లాలోని 10 రిజిస్టర్ గౌడ సంఘాల కమిటీ సభ్యులు కలసి వరంగల్ ఉమ్మడి జిల్లా గౌడ్ సంఘాల జేఏసి చైర్మన్ గా హనుమకొండ కు చెందిన బైరి రవి కష్ణ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం 10 గౌడ సంఘాలతో వరంగల్ ఉమ్మడి జిల్లా గౌడ సంఘాల జేఏసి పూర్తి కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు గా పెద్ది వెంకట్ నారాయణ గౌడ్, గౌరవ సలహా దారులు బూర విద్యాసాగర్ గౌడ్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, పోశాల పద్మ గౌడ్, తాళ్లపెల్లి రామస్వామి గౌడ్, తాళ్లపెల్లి జనార్దన్ గౌడ్, మొగిళ్ళ అశోక్ గౌడ్, డా బైరి లక్ష్మీనారాయణ గౌడ్, పట్టాపురం ఏకాంతం గౌడ్, కన్వీనర్ గా డా చిర్ర రాజు గౌడ్, వైస్ చైర్మన్లు గట్టు నరేష్ గౌడ్, తీగల లక్ష్మణ్ గౌడ్, గౌని సాంబయ్య గౌడ్, పంజాల రాజు గౌడ్, గడ్డం రాజు గౌడ్, బుర్ర కుమారస్వామి, ముంజల బిక్షపతి, ఆముదాలపల్లి మల్లేశం గౌడ్, నోముల సిద్దు గౌడ్, ఆనంతుల రమేష్ గౌడ్, జనగాం వెంకటేశ్వర్లు గౌడ్, బొమ్మర కుమారస్వామి గౌడ్, వేముల మహేందర్ గౌడ్, కార్యదర్శులు : తాళ్లపెల్లి ప్రకాష్ గౌడ్, పొన్నం బిక్షపతి గౌడ్, మాచర్ల రమేష్ గౌడ్, తాళ్లపెల్లి రమేష్ గౌడ్, కాసగాని అశోక్ గౌడ్, తడక సుధాకర్ గౌడ్, బత్తని రాజకుమార్, తాళ్లపెల్లి చంద్రమౌళి గౌడ్, బుర్ర రాజమౌళి గౌడ్, తాళ్లపెల్లి శ్రీకాంత్ గౌడ్, కో - కన్వీనర్లు చిర్ర ఉపేందర్ గౌడ్, పంజాల మధు గౌడ్, బుర్ర రమేష్ గౌడ్, బీసు రాజశేఖర్ గౌడ్, ఏరుకొండ రమేష్ గౌడ్, మూల వెంకటేశ్వర్లు గౌడ్, గౌని వెంకటేశ్వర్లు గౌడ్, కోళ్ల సాయి కుమార్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, నర్మట్ట శ్రీనివాస్ గౌడ్, బండారి చేతన్ గౌడ్. ఈ మొత్తం కమటి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు



టేకుమట్ల, జూలై 24, మనం న్యూస్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్ల రవి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుక సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం పేద ప్రజలకు కూరగాయలు, పండ్లు పంపిణీ చేసి టాపాసులు పేల్చి బస్టాండ్ వద్ద మంత్రి తారక రామారావు గుర్తుగా మొక్కలు నాటారు. కోలాటం ఆటలు, డప్పు చప్పుళ్ళు, ఆట పాటలతో ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి. అనంతరం మండల పరిషత్ అధ్యక్షులు రెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ తారక రామారావు హైదరాబాదు ను ఐటీ రంగంలో అగ్రహారంగా ఉంచారని, ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటూ ప్రజల సేవకై అనునిత్యం కష్టపడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచారన్నారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భగవంతున్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి పోతనవెని ఐలయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మండల రైతు బందు కో ఆర్డినేటర్ కూర సురేందర్ రెడ్డి, రైతు బందు సమితి జిల్లా కమిటీ మెంబర్ బిక్కినేని సంపత్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు గునిగంటి మహేందర్, స్థానిక సర్పంచ్ పొలాల సరోతం రెడ్డి, ఎంపీటీసీ ఆది సునిత రఘు, టౌన్ పార్టీ అధ్యక్షులు బోల్లు సరోతం రెడ్డి, మండలం లోని ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీ లు, పాక్స్ డైరెక్టర్లు, ఉప సర్పంచ్ లు, మండల ముఖ్య నాయకులు, రైతు బంధు సమితి నాయకులు, యువజన విభాగం నాయకులు, మహిళా విభాగం, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమంలో తెలంగాణ యావత్ దేశానికే ఆదర్శం



- కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చల్లా



వరంగల్ టౌన్, జులై 24, మనం ప్రతినిధి : మహిళా సంక్షేమంలో తెలంగాణ యావత్ దేశానికే ఆదర్శమని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా గీసుగొండ మండలం పలు గ్రామా లకు చెందిన లబ్దిదారులకు 34,03,944/ రూపాయలు విలువ చేసే కల్యాణలక్ష్మి, శాదిముబారక్ చెక్కులను హనుమకొం డలోని వారి నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ దళితులు, గిరిజ నులు, బడుగు, బలహీన వర్గాల ఇళ్లలో ఆ డపిల్లల పెండ్లిల కోసం అప్పు చేసినటువంటి తల్లిదండ్రులను ఆర్థికంగా ఆదుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం ఎప్పటికీ ముందుం టుందని అన్నారు. వేలాది మంది పేద, మధ్య తరగతి కుటుంబాలకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ పథకాల ద్వారా ఒక లక్షా నూట పదహారు రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ పేదింటి ఆడపడుచుల వివా హాలకు ఆర్థిక చేయూతనందిస్తున్నారని తెలిపారు. కల్యాణలక్ష్మి పథకం పేద ప్రజలకు వరంలాంటిదని, పేదప్రజలు తమ ఆడపిల్లల పెండ్లిలు చే యటానికి ఎంతగానో ఉపయోగడుతుందన్నారు. మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కేసీఆర్‌ను మహిళలు ఆశీర్వదించాలన్నారు. ఈ కార్య క్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వరూప మహాసభలకు తరలిరండి

- ఎంఆర్పిఎస్



కాటారం, జులై, 24, మనం న్యూస్ : కాటారం మండలంలోని కొత్తపల్లి గ్రామాలలో కాటారం మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు మంతెన చిరంజీవి సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందకష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగల ఆత్మగౌరవ సభకై కాటారం మండలంలోని ప్రతి ఇంటి నుండి ఒకరు మాదిగ సోదరులు తరలిరావాలని ప్రచారం నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు పోరాటం ఆపేది లేదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలను ఏకం చేసి మండలంలోని మాదిగ సోదరులు విశ్వరూప మహాసభకు భారీ గా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి చంద్రగిరి అశోక్, మంతెన సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లి సతీష్ నాయకులు ఇనుగాల లింగయ్య చంద్రయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

## సైబర్ దొంగతనాలపై ప్రజల అప్రమత్తంగా ఉండాలి

- స్టేషన్ ఘన్పూర్ ఏఎస్ఐ రాజమౌళి



స్టేషన్ ఘన్పూర్, జులై 24, మనము న్యూస్ : దినదినము సైబర్ నేరగాన్ల సంఖ్య ఎక్కువ ఉన్నదని దానిని అరికట్టాలంటే ప్రజలు అప్రమంతగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని స్టేషన్ ఘన్పూర్ ఏఎస్ఐ రాజమౌళి తెలిపారు. మండలం కేంద్రంలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ రోజురోజుకు నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని వారన్నారు. అందుకోసమే స్టేషన్ ఘన్పూర్ సిఐ ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాలలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నామని దీనికి ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, యువకులు ఎంతైనా సహకారం అందించాలని వారన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వరాదని ప్రమాదాలు జరుగుతున్నాయని డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా బయట తిరగరాదని అదేవిధంగా ఎలిమెంట్ ధరిస్తే మనం మన ప్రాణాలను కాపాడుకోవచ్చునని వారన్నారు. పోలీసు ఉన్నతాధికారులు చేపట్టిన సలహాలను నిబంధనలను తప్పకుండా పాటిస్తే ఎటువంటి ప్రమాదాలు జరగవని రాత్రివేళలో సైబర్ నేరగాళ్ల ఆటలు అరికటాలంటే యువకులు కూడా సహకరించాలని వారన్నారు ఈ కార్యక్రమంలో హెచ్‌సి లక్ష్మణ్, పిసి మోహన్, పిసి దేవరాజు పాల్గొన్నారు

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

- బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు జాగరి హరీష్



మల్హర్, జులై 24, మనం న్యూస్ : తీవ్ర అనారోగ్యాలతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా నష్టపోయిన ఎందరో నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అం దుతున్న ఆర్థిక సహాయం వారి జీవితాలకు చక్కని భరోసా ఇస్తుం దని బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు జాగరి హరీష్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని చిన్నతూండ్ల గ్రామానికి చెందిన కూర తిరుపతి ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి సిఫారసు చేసుకోగా మంజూరైన రూ 44,000 సీఎంఆర్ఎఫ్ చెక్కును గ్రామ సర్పంచి పులిగంటి మమత నరసయ్యతో కలిసి జాగరి హరీష్ అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ మాటాడుతూ పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధు, భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ సహకారంతో మండలంలో అనేకమంది ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ధి పొందారని కొనియాడారు. ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన పేదవారు అప్పుల పాలు కాకుండా సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఎంతగానో ఆదుకుంటుందని జాగరి హరీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు రాములు, వార్డు సభ్యులు పులిగంటి సద్వలి, గడ్డం సంపత్, నాయకులు మిరియాల పద్దు రావు, కూర సత్తయ్య, పోట్ల రాజయ్య, ఐలి సతీష్, దుగ్గిరాల మహేందర్ రావు, పులిగంటి మల్లయ్య, పులిగాంటి రవి, నంపెల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

- కేకే కట్ చేసి మంత్రి కేటీఆర్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అరూరి

హనుమకొండ సుబేదారి, జులై 24, మనం న్యూస్ : హనుమకొండలో లోని ప్రశాంత్ నగర్ లో బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అధ్వర్యంలో ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే కేక్ కట్ చేసి మంత్రికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం మం త్రి కేటీఆర్ జన్మదిన సందర్భంగా గ్రేటర్ వరంగల్ 46, 64 వ డివి జన్‌కు చెందిన 5 గురి లబ్ధిదారులకు 1,50,000 విలువగల సీఎం ఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్య క్రమంలో నియోజవర్గ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## తాండూర్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో నేనే ఉంటా

- టిపిసిసి ఉపాధ్యక్షుడు రమేష్ మహారాజ్



బషీరాబాద్ జూలై 24 మనం న్యూస్ : బషీరాబాద్ మండలంలో చిన్నగొట్టిగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం పొందిన అకాల మరణం చెందిన సాయిలు కుటుంబానికి ప్రమాద బీమా రెండు లక్షల చెక్కును అందజేయడం జరిగింది ఈ సందర్భంగా టి పిసిసి ఉపాధ్యక్షుడు రమేష్ మహారాజ్ మాట్లాడుతూ మాట్లాడుతూ 60 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీకి సేవ చేయడం జరిగింది తాండూర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వందకు 500 వందశాతం తప్పకుండా నేనే పోటీ చేయడం జరుగుతుందని ఎవరి మాటలు నమ్మొద్దు సర్వేల ద్వారా మోసం చేసి ప్రజలను మభ్య పెట్టడం జరుగుతుంది కొన్ని సర్వేలు తప్పుగా చూయించి కాంగ్రెస్ పార్టీ నుండి కల్వ సుజాత ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి కాంగ్రెస్ నుండి పోటీ చేస్తారని సర్వేల ద్వారా ప్రజలకు చెప్పడం జరుగుతుంది ఆ సర్వేలన్నీ తప్పు అధిష్టానం దగ్గర తప్పుడు సర్వేలు చూయించి మహారాజు కుటుంబాలకు బీసీలకు టికెట్ ఇవ్వదని ఇవన్నీ తప్పుడు లెక్కలు అధిష్టానానికి చూపించడం జరుగుతుంది తప్పకుండా తాండూర్ నియోజకవర్గము నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా నేనే పోటీలో ఉంటా చందు మహారాజ్, మాణిక్యం మహారాజ్, నారాయణ మహారాజ్, మహేందర్ రెడ్డి, రోహిత్ రెడ్డి, వీరందరికీ అవకాశం ఇచ్చారు నాకు అవకాశం ఇవ్వండి నేనేం తప్పు చేశాను నాకు అవకాశం ఇవ్వండి నేను అభివృద్ధి చేసి చూపిస్తా కాంగ్రెస్కుకు సేవ చేసి మేము పార్టీలో లేమా వేరే వాళ్లకు టికెట్ ఏ విధంగా వస్తుంది నాకు అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దారా సింగ్ వెంకటేష్ మహారాజ్ ఉత్తమ్ చంద్ జనార్ధన్ రెడ్డి నరసింహులు సార్ నర్సిరెడ్డి నరసింహులు గౌడ్ లక్ష్మణ్, భీమప్ప మునీర్ పవన్ గౌడ్ వెంకట్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రేపటి తరాల ఆశాకిరణం రామన్నకు జన్మదిన శుభాకాంక్షలు


- వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జూలై 24 మనం న్యూస్: వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, సోమవారం నాడు భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్ మరియు ఐటీ శాఖ మాత్యులు గౌరవ శ్రీ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని అనంతగిరిలోని, శ్రీ అనంత పద్మనాభ స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో మొక్క నాటి, కేక్ కటింగ్ చేసి గౌరవ మంత్రి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేసి, కెసిఆర్ కేటీఆర్ గారి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 21న ఓటర్ జాబితా డ్రాఫ్ట్ పబ్లికేషన్ విడుదల

- వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



వికారాబాద్ , జూలై 24, మనం ప్రతినిధి: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆగస్టు 21న ఓటర్ జాబితా డ్రాఫ్ట్ పబ్లికేషన్ విడుదల చేయనున్నట్లు వికారాబాద్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం అదనపు కలెక్టర్ చాంబర్ లో వికారాబాద్ నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ, పోలింగ్ కేంద్రాలు, ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులు తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓటర్ జాబితాల హేతుబద్ధీకరణలో భాగంగా జాబితాలో మార్పులు చేర్పులు ఉంటే సూచించాలన్నారు. నియోజకవర్గంలోని 6 మండలాల్లో 284 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఇందుకుగాను 25 మంది రూట్ అధికారులను, 25 మంది సెక్టోరల్ అధికారులను ఇప్పటికే నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామాల్లోని ఏవైనా పోలింగ్ కేంద్రాల్లో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. కుటుంబంలోని వారందరికీ ఒకే పోలింగ్ బూతులో ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనలను అనుసరిస్తూ ఎన్నికలు సజావుగా, శాంతియుతంగా జరిగేలా రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. ఇప్పటికీ అర్హత కలిగి ఓటు హక్కును పొందని వారిని తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించాల్సిందిగా అదనపు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో తహాసిల్దార్ రాజేందర్ రెడ్డి, డిప్యూటీ తాహాసిల్దార్ వీరేశం లతో పాటు రాజకీయ ప్రతినిధులు పి. శంకర్ (బిజెపి), పెద్ది అంజయ్య (బీఎస్పీ), సి. శ్రీనివాస్ (కాంగ్రెస్) కె. రఘునాథ్ (టిఆర్ఎస్)లు పాల్గొన్నారు.

# వసతి గృహాల నిర్వహణపై నివేదిక అందించాలి

- అధికారులకు జిల్లా కలెక్టర్ నారాయరెడ్డి ఆదేశం
- ప్రజావాణిలో 221 దరఖాస్తులు





వికారాబాద్, జూలై 24, మనం ప్రతినిధి : వికారాబాద్ జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ సంక్షేమ శాఖల వసతి గృహాలలోని విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, భవనాల స్థితిగతులను పరిశీలించి నివేదికను వెంటనే అందించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ముందుగా జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ బీసీ సంక్షేమ శాఖల వసతి గృహాల నిర్వహణ, విద్యార్థులకు అందిస్తున్న భోజన సదుపాయాలతో పాటు, వసతి గృహాలలో విద్యుత్తు, త్రాగునీరు పారిశుధ్య పనులను పరిశీలించాలని అన్నారు. ఈరోజు నుండి జిల్లా అధికారులకు ప్రత్యేకంగా కేటాయించిన వసతి గృహాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వసతి గృహాల భవన స్థితిగతులను పరిశీలించి అవసరమైన మరమ్మతులకు గాను స్థానిక పంచాయతీరాజ్ ఏ ఈ లతో సంప్రదించి మరమతుల కోసం అవసరమైన నివేదికలను వెంటనే అందించినట్లయితే తాత్కాలిక మరమ్మతులకు అనుమతించడం జరుగుతుందన్నారు . వసతి గృహాల వార్డెన్లు సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారా లేదా నాణ్యమైన భోజనం అందించడం జరుగుతుందా లేదా అనే విషయాలను పరిశీలించాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో వసతి గృహాలలోని విద్యార్థులకు మంచి సదుపాయాలు కల్పించేందుకు వారికి సంబంధించిన సమస్యలను అధికారులు అడిగి తెలుసుకుని పరిష్కరించే దిశగా ముందుకు వెళ్లాలని అన్నారు. రాబోవు శాసనసభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు నోడల్ అధికారులను నియమించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నియాకమైన అధికారులకు అన్ని పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది కేటాయింపు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోస్టల్ బ్యాలెట్, ఫ్లయింగ్ స్క్వాడ్, వికలాంగులకు వారి ఇంటి వద్ద నుండి ఒకరోజు ముందే ఓటింగ్ విధానం ఇతర అంశాలపై అందరికీ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఆయన తెలియజేశారు. అనంతరం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదు దారుల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం 221 దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు పరిష్కరించే దిశగా సత్వర చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ( రెవిన్యూ ), అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ లతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## క్రీడా ప్రాంగణాల బౌండరీలకు మొక్కలు నాటి ఫెన్సింగ్ చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ




వికారాబాద్, జూలై 24, మనం ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ (లోకల్ బాడీస్ ) వికారాబాద్ మండలంలోని పలు గ్రామాలలో సోమవారం విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు నుండి హరితహారంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించాలని సూచించారు. అవెన్యూ ప్లాంటేషన్కు ప్రాధాన్యత నిచ్చి పెద్ద సైజు ముక్కలను నాటాలని అన్నారు. అన్ని క్రీడా ప్రాంగణాల బౌండరీలకు మొక్కలు నాటి ఫెన్సింగ్ చేయాలని, గ్రాస్ కటింగ్ యంత్రాలతో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు. సిద్ధలూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు మనబడి క్రింద చేపట్టిన పనులను ఆయన పరిశీలించారు. అన్ని పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా అయన డిజిటల్ తరగతి గదిని పరిశీలించి సంతృప్తి వ్యక్త పరిచారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి గర్భిణీలకు, చిన్న పిల్లలకు ఎప్పటికప్పుడు వ్యాక్సినేషన్ సరిగా చేయడం జరుగుతున్నదా లేదా అని సంబంధిత వైద్యాధికాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాల కారణంగా గ్రామాలలో సీజనబుల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతిరోజు పారిశుధ్యం, దోమలు ప్రబలకుండా ఫాగింగ్, రోడ్లపై గుంతలలో వర్షపు నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు పరిశుద్ధ పనులు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఆయన వికారాబాద్ మండలంలోని కామారెడ్డిగూడ,పాతూర్, సిద్దులూరు గ్రామాలను సందర్శించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ మురళీధర్, జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్ వికారాబాద్ ఎంపీడీవో సత్తయ్య, ఎంపీఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోవడం బాధాకరం



కోడంగల్ జులై 24 మనం న్యూస్ : బొంరాస్ పేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 19వ రోజుకు చేరింది. సోమవారం సమ్మెకు మద్దతుగా హాజరైన తాలూకా బీసీ సంఘం అధ్యక్షులు మన్నె బస్వరాజ్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకపోవడం విచారకరమన్నారు. గ్రామాల్లో మురికి,చెత్తాచెదారం, తొలగించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పాటుపడుతున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ మండల అధ్యక్షులు నర్సింలు, ప్రధాన కార్యదర్శి సుభాన్, కార్యదర్శి సుధాకర్, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు

## పెంచిన పింఛన్‌తో దేశానికే ఆదర్శంగా కెసిఆర్

- బషీరాబాద్ మండల్ వికలాంగుల సంఘం అధ్యక్షులు రాజు గౌడ్



బషీరాబాద్ జూలై 24 మనం న్యూస్ : దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దివ్యాంగుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అత్య ధిక పింఛన్లు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని బషీరాబాద్ మండల్ వికలాంగుల సంఘం అధ్యక్షులు రాజుగౌడ్ అన్నారు ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ దేశానికి ఆదర్శంగా ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో మరొక చరిత్ర గటానికి వేదికగా నిలిచిందని ఆసరా పింఛన్ అవసరమైన దివ్యాంగులకు నేనున్నా నంటూ ఆర్థిక భరోసాగా అందిస్తున్న మొత్తాన్ని తెలంగాణ ప్రభుత్వం మరింతగా పెంచింది దివ్యాంగుల పింఛన్ సుమా రుగా వెయ్యి రూపాయల పెంచుతూ ప్రభుత్వం జీవో విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ప్రతి నెల 3016 రూపాయ లు అందుకుంటున్న ది వ్యాంగులు ఈ పెంపుతో 4016 రూపాయల పెన్షన్ అందుకోబోతున్నారు.

# కళకళలాడుతున్న కోట్‌పల్లి ప్రాజెక్ట్

- కోట్ పల్లి జలం రైతన్నకు బలం
- నిండుకుండలా ప్రాజెక్టు. 23 అడుగులకు చేరిన నీరు
- తూములు, కట్టలకుమరమ్మతులు జరిగేనా....?



వికారాబాద్/ధారూర్ జూలై 24 మనం న్యూస్ : వికారాబాద్ జిల్లాకే తలమానికమైన కోట్ పల్లి ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరడంతో జలకళను సంతరించుకుంది.సోమవారం నాటికి ప్రాజెక్టులో 23 అడుగుల మేర వరద నీరు చేరింది. ప్రాజెక్టు పూర్తి స్థాయి సామర్థ్యం 24 అడుగులు. ప్రస్తుతం భుగ్గవాగు, నర్సాపూర్ వాగు,ఎన్నారం వాగు జిన్నారం వాగులు నాలుగు వాగుల ద్వారా వస్తున్న వరద నీరు ప్రాజెక్టులోకి భారీగా చేరుతోంది.సోమవారం నాటికి ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండే అవకాశం ఉంది,ఎప్పుడూ యాసంగి పంటలకే నీరు వదిలే అధికారులు ఈసారి వానాకాలం పంటలకు సైతం నీటిని వదిలే అవకాశం ఉందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రాజెక్ట్‌లో పూడిక తీయకపోవడంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోతోందని రైతులు వాపోతున్నారు. మధ్యతరహా ప్రాజెక్ అయినా పాలకులుదృష్టిసారించడంలేదని,తూములు,కట్ట,అలుగు వద్ద మరమ్మతులు చేపట్లాలని ఎన్నో రోజుల నుంచి కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రైతులు అంటున్నారు,దక్షిణ తెలంగాణలోని ప్రాజెక్టులకు ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ప్రజలు అంటున్నారు.కోట్ పల్లి ప్రాజెక్ట్ ను 1967 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డి హయంలో కోటిపల్లి ప్రాజెక్టు శంకుస్థాపనచేశారు, ఇప్పటికైన ప్రాజెక్టుకు అప్పటినుంచి ఇప్పటివరకు పూర్తిస్థాయిలో ప్రాజెక్టుకు మరమ్మతులు చేయలేదు,మరమ్మతులు చేయిస్తే పూర్తి ఆయకట్టుకు నీరందుతుందని రైతులు చెబుతున్నారు.కోట్ పల్లి ప్రాజెక్ట్ నీటిలోంచి ఏ ఒక్క చేప బయ టకు వెళ్లకుండా సాగునీటి సంఘం సభ్యులు ఆదివారం అలుగుకు అడ్డంగా కర్రలను పాతి వలలను ఏర్పాటు చేశారు.గత ఏడాది ఇలాగే వలలను ఏర్పాటు చేసినా భారీ వరద ఉధృతికి వలలన్నీ కొట్టుకుపోయాయి. దీంతో చేపలన్నీ బయటకు వెళ్లడంతో భారీ నష్టం ఏర్పడింది.ఈసారి పకడ్బందీ చర్యలు చేపట్టారు.

## మరోసారి హాస్టల్ విద్యార్థులకు మెస్‌ఛార్జీల పెంపుపై హర్షం

- సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన బిఆర్ఎస్ విద్యార్థి విభాగం
- జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ



తాండూరు, జులై 24, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యాలయాల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచడం హర్షనీయమని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు దత్తాత్రేయ పేర్కొన్నారు. సోమవారం పత్రికలకు విడుదల పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో విద్య వ్యవస్థను భ్రష్టు పట్టించి నాశనం చేశారనీ, అయితే స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ, దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని టిఆర్ఎస్ విద్యార్థి విభాగం తాండూర్ నియోజకవర్గ శాఖ పేర్కొంది. దేశంలో ఎక్కడాలేని విధంగా గురుకులాలను ఏర్పాటు చేసిగ్రామీణ ప్రాంత విద్యార్థులకునాణ్యమైన విద్యను అందిస్తూ,వారి యొక్క అభ్యున్నతి కై పాటుపడుతున్న గొప్ప మహానీయుడు కేసీఆర్ అని అన్నారు. గతంలో హాస్టల్‌విద్యార్థులకు వసతి అరకొరగా ఉండేది, మెస్ చార్జీలు చాలా తక్కువగా ఉండేవి, నాడు దొడ్డు రైస్ తో విద్యార్థులకు నానా ఇబ్బందులు ఎదురవ్వడం చూసామని గుర్తు చేశారు. కానీ నేడు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో విద్యార్థులకు పౌష్టిక విలువలు కలిగిన నాణ్యమైన సన్న బియ్యంతో వారి ఆరోగ్యానికి భరోసాను కలిగిస్తున్నారన్నారు. అన్నీ రకాల ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచిన సి.ఎం కేసీఆర్ కు భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) విద్యార్థి విభాగం తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు.

# ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి పొలిటికల్ గేమ్

- తాండూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి ఎం రమేష్ మహారాజ్
- కాంగ్రెస్ పార్టీ నుంచి నాకు ఒక్క అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి



తాండూరు, జూలై 24, మనం న్యూస్ : వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గ రాజకీయాల్లోఈ సారి కూడా ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి తన క్రిమినల్ మైండ్తో పోలిటికల్ గేమ్ ఆడుతున్నారని తాండూర్ నియోజకవర్గం అన్నారు. తాండూర్ పట్టణంలోని సిండికేట్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీలో వాళ్లే.. బీఆర్ఎస్లో వాళ్లే కాంగ్రెస్లో వాళ్లే ఉంటామంటే ఒప్పుకునేది లేదన్నారు. కర్ణాటక ఎన్నికల ఫలితాలో పార్టీ బలంగా మారిందని, ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీకి మహేందర్ రెడ్డి అవసరం లేదన్నారు. కాంగ్రెస్లో వస్తున్నారంటూ లేనిపోని పుకార్లు సృష్టిస్తున్నారని, అలాంటి వాటిని నమ్మొద్దన్నారు. ఆయన క్రిమినల్ మైండ్, డబ్బు రాజకీయాలను ఎవ్వరు తట్టుకోరని అన్నారు. అదే విధంగా ఎమ్మె ల్యే రోహిత్ రెడ్డి కూడా కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి అవకాశం ఇస్తే కేవలం 2875 ఓట్లతో మాత్రమే గెలిచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచినా ఆయన చేసిన ఘనకార్యమేమి లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో తనకు టిక్కెట్టు రాదని ఫేక్ సర్వేలతో మభ్య పెడుతున్నారని, ఇకనైనా దొంగ సర్వేలు ఆపాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మహరాజుల కుటుంబం అనే గుర్తింపు ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి తనకే టిక్కెట్టు వస్తుందని, ఎన్నికల్లో గెలిపిస్తే తండ్రి మాణిక్ రావు, బాబాయి మాజీ ఎమ్మెల్యే నారాయణరావులకు మించి పాలన చేస్తానని అన్నారు. ఎన్నికల్లో గెలిపించేందుకు ఒక్క అవకాశం కల్పిం చాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ధారా సింగ్, ప్రభాకర్ గౌడ్, అలీం, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్‌కు సమస్యల పరిష్కారానికి కృషి

- బీసీ కమీషన్ శుభప్రద్ పటేల్




తాండూరు, జూలై 24 మనం న్యూస్ : వికారాబాద్ జిల్లా తాండూరులోని గూడ్స్ ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ కు అండగా ఉంటామని, వారి సమస్యల పరిష్కారానికి సంపూర్ణ కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర బీసీ కమీషన్ మెంబర్ నూలి శుభప్రద్ పటేల్ అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన గూడ్స్ ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం రాత్రి శుభప్రద్ పటేల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ అసోసియేషన్ సభ్యులతో సమస్యలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులకు అండగా ఉంటామని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు డాక్టర్ జాఫర్ లను శుభప్రద్ పటేల్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు వహాబ్, గోపాల్, మహమ్మద్ యూసుఫ్, గఫార్, జహూర్, శుభప్రద్ పటేల్ యువసేన సభ్యులు ఆబిద్ చావుస్, భాను, కుర్వ బాలు, విజయ్, హరీష్, శ్రీశైలం, ప్రశాంత్, సచిన్, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పనులలో వేగం పెంచాలి : కలెక్టర్

సూర్యాపేట జూలై 24 మనం ప్రతినిధిః నూతన కలెక్టరేట్ భవన నిర్మాణపనులలో వేగం పెంచాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. సోమవారం కుడకుడలో నూతనంగా నిర్మిస్తున్న కలెక్టరేట్‌ను సందర్శించి పలు గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని, ఎక్కడ వర్షపు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, కార్యలయం ఆవరణలో మొక్కలను నాటి గ్రీనరి ఎక్కువగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయనతో ఈఈ ఆర్అండ్‌బి యాకూబ్, గుత్తేదారుడు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలి : అదనపు కలెక్టర్

ప్రజావాణిలో వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని లోకల్ బాడిస్ అధనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... జిల్లా నలుమూలల నుండి ఇక్కడి ప్రజలు వారి సమస్యలతో వస్తుంటారని, వారి నుండి తీసుకునే ఆర్జీలను స్వీకరించిన సత్వరమే పరిష్కారం చూపాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మొత్తం 59 ధరఖాస్తులను స్వీకరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు రెవెన్యూ కలెక్టర్ వెంకట్‌రెడ్డి, జడ్పీ సిఈఓ సురేష్‌కూమార్, పలు శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగ భద్రతలేని గెస్ట్ లెక్చరర్లు



సూర్యాపేట టౌన్ జూలై 24 మనం న్యూస్ ః గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన గెస్ట్ లెక్చరర్లకు ఉద్యోగ భద్రత లేదని పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, పివైఎల్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు నాగయ్య, రవిలు అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యలయంలో గ్రీవెన్స్‌డే సందర్భంగా లోకల్ బాడీ అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... రాష్ట్ర వ్యాప్తంగా 405 మంది ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 1654 మంది గెస్ట్ లెక్చరర్లుగా విధులు నిర్వహిస్తున్నారని, వీరంతా నిబంధనల ప్రకారం, పీజీలో మెరిట్ తో పాటు ఇంటర్వ్యూలను ఎదుర్కోని, త్రీమెన్ కమిటీ ద్వారా నియమించబడ్డారని, పది సంవత్సరాలుగా విదాబోధనలను అందిస్తున్న వీరిని తొలగించడం అన్యాయమన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ అసెంబ్లీ సాక్షిగా వీరికి ఉద్యోగ భద్రత కల్పిస్తామని, వేతనాన్ని పెంచుతామని హామి ఇచ్చారని పేర్కొన్నారు. జీవో 1145 ప్రకారం వీరందరని కొనసాగించాలని కొరారు. ఈ కార్యక్రమంలో ప్రగత శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం, యువజన సంఘం, జిల్లా కోశాధికారి రవి, సహాయ కార్యదర్శి వీరబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



జాజిరెడ్డిగూడెం, జూలై 24 (మనం న్యూస్)ః జాజిరెడ్డిగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో సోమవారం అర్వపల్లిలో కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్‌లు భారీ కేక్‌ను కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, బొడ్డు రామలిం గయ్య, సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, పొట్టేపాక సైదులు, రవీందర్, ప్రభాకర్, వియ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేముల భద్రమ్మ మృతికి పలువురు నివాళులు



జాజిరెడ్డిగూడెం, జూలై 24 (మనం న్యూస్)ః జాజిరెడ్డిగూడెం మండలంలోని కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వేముల గణేష్ తల్లి వేముల భద్రమ్మ ఆనారోగ్య కారణంగా మృతి చెందటంతో వారి పార్థివా దేహానికి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మి నర్సయ్య యాదవ్, మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, ఎంపీటీసీ బొడ్డు భద్రమ్మ, రామలింగయ్య, దుబ్బాక యల్లంరాజు, నిద్ర సంపత్, లింగామూర్తి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం : ఎంపీపీ




జాజిరెడ్డిగూడెం, జూలై 24 (మనం న్యూస్)ః తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్ అన్నారు. సోమవారం తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. సంక్షేమ పథకాలు, హరితహారం, సీజనల్ వ్యాధులపై సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో కళాబృందంచే కళా ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రలింగరాజు, తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు, పంచాయతీ కార్యదర్శి ఏనుగు రవీందర్‌రెడ్డి, కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, గజ్జి మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, పోతరాజు శిరీష, వంటెపాక ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఉత్తమ సేవలను అందించాలి : ఎస్పీ



సూర్యాపేట జూలై 24 మనం ప్రతినిధిః పోలీస్ ఉద్యోగం అంటేనే అనునిత్యం సవాళ్లతో కూడిందని, ఆ సవాళ్లను అధిగమించి ప్రజలకు ఉత్తమ సేవలను అందించాలని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. సోమవారం ఎస్సైల నుంచి సిఐలుగా ప్రమోషన్ పొందిన ఎస్సైలు డానియల్, మహేష్, శివకూమార్, నాగభూషణలు నలుగురిని అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ప్రమోషన్ విధి నిర్వాహణలో బాధ్యతలను పెంచుతుందని, ప్రజల, అధికారుల అంచనాలకు అనుగుణంగా ఉద్యోగాన్ని నిర్వర్తించాలని తద్వారా పోలీస్ శాఖకు మంచిపేరు తేవాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు శ్రీనివాస్, రాజేష్, నాగార్జున,రాము, రామచందర్‌గౌడ్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## పోలీస్ కుటుంబాల సమక్షేమానికి ఎల్లప్పుడు కషి చేస్తాంః ఎస్పీ

సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తు మృతి చెందిన మధు కుటుంబ సభ్యులకు పోలీస్ చేయూత పథకం ద్వారా ఆర్థిక సహయాన్ని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... పోలీస్ కుటుంబాల సమక్షేమానికి ఎల్లప్పుడు కృషి చేస్తామని, కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు ఎలాంటి సహాయం కావాలన్న నేరుగా తనను కలవచ్చునని భరోసా కల్పించారు. అనంతరం ప్రజ ల సౌకర్యార్థం జిల్లా పోలీస్ కార్యలయంలో పోలీస్ గ్రివెన్స్ డే నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజల నుండి 11 పిర్యాధులు అందినట్లు పేర్కొన్నారు. సత్వరమే పిర్యాధులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# అర్హులందరికి డబుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయించాలి

సూర్యాపేట టౌన్ జూలై 24 మనం న్యూస్ః అర్హులందరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని బిజేపి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ కార్యలయం ముందు సూర్యాపేట, కోదాడ, తుంగతుర్తి నియోజకవర్గాల బిజేపి నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..... ధనిక రాష్ట్రమని చెప్పుకునే సిఎం కేసిఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చాడని, సిరిసిల్ల, గజ్వేల్, సిద్దిపేటలలో వేల సంఖ్యలో ఇండ్లను నిర్మిస్తుంటే జిల్లాలో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నాని చెప్పుకునే మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సొంత నియోజకవర్గంలో ఇండ్లను నిర్మించే సోయిలేకపోయి ందని, ఇప్పటి వరకు కేవలం 4 వందల లోపు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించిందని, చాలా చోట్ల నిర్మించిన ఇండ్లు శిథిలా స్థకు చేరాయని, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాలుగా మారాయని, నిర్మించిన ఇండ్ల ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. కేసారం, కుసుమ వారిగుడెంలోని ఇండ్లను ఎప్పుడు ఇస్తారో తెలియడంలేని పరిస్థితి అని, నిరుపేద కుటుంబాలు కూలీ పనులను చేసుకుంటు అద్దె ఇండ్లలో జీవిసున్నారని తెలిపారు. లక్షకు పైగా జిల్లాలో కుటుంబాలు ఇప్పటికి అద్దె



ఇండ్లలో ఉంటున్నారని పేర్కొన్నారు. ఇకనైన పేదల పరిస్థితిని అర్థం చేసుకుని అర్హులైనవారందరికి రెండుపడకల గదులను కేటాయిం చాలన్నారు. అనంత రం అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాలో బిజేవైఎం రాష్ట్ర నాయకుడు సంకినేని వరుణ్ రావు, మాజీ ఎంపి రవీందర్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి, కడియం రామచంద్రయ్య, నాయకులు పోలగాని ధనుంజయ్‌గౌడ్, సలిగంటి వీరేంద్ర, దోసకాయల ఫణినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి రూ. పది లక్షలు ఇవ్వాలి

సూర్యాపేట టౌన్, జూలై 24 మనం న్యూస్ః అర్హులైన ప్రతి పేదకుటుంబానికి 126 గజాల స్థలం కేటాయించి, ఇంటి నిర్మాణానికి రూ. పది లక్షలను అందించాలని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకూమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యలయం ముందు ధర్నా నిర్వహించి, అధనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... జిల్లాలోని నేరేడు చర్లలో సర్వే నెంబర్ 243, 244 ప్రభుత్వ భూమిలో గత ఎనిమిది సంవత్సరాలుగా పేదకుటుంబాలు గుడిసెలు వేసుకుని నివాసముంటుంటే రెవెన్యూ, పోలీస్ అధికారులు వాటిని తొలగించడమే కాకుండా నివాసం ఉంటున్న పేదలపై అక్రమ కేసులు బనాయిస్తుండటం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి రేణుక, నాయకులు వాసా పుల్లన్న, ఎర్ర అఖిల్, కరుణాకర్, సత్యక్క, పావని, నాగన్న, చంద్రకళ, సింహాద్రి, జయమ్మ, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో ఉండని వైద్యుడు



తిరుమలగిరి, జూలై 24 మనం న్యూస్ : మండల కేంద్రంలోని పశువైద్యశాలలో వైద్యుడు అందుబాటులో ఉండటంలేదని, ఎప్పుడు చూసిన తాళం వేసి ఉంటుందని, ఎప్పుడైన ఒకసారి తీస్తే వైద్యశాలలో పశువులకు సంబంధించిన మాత్రలు లేవని చెబుతుంటారని, ఈ విషయమై పలుమార్లు తెలియజేసిన ఫలితంలేకుండాపోయిందని, వైద్యుడు సరిగా అందుబాటులో లేకపోవడంతో పాడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు వైద్యుడిపై చర్యలు తీసుకుని ప్రతిరోజు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, పాడి రైతులకు అసౌకర్యం కలుగకుండా చూడాలని గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య కొరారు. సోమవారం కార్యాల యానికి తాళం వేసి ఉండటంతో, తక్షణమే చర్యలు తీసుకో కపోతే రైతులను ఏకం చేసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు







సూర్యాపేట టౌన్ జూలై 24 మనం న్యూస్ః సూర్యాపేట మున్సిపాలిటీలో ఐటి మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను సోమవారం స్థానిక 19వ వార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ వేడుకలలో పాల్గోని మొక్కలను నాటి, కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రామంజుల రెడ్డి, కౌన్సిలర్‌లు సుంకరి అరుణ, వెంపటి సురేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సుంకరి రమేష్, పూర్ణ శశికాంత్, ఈఈ జిడికే ప్రసాద్, ఎఈ సత్య, ఆర్ఐ శివరాంరెడ్డి, సిబ్బంది సారగండ్ల శ్రీనివాస్, గౌస్, అజీముద్దిన్, సతీష్, వసుంధర, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు. తుంగతుర్తిలో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కేటిఆర్ పుట్టిన రోజు సందర్భంగా మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణి చేశారు. ఈ వేడుకలలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుడిపాటి సైదులు, ఎంపిపి కవితారాములు గౌడ్, శ్రీశైలం యాదవ్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రామచంద్రరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పెన్ పహాడ్ మండల కేంద్రంలోని తెలంగాణ విగ్రహం నందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మామిడి అనిత, ఆ పార్టీ మండల అధ్యక్షుడు యుగేంధర్, వెంకటేశ్వర్లు, జనాకిరాములు, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, పరందాములు, నాగార్జున, రఫి, రాధాకృష్ణ, అంజయ, గోపి, గణేష్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు అస్వస్థత



తుంగతుర్తి, జూలై 24 (మనం న్యూస్)ః సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలోని విద్యార్థినీలకు సోమవారం అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో భాదపడుతున్న విద్యార్థినిలను పాఠశాలలో ఏఎన్ఎం లేకపోవడంతో ఒక టీచర్ సాయంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. ఈమేరకు డాక్టర్ మమత విద్యార్థులను పరిశీలించి చికిత్స నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా విద్యార్థినీలు మాట్లాడుతూ తమకు రెండు రోజులుగా కడుపులో నొప్పి, జ్వరం, విరోచనాలతో బాధపడుతున్నామని తగ్గకపోవడంతో ఆసుపత్రికి వచ్చినట్లు తెలిపారు. డాక్టర్ మమత మాట్లాడుతూ పాఠశాలకు చెందిన సుమారు 15మంది విద్యార్థినీలు జ్వరం, విరోచనాలకు గుర్తైనట్లు నీళ్లు, ఆహారం వల్ల అస్వస్థతకు గురైనట్లు పేర్కొన్నారు. పిల్లలకు సరైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకుంటు న్నామని ఆమె తెలిపారు. కనీసం రెండు రోజులుగా అస్వస్థత గురవుతుంటే పాఠశాలకు చెందిన ప్రిన్సిపల్ పట్టించుకోవడం లేదని తమ తల్లిదండ్రులకు సమాచారం కూడా ఇవ్వలేదని విద్యార్థినీలు వాపోయారు. ఇప్పటికైనా ప్రిన్సిపల్ నిర్లక్ష్య దోరణి వీడి పిల్లలకు నాణ్యమైన భోజనంతో పాటు మినరల్ వాటర్‌ను అందించాలని గురుకుల పాఠశాల తల్లిదండ్రుల కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. పేద గిరిజన విద్యార్థినిల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలన్నారు.

## ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

తిరుమలగిరి జూలై 24 మనం న్యూస్ : మండల పరిధిలోని తెలంగాణ చౌరస్తాలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలక, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను ఘనంగా సోమవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, మార్కెట్ చైర్ పర్సన్ కొమ్మినేని స్రవంతి, పిఎసిఎస్ చైర్మన్ పాలెం చంద్రశేఖర్, బత్తుల శ్రీను, లక్ష్మయ్య, రాంబాబు, యాకూబ్, కౌన్సిలర్‌లు, కో ఆప్షన్ మెంబర్లు, మార్కెట్ డైరెక్టర్‌లు, తదితరులు పాల్గొన్నారు.



## క్రిష్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన



తిమ్మాపూర్, జూలై 24 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలో గల చర్చ్ ఆవరణలో సోమవారం నాలుగు లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన కమ్యూనిటీ హాల్‌కు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను చర్చి కమిటీ నిర్వాహకులు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల రమేష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, సర్పంచ్ జక్కని శ్రీవాణి-రవీందర్, ఆత్మ కమిటీ చైర్మన్ పాశం అశోక్ రెడ్డి, చర్చ్ పాస్టరేట్ చైర్మన్ రేవా రెడ్డి, మల్ల ప్రసాద్, చర్చ్ సెక్రటరీ పరం జ్యోతి కుమార్, ట్రెజరర్ లాజరస్, స్టీవార్డ్ బెనహర్ తో పాటు కమిటీ మెంబర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రైస్తవులు, తదిత రులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

- మొక్కలు నాటిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు



మెట్ పల్లి, జూలై 24 (మనం న్యూస్) : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం తెలంగాణ ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలకు పంచారు. మొక్కలు నాటారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలకు అభివృద్ధి పథకాలు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడు తుందని అన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో అత్యధిక పింఛన్లు మం జూరు అయ్యాయని అలాగే వికలాంగుల పింఛన్ మరో వెయ్యి పెంచడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ మారు సాయిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు , టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కో ఆప్షన్ సభ్యుడు మార్గం గంగాదర్, మండల సర్పంచులు, ఉపసర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



రామకృష్ణాపూర్, జూలై 24, (మనం న్యూస్): రామకృష్ణాపూర్ బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థి నులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, నాయకులు, కో-సభ్యులు పాల్గొన్నారు.

### ఆర్కే 1ఏ గని పై..

ఆర్కే 1ఏ గనిపై కల్వకుంట్ల తారకరామారావు పుట్టినరోజు వేడుకలను టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ బండారి బిక్షపతి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్, నెల్లి సదయ్య, సాయి తేజ, శనిగరం రమేష్, ఈరగోని సదయ్య, చెవుల శ్రీనివాస్, కొల్లే కొమురవెల్లి, కంటే శ్రీనివాస్, పార్ల సంపత్, ధైనేని రాజం, మందుగుల విజయ్, కళ్ళేపెల్లి సాగర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

### సివిల్ డిపార్ట్‌మెంట్ కార్యాలయంలో...

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటి శాఖ మంత్రి కేటిఆర్ జన్మదిన వేడుకలను ఆర్కెపి సివిల్ డిపార్ట్‌మెంట్ కార్యాలయంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నీలం శ్రీనివాస్ గౌడ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎస్ఐ అశోక్



రామకృష్ణాపూర్, జూలై 24, (మనం న్యూస్): పట్టణ ప్రజలు ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రామకృష్ణాపూర్ ఎస్ఐ అశోక్ సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. సైబర్ నేరగాళ్లు ఆన్‌లైన్ ద్వారా కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారన్నారు. కావున పట్టణ ప్రజలు, వ్యాపారులు,యువత అప్రమత్తంగా ఉండి అలాంటి అబద్ధపు మెసేజ్ లను నమ్మి మోసపోకూడదని తెలిపారు.

# లబ్ధిదారుల యూనిట్లను వెంటనే గ్రౌండింగ్ చేయాలి

- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

జగిత్యాల, జులై 24 (మనం న్యూస్)ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన యూనిట్లను త్వరిత గతిన గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు. సోమవారం రోజున సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను దళిత బంధు, ఎస్సీ, బి.సి., మైనారిటీ పథకాలకు సంబంధించిన లబ్దిదారుల యూనిట్లను వెంటనే గ్రౌండింగ్ చేయాలని అన్నారు. రెండవ విడత గొర్రెల యూనిట్లను గ్రౌండింగ్ చేసి, అవసరమైన నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ద్వారా లక్ష రూపాయల యూనిట్లను గ్రౌండింగ్ చేయలని అన్నారు. ఇటీవల మైనారిటీలకు ముఖ్యమంత్రి ప్రకటించిన లక్ష రూపాయల యూనిట్ కు ప్రభుత్వం త్వరలో విధి విధానాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. దళిత బంధు కింద నియోజకవర్గానికి 1100 చొప్పున లబ్దిదారుల ఎంపిక ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపిక చేయాలని సూచించారు. అవసరమైన భూముల కేటాయింపుపై ఆర్డీఒలు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుత వర్షాకాలం సీజన్‌లో వ్యాధులు ప్రబలకుండా పంచాయతి, మున్సిపల్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండి పారిశుధ్య కార్యక్రమాలు, నీటి నిల్వలు లేకుండా సరిచేయాలని అన్నారు. ఫాగింగ్, రసాయనాల పిచికారి నిరంతరం కొనసాగించాలని అన్నారు. పాఠశా లలు, కళాశాలల్లో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, భోజనానికి ముందు చేతులు శుభ్రపరుచునే పద్ధతిని ఆయా విద్యాసంస్థల అధికారులు, యాజమాన్యం వివరించాలని అన్నారు. హరిత హారం కార్యక్రమంలో భాగంగా జిల్లా అధి కారులకు కేటాయించిన లక్ష్యాలలో మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. జిల్లాలో వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయని, మొక్కలు నాటడానికి సరైన సమయమని అన్నారు. ఇంటింటి మొక్కల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు పంపిణి చేసిన మొక్కల వివరాలను హరిత హరం పోర్టర్‌లో అప్‌లోడ్ చేయాలని అన్నారు. పంచాయతి భవనాల నిర్మాణాలు, సబ్ సెంటర్ భవన నిర్మాణాలను ఆయా ఏజెన్సీలు



త్వరితగతిన పూర్తీ చేయడానికి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. మన ఊరు-మనబడి కార్యక్రమం కింద చేపడుతున్న పనులను వెంటనే పూర్తీ చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర, ఆర్డీఓ లు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి సొంత ఇంటి కళ నెరవేర్చాలి





- సొంతింటి కోసం ఉద్యమిద్దాం
- ప్రతి పేదవాడికి ఇల్లు ఇవ్వాలని బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా
- మాజీ ఎమ్మెల్యే,రాష్ట్ర నాయకులు మృత్యుంజయం

పెద్దపల్లి, జూలై 24, (మనం ప్రతినిధి): ప్రతి పేదవాడికి ఇల్లు ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్థూపం వద్ద మహాధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర నాయకులు కటకం మృత్యుంజయం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఇల్లులేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇస్తానని ఆశ చూపి వంచించాడని ఆరోపించారు. సీఎం కేసీఆర్ పేదల సొంతింటి కలను, ఆశలను, తన అధికార పీఠానికి మెట్లుగా వాడుకున్న స్వార్థపరుడు కేసీఆర్ అని ధ్వజమెత్తాడు. పేదవాడికి స్వంత ఇల్లు ఇక ఒకల...ఆకల కలగానే మిగిపోయిందని, స్వంత ఇల్లు కట్టుకోవాలని అందుకోసం ఆహర్నిశలు, తపనపడుతూ, పగలనకా, రాత్రనక శ్రమిస్తూనే ఉన్నాడని, ఆఆశలు అడియాశలుగానే మిగిలాయని మండిపడ్డారు. రాష్ట్రంలో ఇల్లులేని నిరుపేదలందరికి ఇండ్లు నిర్మించి ఇస్తానని ఆశచూపి డబుల్ బెడ్‌రూం పథకాన్ని ఎన్నికల హామీగా ప్రకటించి, ఒక పద్ధతి ప్రకారం మోసానికి కుట్రకు తెరలేపారని ధ్వజమెత్తారు. మోడల్ హౌస్ నిర్మించి, ఇల్లు నిర్మిస్తామంటూ వ్యాపారం చేసినట్లే, కేసీఆర్ కూడా ఎర్రవల్లి ఇండ్లు చూపించి రాష్ట్రంలో ఓట్ల వ్యాపారం సాగిస్తున్నారని ఎద్దెవాచేశారు. రూ.20వేల కోట్లతో మూడు లక్షల పైగా ఇండ్లు నిర్మిస్తున్నామని ప్రకటించారని, ఆఇండ్లు ఏమైయ్యాయని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం 2016లో రాష్ట్రానికి 2.91లక్షల ఇండ్లు కేటాయించి, రూ. 1311.49కోట్లు ఇవ్వడమే కాకుండా రూ.8624.76కోట్ల రుణాన్ని కూడా సమకూర్చిందన్నారు. అయినా ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం 20వేల ఇండ్లుకూడా లబ్దిదారులకు ఇవ్వలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులివ్వకపోవడంతో పలు చోట్ల ఇండ్ల నిర్మాణం స్తంభించిపోయిందని, లక్ష రూపాయలు ముట్టచెప్పిన వారికే ఇండ్లు ఇస్తున్నారని మండిపడ్డారు. స్వయంగా టీఆర్ఎస్ నాయకులే ఫ్లెక్సీట్లు పెట్టి మరి ఆరోపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల కోసం ఇంటి జాగా ఉన్నవారికి రూ.5లక్షలు ఇస్తానని మాట మార్చి ఆర్థిక సహాయాన్ని రూ.3లక్షలకు పరిమితం చేస్తూ, గృహలక్ష్మి పేరుతో కొత్త పథకాన్ని ప్రకటించి మరో దగాకు శ్రీకారం చుట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వంగా మారిన కేసీఆర్ పై యుద్దానికి సిద్ధమవుదామని పిలుపు నిచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వకుండా వెన్నుపోటు పొడిచిన కల్వకుంట్ల కుటుంబ పాలనకు చమరగీతం పాడేందుకు కమలం జెండా ఎత్తి పోరుబాటకు సిద్ధం కావాలని అన్నారు. పేదలను నట్టెన ముంచిన కేసీఆర్‌కు సరైన సమాధానం చెప్పాల్సిన సమయం అసన్నమైందని, ఇంకెంతకాలం మోసపోదామని అన్నారు. 60ఏళ్ల కాంగ్రెస్, పదేళ్ల కేసీఆర్ పాలనలో మనం మోసపోతునే ఉన్నామని, ఈ అవినీతి కుటుంబ పార్టీల భరతం పట్టేందుకు బీజేపీ జెండా ఎత్తుదాం..రండీ..సొంతింటి కోసం కదిలిరండీ.. ఇండ్లు ఇచ్చేవరకు నడుంబిగించి ఉద్యమిద్దాం.. అందరం సొంతింటి కళ నెరవెర్చుకుందామంటు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్,శిలారపు పర్వతాలు, వడ్డెపల్లి రాంచంద్రం, గొట్టిముక్కుల సురేష్‌రెడ్డి, మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు సోమారపు లావణ్య, పార్లమెంట్ కన్వీనర్ మల్లికార్జున్, జిల్లా ఇంచార్జీ రావుల రామనాథ్, దాడి సంతోష్, తంగెడ రాజేశ్వర్‌రావు,పోల్సాని సంపత్‌రావు, పిడుగు కృష్ణ, నాంపల్లి రమేష్, మహంత కృష్ణ, మేకల శ్రీనివాస్, కూకట్ల నాగరాజు, శ్రీనివాస్, కోదాడ రామన్‌రావు, సంపత్, రాజన్న, ఒజ్జే తిరుపతి, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉషణ, బూడిద తిరుపతి, అన్వేష్, శివ, రాహుల్, రాకేష్, ముంజ రాజేంద్రప్రసాద్, సాయిచరణ్, అంజి, జయశంకర్, అధిక సంఖ్యలో లబ్దిదారులు, నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఆత్మీయ బంధువు మంత్రి కేటీఆర్

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, జూలై 24, (మనం న్యూస్): పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా అభయ హస్తం అందిస్తూ వారి కళ్లల్లో ఆనందాన్ని నింపుతున్న మనసున్న మారాజు రాష్ట్ర ఐటీ పరిశ్రమలు,పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే చందర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంతో పాటు పెషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఐటి రంగాన్ని అగ్రగామిగా నిలిపెందుకు మంత్రి కేటీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఐటీ రంగాన్ని అభివృద్ధి పరిచి దేశ విదేశాల నుండి ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో స్థాపించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాల కేటీఆర్ కల్పిస్తున్నారన్నారు. కేటిఆర్ జన్మదినం సందర్భంగా సేవ కార్యక్రమాలు చేపడుతూ పేదల కళ్లల్లో అనందం నింపుతున్నమన్నారు. గిఫ్ట్ ఏ స్మేల్ లో భాగంగా అంతర్గాం మండలం గోలివాడ గ్రామానికి చెందిన నిరుపేద ఒంటరి మహిళ రాజమ్మ,గోదావరిఖని 28 వ డివిజన్ కు చెందిన సలీంకు నూతనంగా ఇళ్ల నిర్మాణం చేసి వారికి అందించి వారి ముఖంలో అనందం నింపామ న్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు,కార్పోరేటర్లు దొంత శ్రీనివాస్,పాముకుంట్ల భాస్కర్,బాల రాజ్ కుమార్,అయుత శివకుమార్,జనగామ కవిత సరోజిని,ఫ్యాక్స్ చైర్మన్



మామిడాల ప్రభాకర్,వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి,కో ఆప్షన్ సభ్యులు చెరుకు బుచ్చిరెడ్డి, వంగ శ్రీనివాస్, రఫీ,బిఆర్ఎస్ నాయకులు తానిపర్తి గోపాలరావు, గంగ శ్రీనివాస్, కాల్వ శ్రీనివాస్, నారాయణదాసు మారుతి, చెలకలపల్లి శ్రీనివాస్, జెవి.రాజు, పర్లపల్లి రవి,మేడి సదయ్య, తోకల రమేష్, బెంధే నాగాబూషణం, ఇరుగురాళ్ల శ్రావన్,మేకల అబ్బాస్, దొమ్మేటి వాసు, మండ రమేష్, మేకల సమ్మయ్య, మెహిద్ సన్నీ,బోయిని రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖనిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

గోదావరిఖని, జూలె 24, (మనం న్యూస్): రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ జన్మదిన వేడుకలను గోదావరిఖనిలో ఘనంగా నిర్వహించారు. సోమవారం గోదావరిఖని లక్ష్మీ నగర్ లోని వీరాంజనేయ హమాలి సంఘం కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య ఆధ్వర్యంలో మిరియాల రాజిరెడ్డి, కందుల సంధ్యారాణి, కొంకటి లక్ష్మీనారాయణ, బయ్యపు మనోహర్ రెడ్డి పాల్గొని కార్మికుల మధ్య కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు కేటీఆర్ ఐటీ రంగంలో భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలబెట్టారని అన్నారు. యువతరాన్ని ఆదుకోవడం కోసం, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం కోసం 24 గంటలు కష్టపడుతూ దేశ విదేశాలు తిరుగి కొత్త పరిశ్రమలు తీసుకువచ్చారని పేర్కొన్నారు. యువత కోసం కొత్త తరహా పరిశ్రమలు, ఐటీ రంగాన్ని మెరుగుపరుస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్ము కుమారస్వామి, వడ్డేపల్లి మహేందర్, పున్నం కిషన్, తన్నూర్ శ్రీనివాస్, మల్లెత్తుల లక్ష్మణ్, బలిగే రమేష్, ముష్కె రవి, పులిగోరు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.




## శంకరపట్నంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



శంకరపట్నం, జూలై 24, (మనం న్యూస్): శంకరపట్నం మండలం అంబెడ్కర్ కూడలి వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మహిపాల్ ఆధ్వర్యంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ లింగం పల్లి శ్రీనివాస్ రెడ్డి,హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చౌడమల్ల వీరస్వామి కన్నాపూర్ గ్రామ సర్పంచ్ కాటం వెంకటరమణారెడ్డి వివిధ గ్రామాల సర్పంచ్ లు ఎంపీటీసీ లు సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి, జూలై 24, (మనం ప్రతినిధి): ప్రజావాణి దరఖాస్తులను అధికారులు మూడు రోజులలో పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు సి.హెచ్ ప్రియాంక, శ్యాంప్రసాద్‌లాల్‌లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్ష ణ్ణంగా పరిశీలించి సమస్యలను మూడు రోజులలో పరిష్కరించాలని, ఒకసారి ప్రజావాణికి వచ్చిన దరఖాస్తుదారులు మరోసారి రాకుండా చర్యలు తీసుకో వాలని కలెక్టర్ ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యా లయంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించాలని, ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్, టీకప్, మిగిలిన ప్లాస్టిక్ సంబంధిత వస్తువులను అధికారులు వాడరాదని కలెక్టర్ ఆదేశించారు.

## ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



సిరిసిల్ల, జూలై 24, (మనం న్యూస్): ఐటి శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా సోమవారం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా జడ్పి క్యాంపు కార్యాలయం ఆవరణలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డిపూల మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో శివంగళపల్లె సర్పంచ్ సురేష్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన తిరుపతి



రామడుగు, జూలై 24, (మనం న్యూస్): రామడుగు మండల నూతన ఎస్ఐగా తోట తిరుపతి సోమవారం బాధ్య తలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్సైగా బాధ్యతు నిర్వహించిన అంజ య్యకు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి వచ్చి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తిరుపతికి పోలీసు సిబ్బంది పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ కె.శశాంక

మహబూబాబాద్, జూలై 24, (మనం ప్రతినిధి): గ్రీవెన్స్ లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధికారులు త్వరగా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె.శశాంక అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్‌తో కలిసి ప్రజల నుండి దర ఖాసు ్తలు స్వీకరించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బయ్యారం మండలం బాలాజీ పేటకు చెందిన గ్రామస్తులు తునికాకు సేకరణ చేసి జీవోనోపాది చేసుకుంటున్న మాకు 2016 నుండి రావాల్సిన బోనస్ బకాయిలు ప్రభుత్వం ఈ సంవత్సరం విడుదల చేయగా ప్రజాప్రతి నిధులు, ఇతర వ్యక్తులు అన్యాయంగా వారికి చెందిన, అసలు తునికాకు సేకరణ చేయని వారు పేరుపై ఖాతాలు తెరిపించి డబ్బులను తీసు కుంటున్నారని అన్నారు. తమ తునికాకు సేకరణ బోనస్ డబ్బులను కాజేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయా లని కోరారు. మహబూబాబాద్ పట్టణానికి చెందిన ఎం.డి ఇంతియాజ్ తన భార్య అనారోగ్య సమస్యల వల్ల వరంగల్ జిల్లా లో ఉంటున్నామని తమ కూతురు పట్టణంలోని కేంద్రీయ విద్యాలయంలో అప్పటి కలెక్టర్ గారి కోటాలో అడ్మిషన్ పొంది చదువుచుండెనని ఇపుడు వరంగల్ కేంద్రీ య విద్యాలయంలో ట్రాన్స్ఫర్ అడ్మిషన్ తీసుకొనుటకు జన్మ ధ్రువీకరణ పత్రంలో వయస్సు తక్కువగా ఉన్నదని తెలిపినందున సరిచేసి ఇప్పించ గలరని కోరారు. గార్ల మండలం పెద్దకిష్టాపురానికి చెందిన గాజుల ప్రీతి తమది కులాంతర వివాహమని పుట్టింటి వారి నుండి ఎటు వంటి ఆధారం లేదని అనారోగ్య సమస్యలతో భాధప డుతున్నామని కూలీ పనిచేసుకుని జీవిస్తున్నామని ఎస్.సి.ఎస్.ఎస్టీ లోను ఇప్పించి మమ్మల్ని ఆదుకో వాలని కోరారు. మరిపెడ మండలం బాల్ని ధర్మారం గ్రామానికి చెందిన బొజ్జ సుమలత తను ఎస్.సి కులా నికి చెందినానని కూలిపని చేసు కుంటూ ఇద్దరు పిల్లల్ని చూసు కుంటు న్నానని ఆర్థికంగా చాలా ఇబ్బందిగా ఉందని మరిపెడ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ హాస్టల్ నందు కాంట్రాక్టు ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని కోరారు. జిల్లా కలెక్టరేట్‌కు వివిధ పనులపై కార్యాలయాలకు వచ్చే ప్రజలకు వెతుకుటకు ఇబ్బంది కలుగకుండా సంబంధిత శాఖల చిరునామాను తెలియజేసే సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని గాంధీ పురానికి



చెందిన వారు కోరారు. నిర్వహించిన ప్రజావాణిలో వచ్చిన 192 దర ఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు సత్వర పరిష్కార చర్యలకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ గ్రీవెన్స్‌లో జెడ్పి సి.ఈ.ఓ రమాదేవి, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా సర్వసభ్య సమావేశం

- మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య



తొర్రూర్, జూలై 24 (మనం న్యూస్): ప్రశాంతంగా సర్వసభ్య సమావేశం జరిగిందని మున్సిపల్ చైర్మన్ మంగలపల్లి రామ చంద్ర య్య అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి. కమిషనర్ పి. సరస్వతి ఆధ్వర్యంలో పాలకవర్గ సమా వేశం నిర్వహించారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 18 అంశా లపై సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు. గత సమావేశంలోని అంశములను చదివి సభ్యులకు వినిపించడం జరిగిందని బ్లీచింగ్ పౌడర్ నల్లాల భాయ్ నుండి వాటర్ ట్యాంక్ వరకు 50 లక్షల వాటర్ పైప్లైన్ నిర్మాణానికి కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం జరిగిందన్నారు ఫాగింగ్ మిషన్ కొనుగోలు కట్ట మరమ్మతుకు లక్ష రూపాయలు సిమెంట్ పైపులు కొనుగోలు.మైనర్ రిపేర్లకు ప్రతి వార్డులో 50,000 ఖర్చు చేయుట నర్సరీలకు ఫార్మేషన్ రోడ్డు నిర్మాణం నకు 10 లక్షలు పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిం దన్నారు అధ్యక్షుల వారి అనుమతితో కౌన్సిలర్లు ఇచ్చిన సూచన మేరకు ఇంకా అదనంగా పది అంశాల మీద ఏకగ్రీవంగా తీర్మానం జరిగిందన్నారు. అనంతరం మున్సిపల్ శాఖ మాత్యులు కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్లు భూసాని రాము, తునమ్ రోజా,సంగీత రవి, పేర్ల యమునా జంప,సునీత జై సింగ్,నర్కుటీ గజానంద్, చగిలేలా అలివేలు నాగరాజు, దొంగరి రేవతి శంకర్,కర్నే నాగజ్యోతి నాగరాజు, గుగులోత్ శంకర్,కొలుపుల శంకర్,బిజ్జాల అనిల్ మాధవి, కో ఆప్షన్లు గుండాల ఏకాంత, నరసయ్య,జలీల్, కుర్ర కవిత శ్రీనివాస్, జలగం శ్రీనివాస్,వార్డ్ ఆఫీసర్లు,పుర పాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలి

- కలెక్టర్ శశాంక



మహబూబాబాద్, జూలై 24 (మనం ప్రతినిధి): ప్రతి ఒక్క రూ తమ బాధ్యతగా భావించి మొక్కలను నాటి పరి రక్షించు కోవాలని జిల్లా కలెక్టర్ శశాంక జిల్లా ప్రజలను కోరారు. సోమ వారం నాడు హరితహారం 9వ విడతలో భాగంగా సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయ ఆవరణలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి సూర్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శశాంక మొక్కను నాటారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి రమాదేవి మహబూబాబాద్ మున్సి పాలిటీ కమిషనర్ ప్రసన్న రాణి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి వెంకట రమణ జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు మున్సిపల్ డి ఈ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలివ్వాలి

- ప్రస్తుత ధరలకు అనుగుణంగా చట్టాన్ని సవరించాలి
- రోజు కూలీ రూ.600 ఇవ్వాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న



మరిపెడ, జూలై 24(మనం న్యూస్): వ్యవసాయ రంగంలో పని చేస్తున్న వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపా ధ్యక్షులు బాణాల రాజన్న డిమాండ్ చేశారు. సోమవారం మరి పెడ మండల కేంద్రంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 1948 కనిస వేతన చట్టప్రకారం ప్రతి రెండు సంవత్సరాలు ఓసారి పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతన చట్టాన్ని సవరించి అమలు చేయా లన్నారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి 9ఏళ్లు గడుస్తున్నా నేటికీ చట్టాన్ని సవరించలేదన్నారు. మండలంలో వ్యవసాయ కార్మికులకు రోజు కూలి 250 రూపాయల నుంచి 300 వరకు ఇస్తున్నారని అయినా లేబర్ అధికారులు రెవెన్యూ అధికారులు కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయడం లేదన్నారు. ఇప్పటి కైనా అధికారులు కదిలి చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు వెంకటమ్మ, రాములమ్మ, లక్ష్మి, మణమ్మ, ధనలక్ష్మి పాల్గొన్నారు.

## కార్గిల్ దివస్ విజయవంతం చేయాలి

- కార్గిల్ సైనిక స్మారక సంఘం తెలంగాణ చైర్మెన్ గాదె రాంబాబు



మరిపెడ, జూలై 24(మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని కార్గిల్ సెంటర్ వద్ద ఈ నెల 26తేదీన నిర్వహించనున్న కార్గిల్ విజయ్ దివస్ కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని కార్గిల్ సైనిక స్మారక సం ఘం తెలంగాణ రాష్ట్ర చైర్మెన్ గాదె రాంబాబు పిలుపుని చ్చారు. సోమవారం ఆయన మునిసిపల్ కేంద్రంలోని కార్గిల్ సెంటర్ వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎందరో సైనికులు కార్గిల్ యుద్ధంలో దేశం కోసం పోరాటం చేశారని, ఆ పోర టంలో అసువులు బాసిని అమరుల త్యాగాల త్యాగాలకు గురు ్తగా ప్రతి ఏడు కార్గిల్ విజయ్ దివస్ జరుపుకుంటున్నామ న్నారు. అట్టి కార్యక్రమాన్ని అందరు కలిసి విజయవంత చేయా లన్నారు. ఈ సమావేశంలో కార్గిల్ సొసైటీ సభ్యులు భూక్య గోపీ కృష్ణ, బాల్నూరి శ్రీనివాస్ రెడ్డి, కే గంగధర్, సుధాకర్ నాయక్, భూక్య శ్రీనివాస్, బానోత్ రాములు, జగన్నాయక్, హుస్సేన్ నాయక్, గడ్డం శివ, తప్పెట్ల రాములు, పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు





- రక్తదాన శిబిరం ప్రారంభించిన మంత్రి సత్యవతి రాథోడ్
- సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం
- జిల్లా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ
- స్మాల్ ఏ గిఫ్ట్ గా మత్తు పరికరం బహుమతి
- పాల్గొన్న గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ , ఎమ్మెల్యే బానోత్ శంకర నాయక్

మహబూబాబాద్, జూలై 24, (మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఐటి పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామా రావు జన్మదిన వేడుకలు ఆదివారం మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్, రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి సత్యవతి రాథోడ్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. మహ బూబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సతీమణి సీతామహాలక్ష్మి రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్ కుమారుడు రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు. అనంతరం తహసిల్దార్ కార్యాల యం ముందు ముస్లింల ఆధ్వర్యంలో ముస్లిం బందు హర్షిస్తూ ముస్లిం సోదరులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యవతి ఎమ్మెల్యే శంకర్ నాయకులు పాల్గొని మాట్లాడారు . తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా సీఎం కేసీఆర్ సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. ఐటి శాఖ మంత్రి కేటీఆర్ 47 వ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం చేసి స్మాల్ ఏ గిఫ్ట్ లో భాగంగా 2 లక్షల రూపాయల విలువ గల మత్తు పరికరాలను ప్రధాన ఆసుపత్రికి బహుమతిగా ఇచ్చారు.రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. తెలంగాణ ప్రజలకు దళిత బంధు బీసీ బంధు మైనార్టీల బంధు క్రిస్టియన్లకు బంధు లాంటి పథకాలు పెట్టి ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించే విధంగా ప్రభుత్వం నడిపిస్తున్నారని అన్నారు. 9 సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్రానికి అనేక సంక్షేమ పథకాలు అందించిన సీఎం కేసీఆర్ మరో మారు సీఎం గా గెలిపించుకునే బాధ్యత మనపై ఉందన్నారు. ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని అన్నారు. ఐటీ రంగంలో ప్రపంచమంతా పెట్టుబడుల కొరకు తెలంగాణకు వస్తున్నారని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ ఆంగోత్ బిందు, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ వా చైర్మన్ ఎండి ఫరీద్ టిఆర్ఎస్ నాయకులు మార్నేని వెంకన్న టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గోగుల రాజు మార్నేని రఘు వార్డు కౌన్సిలర్లు టిఆర్ఎస్ నాయకులు ముస్లిం పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



గార్ల, జూలై 24, (మనం న్యూస్): బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ ఆద్వర్యంలో మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలను గార్లలో బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. సోమవారంనాడు స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కెటిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని గంగావత్ లక్ష్మణ్ నాయక్ కేక్ ను కట్ చేసి కార్యకర్తలను స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి ఖదీర్ బాబా, మండల ప్రధాన కార్యదర్శి లింగాల ఉమేష్,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఇస్లావత్ రావుజీ, ఎండి షఫీ, మీగడ శ్రీని వాస్, రెడ్డిమల్ల ఉమేష్, ఎండి అహ్మద్, అలవాల శ్రీనివాస్, గంధసిరి వీరన్న, పాష, మునగాల నాగభూషణం, బోడ దేవేందర్, శివాజీ, చిలక లక్ష్మీనారాయణ, బండారి వెంకట్, గుణగండ్ల పెద్దబాబు, ప్రజా ప్రతినిధులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలి

- జిల్లా కలెక్టర్ కె.శశాంక

మహబూబాబాద్, జూలై 24 (మనం ప్రతినిధి): కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో సోమవారంనాడు కలెక్టర్ శశాంక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు మీకు కేటాయించిన హాస్టల్స్ నిర్వహించాలని సమస్యలు ఉన్న చోట పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, కేటాయించిన మండ లాలను తనిఖీ చేయాలి, డిపిఓ మునిసిపల్ సిబ్బంది సానిటేషన్ పై దృష్టి పెట్టాలని. డిహెచ్ఎస్ఓ, సిపిఓ కలెక్టరేట్‌లో సైనేజ్, ఆర్‌టిఓ బోర్డు లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలనున్నారు. డివిహెచ్ఓ హరిత హారానికి సంబంధించిన ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఐడిఓసిలో పరిశుభ్రతపై ఉద్యోగులు ప్రాధాన్యత ఇచ్చి శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని డిఆర్‌డిఓని ఆదేశించారు. ఈ



కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ మతోన్మాద మారణకాండ అత్యంత దారుణం

- సీపీఐ, సీపీఎం డిమాండ్



తొర్రూరు, జూలై 24, (మనం న్యూస్): మణిపూర్ మతోన్మాద మారణకాండ అత్యంత దారుణమని, అక్కడ అధికారంలో ప్రభు త్వాన్ని వెంటనే రద్దు చేయాలని సిపిఐ, సిపిఎం పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం తొర్రూర్ మండలంలో గాంధీ సెంటర్లో సిపిఐ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మణిపూర్ లో జరుగు తున్న మతోన్మాద హింసకాండకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం, రాస్తారోకో నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్ లు హాజరై మాట్లాడుతూ మణిపూర్ లో మూడు నెలలుగా భయానక మారణ హోమం జరుగుతున్న ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, దేశ ప్రధాని మోడీ ఈ విషయంపై మాట్లాడక పోవడం దారుణం అన్నారు. ఈ ఘటనను సుమోటోగా తీసుకుంటా మని సుప్రీంకోర్టు తీవ్రంగా వాక్యానించ డంతో ప్రధాని ముసలి కన్నీరు కారుస్తూ నేరస్తులను కఠినంగా శిక్షిస్తామని ప్రకటనలకే పరిమి తమవుతున్నాయి తప్ప చర్యలు మాత్రం శూన్యమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసి మహిళా గా ఉన్న రాష్ట్రపతి కూడా ఏమాత్రం స్పందించకపోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ మతోన్మాద పాసిస్టు విధానాలను వ్యతిరేకంగా ప్రజల ందరూ ముక్తకంఠంతో వ్యతిరేకిం చాలన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కలగజేసుకొని అక్కడ ఉన్న ప్రభుత్వాన్ని రద్దుచేసి, దానికి కారకులైన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం డి యాకూబ్, సిపిఐ నాయకులు బంధు మహేందర్, గణపురం లక్ష్మణ్, జమ్మల శ్రీను, దొనక దర్గయ్య, మంగళపల్లి మల్లయ్య, ప్రభాకర్, కోటగిరి కాంతం, నారాయణ, ఎర్ర వెంకన్న, మహిళా సంఘం (ఐద్వా) నాయకురాలు బొల్లం మమత, అఫ్జల్ బీ, భారతమ్మ, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

- బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా

మహబూబాబాద్, జూలై 24 (మనం న్యూస్): అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టివ్వాలని బిజెపి రాష్ట్ర నాయకులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ముందు బిజెపి కేంద్రమంత్రి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపుమేరకు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ రెడ్డి మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పథకాల పేరుతో పేద ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి అమలు విషయానికి వస్తే సరికి వదిలించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల పేరుతో దళితులను బీసీలను తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ పబ్బం కడుపుతున్నారని అన్నారు 9 ఏళ్ల పరిపాలనలో అనేక పథకాలు తీసుకొచ్చి మధ్యలోనే వదిలేసి మరో కొత్త పథకం తీసుకొస్తున్నారని అన్నారు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటా యించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేయకపోవడం విచారకర మన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కలిపి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉండగా కేంద్రం నుంచి నిధులు రావట్లేదని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని గద్దె దించడం ఖాయమని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా



ధర్మాలు నిర్వహించి సీఎం కేసీఆర్ అబద్దాలను బట్టబయలు చేయడమే బిజెపి పార్టీ కర్తవ్యం అని అన్నారు పేదలను మోసం చేస్తే బిజెపి నాయకులు ఊరుకోరని పేదలకు అన్ని విషయాలు చెప్పి అర్థం చేయించి తీరుతామన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి పేదవాడికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లేదా స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయల నగదు ఇచ్చి ఇల్లు కట్టించేందుకు కృషి చేస్తామ న్నారు. ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అబద్ధాలను గమనించి రాబోయే ఎన్నికల్లో బిజెపికి అధికారం ఇవ్వాలని కోరారు ఈ కార్యక్ర మంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రరావు , గిరిజన మోర్చా అధ్య క్షులు హుస్సేన్ నాయక్ మండల అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీడీవో జన్మదిన వేడుకలు

మరిపెడ, జూలై 24(మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల ఎంపీడీవో కేలోత్ ధన్సింగ్ జన్మదిన వేడుకలు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశమందిరంలో ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు ఆధ్వర్యంలో మండల కార్యదర్శులు, ఎంపీడీవో కార్యా లయ సిబ్బంది సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవోతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శేషైనం, ఏపీవో



మంగమ్మ, ఇన్చార్జి ఎంపిఓ రామకృష్ణ, మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫైలేరియా వ్యాధి నివారణకు కృషి

- వైద్యాధికారులకు, సూపర్‌వైజర్లకు శిక్షణ




ఖమ్మం, జూలై 24 (మనం బ్యూరో) : టీ.టీ.డీ.సి. మీటింగ్ హాల్ నందు ఫైలేరియా వ్యాధి నివారణ కోసం మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమంపై వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో గల వైద్యాధి కారులకు, సూపర్వైజర్లకు శిక్షణా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.మాలతి హాజరై మాట్లాడుతూ జిల్లాలో బోదకాలు వ్యాధిని నిర్మూలించి ఫ్రీ ఫైలేరియా జిల్లాగా చేసేందుకు ప్రతి ఒక్కరూ ఈ మాత్రలు మింగించేవిదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీని కోసం పగడ్బంది ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని చెప్పారు, జోనల్ మలేరియా అధికారి డాక్టర్ సునీల్ కుమార్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి మాట్లాడుతూ ఫైలేరియా వ్యాధి సోకే మార్గాలు, వ్యాది నిర్మూలన కార్యక్రమం ఎలా అమలు చేసే విధానాన్ని వివరించారు. అలాగే ఆగస్టు నెలలో జరిగే కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని చెప్పారు. అనంతరం వరల్ హెల్త్ ఆర్గనైజేషన్ కన్సల్టెంట్ డాక్టర్ శిరీష, అడిషనల్ డెరైక్టర్ నాగయ్యలు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమం గురించి 2సం పై బడిన వారందరికీ మాత్రలు మింగించి వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సైదులు, డాక్టర్ ప్రమీల, డాక్టర్ లక్ష్మీనారాయణ, సీనియర్ ఎంటమలజిస్ట్ వెంకటేశ్వరరావు, డెమో సాంబశివ రెడ్డి, వైద్యాధికారులు, సూపరవైజర్ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్‌బిఐటి చైర్మన్ కృష్ణ చేతుల మీదుగా ఎలక్ట్రికల్ పవర్ సిస్టం పుస్తకావిష్కరణ



ఖమ్మం, జూలై 24 (మనం న్యూస్) : ప్రముఖ కవయిత్రి డాక్టర్ మిరియాల కిరణ్ జ్యోతీ రచించిన ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపయోగపడే టెక్స్ట్ బుక్‌ఆన్ ఎలక్ట్రికల్ పవర్ సిస్టం అనే పుస్తకాన్ని ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో సోమవారం జరిగిన ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన ఎస్.బి. ఐ.టి, ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్‌లో ఎలక్ట్రికల్ పవర్ సిస్టం విభాగంలో చదివే విద్యార్థులకు ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఎలక్ట్రికల్ పవర్ సిస్టం సబ్జెక్ట్ను సులువుగా అర్ధం చేసుకోవడంలో ఈ పుస్తకం ఒక మార్గదర్శిగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. పుస్తక రచయిత్రి కిరణ్ జ్యోతి మాట్లాడుతూ ఈ పుస్తకాన్ని రాయడానికి నన్ను పెద్దలు ఎంతగానో ప్రోత్సహించి ముందుకు నడిపించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చినటువంటి గుండాల కృష్ణ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.అనంతరం పుస్తక రచయిత ను అతిథులు గౌరవంగా సత్కరించారు. పుస్తక రచయిత చేసిన ప్రయత్నాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కూరపాటి ప్రదీప్, డాక్టర్ పంచుమర్తి బాలకృష్ణకాంత్,డాక్టర్ చరణ్, డాక్టర్ఎ.వి.వి. శివ ప్రసా ద్, డాక్టర్ పి. కృష్ణమూర్తి, డాక్టర్ శ్రీపాల్ రెడ్డి, డాక్టర్ బి. గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు



ఖమ్మం, జూలై 24 (మనం బ్యూరో) : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర యువనేత కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగాఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా యువజన అధ్యక్షుడు చింత నిప్పు కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించా రు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ, ఖమ్మంజిల్లా బిఆర్ఎస్ పార్టీ అ. ధ్యక్షులు తాతా మధుసూదన్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించిన జిల్లా యువజన అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణ చైతన్యని అభినందించారు. అనంతరం యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు చింత నిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, యూత్ ఐకాన్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా జిల్లా పార్టీ పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ వైద్య సేవలు పొందెందుకు వచ్చిన 500 నిరుపేదలకు రుచికరమైన భోజనం ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చేతుల మీదగా ప్రారంభించి, అన్నదానం చేసినట్లు తెలిపారు. కేటీఆర్ అంటే తెలంగాణ రాష్ట్రంలోనే కాదు యావత్ దేశంలో ఒక బ్రాండ్ అని తెలిపారు. విదేశాల పెట్టుబడులు ఆకర్షిస్తూ తెలంగాణ గడ్డపై విఖ్యాత చెందిన ప్రముఖ కంపెనీలను ఆకర్షించి, పెట్టుబడులను ప్రోత్సహిస్తూ తెలంగాణ యువతకు భారీ ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత యువనేత కేటీఆర్‌దని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు బొమ్మల రామ్మూర్తి, జడ్పిటిసి ప్రసాద్, పార్టీ నాయకులు ముత్యాల వెంకట అప్పారావు, అశ్విన్, చామకూరి రాజు, యువజన విభాగం నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి

- గ్రీవెన్స్‌డే లో వినతులు స్వీకరించిన కలెక్టర్



ఖమ్మం, జూలై 24 (మనం న్యూస్): ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన ''గ్రీవెన్స్ డే'' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అర్జీదారులను నుండి దరఖాస్తును స్వీకరించి తదుపరి చర్య నిమిత్తం ఆయా శాఖల అధికారులకు బదలాయించారు. ఖమ్మం రూరల్ మండలం యం.వెంకటాయపాలెంకు చెందిన కె.నాగేశ్వరరావు తనకు వచ్చే ఆసరా పింఛను ఆగిపోయినదని అట్టి పింఛన్ను పునరుద్దరించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మండలం గోపాలపురం గ్రామంకు చెందిన పుప్పాల పద్మ తన కోడలు పేరు రేషన్ కార్డులో నమోదు చేసి రేషన్ ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం కొండాపురం గ్రామంకు చెందిన బుర్ర భద్రఖాళి తనకు తల్లంపాడు రెవెన్యూలో సర్వేనెం.172/అ3లో తనకు 0.23 కుంటల భూమి ధరణిలో పెండిగ్లో వున్నట్లు చూపిస్తున్నందున అట్టి భూమిని తన పేరుమీద చేయించగలరని సమర్పంచిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఖమ్మం రూరల్ తహాశీల్దారును ఆదేశించారు. కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన ఎస్కె. ఖాసీం గ్రామంలో మజీదుఋఎఋమన్వర్ కమిటీ అధ్యక్షునిగా తాను స్వంత ఖర్చులతో మజీదులో ఇంకుడుగుంట నిర్మించడం జరిగినదని అట్టి బిల్లును త్వరితగతిన ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని ఆదేశించినారు. కారేపల్లి మండలం గాదెపాడు గ్రామంకు చెందిన షేక్ మహబూబ్ సాహెబ్ తనకు కోమట్లగూడెం రెవెన్యూలోని గాదెపాడు గ్రామ పంచాయితీ పరిధిలో సర్వేనెం.170, 169 నెంబర్లో య.1ఋ15 కుంటల వ్యవసాయ భూమి కలదని, సర్వేనెం.173కు సంబంధించిన వ్యక్తి తమను మా భూమిపై విభేదిస్తూ బెదిరింపులకు గురిచేస్తున్నారని, అట్టి భూమిని సర్వేచేసి మాకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి విచారణ చేసి నివేదిక సమర్పించాల్సిందిగా తహాశీల్దారును ఆదేశించారు. చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంకు చెందిన డి.సురేష్ తనకు దళితబందు పథకంలో డి.జె యూనిట్ ఎంపిక చేసుకోవడం జరిగినదని అట్టి డి.జె.యూనిట్తో ఆర్ధికంగా ప్రయోజనం చేకూరిందని డి.జె సిస్టంకు 50 శాతం పోను మిగిలిన పైకంకు సంబంధించి రెండవ యూనిట్కు సంబంధించి ట్రాన్స్పోర్టు నిమిత్తం టాటా ఏ.సి ఎంపిక చేసుకోవడం జరిగిదని అట్టి యూనిట్ను త్వరితగతిన ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్త ఎస్సీకార్పోరేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ను ఆదేశించారు. బోనకల్ మండలం, గ్రామంకు చెందిన బి.త్రివేని తాను ఎంఎస్సీ బి.ఈ.డి పూర్తి చేయడం జరిగిదని తాము చాలా పేదరికంకు చెందిన గిరిజన కుటుంబంకు చెందినానని, తనకు ఏదైన అవుట్ సోర్సింగ్ ప్రాతిపాదికనైన ఉద్యోగం కల్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగుచర్య నిమిత్తం జిల్లా విద్యాశాఖాధికారికి తగు చర్య నిమిత్తం సూచించారు. గ్రీవెన్స్ డేలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష్ అభినవ్, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా రెవెన్యూ అధికారి శిరిష, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేయటం తప్పా

- పొంగులేటిపై ఎంఎల్ఏ సండ్ర తీవ్రస్థాయి వ్యాఖ్యలు
- ప్రజల ఆశీస్సులతో పనిచేశానే తప్ప ఎన్నడూ దొరల వ్యవహరించలేదు
- దళితుల ఎదుగుదలను ఓర్వలేక విమర్శలు చేయడం తగదని హితవు
- ఘనంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కేటీఆర్ చిత్రాలు



సత్తుపల్లి , జూలై 24 (మనం న్యూస్) : రాజకీయ జీవితంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేశామె తప్ప ఎన్నడూ సత్తుపల్లి నియోజకవర్గంలో దొరల వ్యవహరించలేదని, దళితులపై దళితుల ఎదుగుదలపై పొంగులేటికి చిన్న చూపు తగదని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పేర్కొన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీ ఆవరణంలో మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర మాట్లాడారు. సత్తుపల్లి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేశానని, మంత్రి కేటీఆర్‌ను పలుమార్లు వెంటబెట్టుకొని హెలికాప్టర్లో దొరల వ్యవహరించింది మీరు అని పొంగులేటికి హితవు పలికారు. సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరో ప్రకటించకుండా నాలుగు ఆఫీసులతో నలుగురు అభ్యర్థులను రంగంలోదించి ఆ పార్టీలో గ్రూపులను పెంచి పోషిస్తుంది మీరు కాదా, ఈ విషయాన్ని నిన్న సోషల్ మీడియా వేదికగా తాటి వెంకటేశ్వర్లు చేసిన ఆరోపణలు వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఆనాడు టిఆర్ఎస్ పార్టీలో కూడా వర్గాలను పెంచి పోషించింది మీరేనని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పై విమర్శలు చేసే స్థాయి మీది కాదని సూచించారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఎవరో ప్రకటించే దమ్ము ధైర్యం లేకుండా ఉన్నారని అన్నారు. అనంతరం పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్‌కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేటీఆర్ జన్మదిన సందర్భంగా అనంతరం మున్సిపల్ సిబ్బందికి నూతన యూనిఫామ్‌లు అందజేశారు. కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని 47 సంవత్సర సందర్భంగా 47 కేటీఆర్ చిత్రాలను మున్సిపల్ ఆవరణంలో ప్రముఖ చిత్రకారుడు బాలకృష్ణ ఏర్పాటు చేయటంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా చిత్రకారుడు బాలకృష్ణ, ను కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సండ్ర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే .సుజాత, మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మోనార్క్ రఫీ, ప్రధాన కార్యదర్శి మల్లూరు అంకమ్మరాజు, పలువురు వార్డు కౌన్సిలర్లు అద్దంకి అనిల్, చాంద్ బాషా, తడికమల్ల ప్రకాశరావు, కంటి అప్పారావు, వీరపనేని బాబీ రాధిక, నరుకుళ్ళ శ్రీనివాసరావు, యువజన నాయకులు, వల్లభనేని పవన్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌జెండర్లకు గుర్తింపు కార్డులు



ఖమ్మం, జూలై 24 (మనం న్యూస్): ట్రాన్స్జెండర్లకు ప్రభుత్వ పథకాల లబ్ది చేకూర్చుటకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు కార్డులను అందజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసిలోని కలెక్టర్ ఛాంబర్‌లో ట్రాన్స్జెండర్లకు కలెక్టర్ గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ప్రత్యేక విశిష్ట గుర్తింపు కార్డుల కొరకు 49 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. దరఖాస్తుల క్షేత్ర స్థాయి తనిఖీలు చేపట్టి, గుర్తింపు కార్డుల జారికి చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు. ఇప్పటి వరకు 20 దరఖాస్తుల తనిఖీలు పూర్తయి, కార్డుల జారికి చర్యలు తీసుకున్నట్లు, మిగతా దరఖాస్తులు క్షేత్ర తనిఖీలు చేయాల్సివుందన్నారు. ప్రతి దరఖాస్తుదారునికి ప్రత్యేక రిజిస్ట్రేషన్ ఇచ్చి, కార్డుల జారికి చర్యలు చేపట్టామన్నారు. ఈ సందర్భంగా జెడ్పి సిఇఓ వి.వి. అప్పారావు, తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల ఆరోగ్య పట్ల అధికారులు జాగ్రత్తలు పాటించాలి



భద్రాచలం, జులై 24 (మనం న్యూస్):గోదావరి వరదలు, వాతా వరణ పరిస్థితుల దృష్ట్యా సేజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, వి ద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి వరదల వైపు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.సోమవారంనాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో యూనిట్ ఆఫీసర్ల సమక్షంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి,తన పరి ధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఎక్కువ శాతం అర్జీలు పోడు భూముల సమస్యలు, గురుకుల పాఠశాలలో ప్రవేశాలు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి స్వయంఉపాధిపథకాల కొరకు, గిరిజన గ్రామాలలోనీ పంట భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించుటకొరకు, చేపల సొసైటీలు ఏర్పాటు కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవ డానికి ఆర్థిక సహాయం కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక వెసులు బాటు కొరకు, వ్యవసాయానికి సంబంధించి రైతు బంధు రుణాల కొరకు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు దరఖాస్తులు చేసుకున్నారని, అర్హులైన ప్రతి గిరిజనులకు తప్పనిసరిగా సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి( జనరల్) డిడి ట్రైబల్ వెల్ఫేర్,గురుకులం ఆర్‌సిఓ ఇంచార్జ్ డేవిడ్ రాజ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిఎంజిసిసి విజయ్ కుమా ర్, ఏవోభీమ్, ఏడిఏ భాస్కర్, ఎస్.ఓ సురేష్ బాబు, ఉద్యాన వనాధికారి అశోక్ కుమార్, ఏపీవో పవర్ మునీర్ పాషా, ఏసీఎంఓ రమణయ్య, మేనేజర్ ఆదినారాయణ, డిటిఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏటీడీఓ నరసింహా రావు, జేడీఎం హరికృష్ణ,వివిధ శాఖలకు చెందిన పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో సమస్యలను పరిష్కరించాలి : కలెక్టర్



భద్రాద్రి కొత్తగూడెం జూలై 24 (మనం ప్రతినిధి) :ప్రజావాణిలో సమస్యను పరిష్కరించాలని ప్రజలు అందచేసిన పిర్యాదులు పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి పిర్యాదులు స్వీకరించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిర్యాదుదారునికి సమస్య పరిష్కార స్వభావాన్ని ఫోన్ చేసి తెలియచేయాలని చెప్పారు. ప్రజావాణిలో సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు అందచేసిన వినతులలో దరఖాస్తులలో ప్రధానమైనవి.చుంచుపల్లి మండలం, రాంనగర్కు చెందిన రవి దివ్యాంగుల కోటాలో తనకు రెండు పడక గదుల ఇల్లు మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం డిఆర్డు ఎండార్స్ చేశారు. పినపాక మండలం, సీతారాంపురం గ్రామానికి చెందిన లక్కి స్వరూప సీతారాంపురం రెవిన్యూ గ్రామ సర్వే నెం .670 / 18 విస్తీర్ణం 20 కుంట భూమి బిటిపిఎస్ నిర్మాణంలో కోల్పోయానని, తనకు బిటిపిఎస్ నందు ఉద్యోగ అవకాశం కల్పించాలని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం కలెక్టరేట్లోని భూ సేకరణ విభాగపు పర్యవేక్షకునికి ఎండార్స్ చేశారు. బూర్గంపాడు మండలం, అంబేద్కర్నగర్ గ్రామానికి చెందిన యం పద్మ తన భర్త అనారోగ్యంతో భాదపడుతుతన్నాడని, కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నానని, తన ఇద్దరు ఆడపిల్లల పోషణకు ఇబ్బంది పడుతున్నామని, భర్తకు వైద్యం చేయించలేక ఇబ్బందులు పడుతున్నానని తనకు ఏదేని ప్రభుత్వ శాఖలో ఉపాధి అవకాశం కల్పించాలని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం జిల్లా ఉపాధికల్పనాధికారికి ఎండార్స్ చేశారు. భద్రాచలం పట్టణం, కొౌరాజులగుట్టకు చెందిన తుత్తరపుడి వసంత తనకు చిల్లకొట్టు, ఫ్యాన్సీ దుకాణం ఏర్పాటు చేసుకోవడానికి దళితబంధు మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిం ఎస్సి కార్పోరేషన్ ఈడికి ఎండార్స్ చేశారు. దమ్మపేట మండలం, లచ్చాపురం గ్రామానికి చెందిన తోట సత్యనారాయణ ఎస్టీ నాయకపోడు తెగకు చెందిన తాను, ఎంఏ బిఈడి చేసిన తాను కూలిపనులు చేస్తూ జీవనం సాగిస్తున్నానని, 2020-21లో కోళ్లఫారం నిర్మాణ పనులు చేపట్టానని, ఆర్థిక స్థోమత సరిపోకపోవడం వల్ల పనులు చివరి దశలో ఆగిపోయాయని, తన తల్లి పేరున ట్రైకార్ రుణానికి దరఖాస్తు చేసుకున్నానని, అట్టి దరఖాస్తు వివరణ ఇంతవరకు తెలియలేదని పేర్కొంటూ ట్రైకార్ రుణం మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులకు ఎండార్స్ చేశారు. టేకులపల్లి మండలం, బర్లగూడెం గ్రామానికి చెందిన పూనెం వెంకటేశ్వరావు 40 సంత్సరాల నుండి పోడు వ్యవసాయం చేసుకుంటున్నానని, తనకు పోడు పట్టా రాలేదని, పోడు పట్టా మంజూరు చేపించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం కలెక్టరేట్ ఈ సెక్షన్ పర్యవేక్షకులకు ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, మధుసూదన్ రాజు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేగా సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరికలు

ఆళ్లపల్లి, జూలై 24 (మనం న్యూస్) : బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చి మండల పరిధిలోని వివిధ పార్టీలకు చెందిన 10 కుటుంబాలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రేగ కాంతర సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేర డం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మం డల అధ్యక్షులు పాయం నరసింహారావు, ప్రధాన కార్యదర్శి ఎస్కె బాబా, మర్కోడ్ ఎస్సీసెల్ అధ్యక్షులు వేమూరి రాంబాబు, టిఆర్ఎస్ నాయకు లు గౌరబోయిన సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీపై శిక్షణ



భీంగల్, జులై 24 (మనం న్యూస్): భీంగల్ మండల కేంద్రంలోని ఐకెపి విఓఏలకు నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో సోమవారం ఫిజియో థెరపీపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండాలంటే ఆకుకూరలు, పప్పు ధాన్యాలు ఆహారంగా తీసుకోవాలని సూచించారు. ఇప్పటి పరిస్థితులలో బిపి, షుగర్, పెరాలసిస్, హార్ట్ ప్రాబ్లమ్స్ వస్తున్నాయని చెప్పడం జరిగింది. ఫిజియో థెరపి పద్ధతిని చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిసి పురస్తు నరేష్, డాక్టర్ రమేష్, సిసిలు గంగాధర్, సాయిలు, గంగ లలిత, సురేష్, ముత్యం, గణేష్, అధ్యక్షురాలు కావ్య, ఓబీ లు పాల్గొన్నారు.

## ఆర్డీవోను కలిసిన బిఆర్ఎస్ నాయకులు



ఆర్మూర్, జులై24 (మనం న్యూస్): ఆర్మూర్ ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన తిరుక్కోవెల వినోద్ కుమార్‌ను బిఆర్ఎస్ నాయకులు ఆయన కార్యాలయంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాలు పూలమాలతో ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ రూరల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ వైస్ ఎంపిపి గంగాధర్, చేపూర్ మాజీ ఎంపిటిసి సభ్యులు జన్నపెల్లి గంగాధర్, పత్తెపూర్ సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను పరామర్శించిన మేడపాటి



బోధన్, జులై 24 (మనం న్యూస్): నవీపేట్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్‌కు ఇటీవల గొంతు శస్త్రచికిత్స జరుగగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి సోమవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. అలాగే మండలంలోని హనుమాన్ ఫారం గ్రామానికి చెందిన బిజెపి బూత్ కమిటీ ఉపాధ్యక్షులు నరేష్ ఇటీవల మరణించగా, ఆయన కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి,బోధన్ పట్టణఅధ్యక్షులు కొలిపాక బాలరాజు, హనుమాన్ ఫారం సర్పంచ్ వంశీ మోహన్, సీనియర్ నాయకులు ఆదినాథ్,ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఎంపీటీసీ రాధా, బిసి మోర్చా పట్టణ అధ్యక్షులు గుంత గంగాధర్ పాల్గొన్నారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయంలో పలువురికి నియామకపు ఉత్తర్వులు



నిజామాబాద్, జులై 24 (మనం న్యూస్): తెలంగాణ విశ్వవిద్యాలయంలో రిజిస్టర్ ఆచార్య ఎం యాదగిరి, ప్రొఫెసర్ గంటా చంద్రశేఖర్, డైరెక్టర్ ఆడిట్ సెల్ డాక్టర్ అతిక్ సుల్తానాను జాయింట్ డైరెక్టర్ ఆడిట్ సెల్ డాక్టర్ పున్నయ్యను డైరెక్టర్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్‌గా నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. నియామకపు ఉత్తర్వులు అందుకున్న ఆచార్యులు గంట చంద్రశేఖర్, అతిక్ సుల్తానాఘోరి, పున్నయ్యలు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ అభివృద్ధిలో భాగం పంచుకుంటామని తెలిపారు.

## నిజాయితీ నిరూపించుకున్న కండక్టర్



భీంగల్ జూలై 24:( మనం న్యూస్): ఆర్మూర్ ఆర్టీసీ బస్టాండులో శ్రీనివాస్ అనే ప్రయాణికుడు నిజామాబాద్ నుండి నిర్మల్ వెళ్తుండగా అతని ఫోన్ బస్ లో పడేసుకున్నాడు.ఫోన్ చూసిన కండక్టర్ మొబైల్ ను ఆర్మూర్ బస్టాండ్ లో ఇవ్వగా ప్రయాణికుడు శ్రీనివాస్ కు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజశ్రీ అధ్వర్యం లో మొబైల్ ను అందజేశారు.ప్రయాణికుడు తన మొబైల్ ను అప్పజెప్పినందుకు ఆర్మూర్ ఆర్టీసీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి సిబ్బంది పాల్గొన్నారు.

# కెటిఆర్ ఫాదర్ ఆఫ్ తెలంగాణ.. కెటిఆర్ ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ

- ఎమ్మెల్యే జీవన్ రెడ్డి
- ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు

ఆర్మూర్, జులై 24 (మనం న్యూస్): ముఖ్యమంత్రి కెసిఆర్ ఫాదర్ ఆఫ్ తెలంగాణ అయితే.. మంత్రి కెటిఆర్ ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ అని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అభివర్ణించారు. సోమవారం మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలను జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పోటీ పడి కోలాహలంగా జరిపారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సిద్ధులగుట్టలో కెటిఆర్ పేరుతో శివయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా యువకులు రక్తదానాలు చేసి తమ యువనేత పట్ల తమ ప్రేమను చాటుకున్నారు. నిజామాబాద్ నగరం లోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయమైన తెలంగాణ భవన్ లో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆదేశానుసారం పార్టీ కార్యాలయంలో జిల్లా యువజన నాయకులు అభిలాష్ రెడ్డి అధ్యక్షతన నగర మేయర్ దండు నీతు కిరణ్ బర్త్ డే కేక్ కట్ చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నూడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, నగర అధ్యక్షులు సర్ప రాజు, మాజీ జిల్లా అధ్యక్షులు ఈగ గంగారెడ్డి, మాయావార్ రాజేశ్వర్, పంచరెడ్డి సూరి, యువజన విభాగం నాయకులు చిన్న రామ్, శ్రీకాంత్, పి. ప్రశాంత్, అజయ్, మధుకర్, జి. ప్రశాంత్, శివ, ఉదయ్ కుమార్ తదితర జిల్లా నాయకులు పాల్గొన్నారు.






### నంది గుడి ఆవరణలో మొక్కలు నాటిన నాయకులు

కెటిఆర్ జన్మదినం సందర్భంగా నందిపేట్ బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నంది గుడి ఆవరణలో మొక్కలు నాటారు. అక్కడి ఆలయంలో పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నందిపేట్ మండల అధ్యక్షుడు మచ్చర్ల సాగర్, జడ్పిటిసి సభ్యులు యమునా ముత్యం, ఉపసర్పంచ్ భారత్, ఎంపిటిసి సభ్యులు మురళి, బజ్జు, పట్టణ అధ్యక్షుడు భాస్కర్,సీనియర్ నాయకులు మన్నూర్ భూమేష్, దుబాయ్ సీను, మాజీ ఎంపీటీసీలు నర్సా గౌడ్, మాజర్ భాయ్ , కో అప్షన్ మెంబెర్ సయ్యద్ హుస్సేన్,యూత్ నాయకులు సంతోష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.

కెటిఆర్ జన్మదినం సందర్భంగా ఆర్మూర్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆశన్నగారి రాజేశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పండిత్ వినిత పవన్, వైస్ చైర్మన్ మున్ను భాయ్, పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్, కౌన్సిలర్లు ఫయాజ్, ఇంతియాజ్, బండరీ ప్రసాద్, ఆకుల రాము, వనం శేకర్, పార్టీ సీనియర్ నాయకులు రవి గౌడ్, సుంకరి రంగన్న, అంజ గౌడ్, పండిత్ ప్రేమ్, సుంకరి రవి, దొండి శ్యామ్ లతో పాటు పలువురు నాయకులు, పాల్గొన్నారు.

# శ్రీ నిమిషంభ ఆలయ చరిత్ర అమోఘం

- టి.టి.డి అధికారి



భీంగల్ జూలై 24 (మనం న్యూస్) : బాల్కొండ లో 521 సంత్సర కాలంగా ఉన్నాటి వంటి పురాతన ఆలయ చరిత్ర అమోఘమని తిరుమల తిరుపతి దేవస్థాన అధికారి డా,,రామనాథం అధికారికంగా ఆలయాన్ని సందర్శించారు. సోమవారం ఉదయం 9 గంటలకు శ్రీ నిమిషంభ ఆలయం చరిత్ర ఆధారాలు సేకరించి ఆలయానికి భక్తులకు కావలసిన మౌలిక సౌకర్యాల అంచనాలు వివరాలు ఆలయ సేవకులను అడిగి తెలుసుకున్నారు. ఆలయ భూములను పరిశీలన చేశారు.అధికారితో ఆలయ సేవకులు బి.అర్.నర్సింగ్ రావు ఆలయ చరిత్ర పూర్వపు ఆధారాలు, అల్లకొండ చరిత్ర పుట్టు పూర్వోత్తరాలు అధికారికి వివరించారు.గతంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో పూజారి కీ,శే,ఆకెళ్ళ విభూషణ శర్మ కుమారుడైన ఆకెళ్ళ దశ కంట శాస్త్రి శ్రీ నిమిషంభ ఆలయాన్నిసందర్శించి ఆయన స్వయంగారచించిన శ్రీ నిమిషంభ శతకం పుస్తకం గురించి అధికారి హర్షం వ్యక్తం చేశారు.అధికారి వెంబడి ఆలయ పూజారి బి.కృష్ణ రావు జోషి, నర్సింగ్ రావు,చౌదరీ బి. గంగాధర్, బి.రవి కిరణ్, బి.సత్యానారాయణ, బి.నరేష్ కుమార్, బి.వరుణ్, బి.విష్ణు వర్ధన్, బి.నర్శవ్వ ఉన్నారు.

# ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు





హుజూర్‌నగర్/పాలకీడు,జూలై24,మనం న్యూస్: రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖమంత్రి కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలను స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రపధాన ఉంచేందుకు మంత్రి కేటీఆర్ ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఐటీ రంగంలో హైదరాబాదుకు పెట్టు బడులు రావటంలో మంత్రి కేటీఆర్ కృషి మరవలేమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, సీనియర్ నాయకులు అట్లూరి హరిబాబు, కౌన్సిలర్లు కొమ్ము శ్రీను, జక్కుల శంభయ్య, కేఎల్ఎన్‌రావు, ములకలపల్లి రాంగోపి, చిలకబత్తిని సౌజన్యధనుంజయ, గుండా ఫణికుమారి, అమరబోయిన గంగరాజు, పట్టణ మహిళ కమిటీ అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మరాంరెడ్డి, ముఖ్యనాయకులు, వార్డుఇంఛార్జ్‌లు, వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పాలకీడులో. మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కిష్టపాటి అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఐటీ మున్సిపల్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఎర్రడ్ల సత్యనారాయణరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెటిఆర్ జన్మదినాన విద్యార్థులకు చెత్త బండిలో పండ్ల పంపిణీ

- మండిపడుతున్న ప్రజలు



జమ్మికుంట, జులై 24 (మనం న్యూస్): రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ జన్మదినాన్ని బిఆర్ఎస్ నాయకులు పురపాలక శాఖ వాహనంలోనే నిర్వహించాలని భావించారో ఏమో.. పట్టణంలో చెత్త సేకరించే వాహనాన్నే మంత్రి జన్మదిన వేడుకలకు వినియోగించారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సోమవారం కెటిఆర్ పుట్టిన రోజు వేడుకలను నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు వ్యవహరించిన తీరుపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. చెత్త సేకరించే వాహనంలో అరటి పండ్లను తరలించి విద్యార్థులకు పంపిణీ చేయడంపై ఇటు విద్యార్థులు, అటు వారి తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం చెత్తా చెదారాన్ని తరలించే వాహనంలో అరటి పండ్లను ఉంచి, విద్యార్థులకు అందించడమేంటని ప్రశ్నిస్తున్నారు. అసలే వర్షాకాలంలో వచ్చే అంటు వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అధికారులు నెత్తీ నోరు కొట్టుకుని మొత్తుకుంటుంటే. అధికార పార్టీ నాయకులు చెత్తాచెదారం తరలించే వాహనంలో ఉంచి పండ్లను పంపిణీ చేయడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేసున్నారు. కెటిఆర్ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభిమానం చాటుకునే తీరు ఇదేనా..? అని ప్రశ్నిస్తున్నారు.

## వీఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

- పాలాభిషేకం చేస్తున్న దృశ్యం




హుజూర్‌నగర్, జూలై 24, మనం న్యూస్: మండల గ్రామ రెవెన్యూ సహాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటి శాఖ మంత్రి కేటీఆర్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరిష్‌రావు, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. నిజాం కాలం నుండి బానిస బతు కులుగా వస్తున్నటువంటి గ్రామ రెవెన్యూ సహాయకులకు పే స్కేల్ ప్రకటించి మా జీవితాల్లో వెలుగులు నింపినటువంటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి గ్రామసహాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు పట్టబంగ వీరబాబు, పేర్ల చెన్నయ్య, రాంబాబు, సతీష్, శ్రీనివాస్, సునీల్ లు పాల్గొన్నారు.

## ఆగస్టు 7 నుండి మిషన్ ఇంద్రధనుష్

- డీఎంహెచ్వో సుదర్శనం

నిజామాబాద్, జూలై 24 (మనం న్యూస్) : చిన్నారులు, గర్భిణీ మహిళలకు నూటికి నూరు శాతం వ్యాక్సినేషన్ అందించాలనే లక్ష్యంతో జిల్లాలో ఆగస్టు 7 వ తేదీ నుండి మిషన్ ఇంద్రధనుష్ కార్య క్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సుదర్శనం తెలిపారు. అప్పుడే పుట్టిన శిశువు మొదలుకుని ఐదేళ్ల లోపు చిన్నారులు, గర్భిణీ మహిళలకు అవసరమైన వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరుగుతోందన్నారు. వివిధ కారణాల వల్ల ఎవరైనా టీకాలు తీసుకోని వారిని గుర్తించి వ్యాక్సినేషన్ లక్ష్యాన్ని సాధించేందుకు మూడు విడతలుగా మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమాన్ని అమలు చేయనున్నామని డీ ఎం హెచ్ ఓ వివరించారు. మొదటి విడతగా ఆగస్టు 7 నుండి 12 వ తేదీ వరకు, రెండవ విడతగా సెప్టెంబర్ 11 నుండి 16 వ తేదీ వరకు, మూడవ విడతగా అక్టోబర్ 9 నుండి 14 వ తేదీ వరకు మిషన్ ఇంద్రధనుష్ కొనసాగుతుందని తెలిపారు. ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహిస్తూ, టీకాలు వేయించుకొని చిన్నారులు, గర్భిణీలను గుర్తించి వ్యాక్సిన్ లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇళ్లకు వచ్చే సిబ్బందికి ప్రజలు సహకరించాలని, జిల్లాలో పూర్తి స్థాయిలో వ్యాక్సినేషన్ లక్ష్య సాధనకు తోడ్పాటును అందించాలని డీఎంహెచ్ఓ కోరారు.

## మణిపూర్ ఘటన కారకులను వెంటనే ఉరితీయాలి

- బిఎస్పి నాయకుల డిమాండ్



బోధన్ జూలై 24, (మనం న్యూస్): మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఊరేగించి, అత్యాచారం చేసి,హత్యచేసినకిరాతకుల ను వెంటనే ఉరి తీయాలని బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం బోధన్ పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో బహుజన్ సమాజ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ మణిపూర్‌లో అమానుషంగా మానవత్వం మరిచి మహిళలను వివస్త్రలను చేసి వేలమంది మద్యలో నగ్నంగా ఊరేగించి సామూహిక హత్యాచారం చేయడం ఆటవిక చర్యగా అభివర్ణించారు. మతతత్వ పార్టీలు రాజకీయ లబ్ధి కోసమే ఇలాంటి సంఘటనలను ఖండించడం లేదని రాబోయే ఎన్నికల్లో ప్రజలు మత తత్వ పార్టీలను ఓడించాలని అన్నారు.మణిపూర్ రావణ కాష్టంలా మండుతుంటే బిజెపి, కాంగ్రెస్ పార్టీలు చలి కాచుకోవడం సిగ్గుచేటన్నారు. ఇటు తెలంగాణలో ఇప్పటి వరకు ఈ ఆటవిక చర్యపై బిఅర్ఎస్ పార్టీ నాయకత్వం స్పందించక పోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జ్ గంగాధర్, మహిళా నాయకులు అర్చన, అరుణజ్యోతి నియోజక వర్గ నాయకులు రామ కృష్ణ, గోపాల్, సుభాష్ మరియు వివిధ మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, జులై 24 (మనం ప్రతినిధి) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కేసీఆర్ సేవాదళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి జెడ్పిటీసీ బొద్దుల లక్ష్మణ్ ఆదేశాల మేరకు మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కేసీఆర్ సేవాద ళం పట్టణ కమిటి ఆధ్వర్యంలో ఐటిశాఖ, పురపాలక సంఘం మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఆట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు షేక్ షకీల్, జిల్లా నాయకులు తాజ్, అజీం, శ్రీనివాస్, కలీం, వసీం, నాగరాజ్, షాహిద్, సోహెల్, హమీద్, వెంకన్న, నారాయణ, అజయ్, సాదిక్, వాజిద్, జిలాని, ఖలల్, అఫ్జల్, బోలెమ్యూస్, అఫ్సర్ పాల్గొన్నారు.

## నేడు బిఆర్ఎస్ జిల్లా స్థాయి సమావేశం

- హాజరు కానున్న మంత్రి నిరంజన్ రెడ్డి
- జిల్లా మీడియా సెల్ కన్వీనర్ యోగనందా రెడ్డి



వనపర్తి ప్రతినిధి, జులై 24 (మనం న్యూస్) : నేడు బిఆర్ఎస్ జిల్లా స్థాయి సమావేశాన్ని ఉదయం 9గంటలకు పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా మీడియా సెల్ కన్వీనర్ దాడి యోగనందా రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరు అవుతారని అన్నారు. సమావేశానికి జిల్లా స్థాయి ఛైర్మ న్లు, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కౌన్సిలర్లు, మార్కెట్ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, ఎంపిపిలు, జెడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ, మండల, జిల్లా రైతు బంధు అధ్యక్షులు, సభ్యులు, సింగిల్ విండో ఛైర్మన్లు, మాజీ ఎంపిపిలు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, జెడ్పి, మండ కో-ఆప్షన్, కౌన్సిల్ కో-ఆప్షన్, పట్టణ, గ్రామ శాఖల అధ్యక్షులు సమావేశానికి విధిగా హాజరు కావాలని ఆయన తెలిపారు. అలాగే గ్రామాల యువత అధ్యక్షులు, గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు, డైరెక్టర్లు, మహిళా విభాగం అధ్యక్షులతో సమావేశం ఉంటుందన్నారు. అందరూ సకాలంలో సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఐటి శాఖ మంత్రి కేటిఆర్ జన్మదినం సందర్భంగా

- ప్రభుత్వ ఆస్పత్రిలో చిన్న పిల్లలకు స్వెటర్లు పంపిణీ



వనపర్తి ప్రతినిధి, జులై 24 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినంను పట్టణలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం నాయకురాలు కొమ్ము లక్ష్మీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో అప్పుడే పుట్టిన 50 మంది చిన్న పిల్లలకు సొంత ఖర్చులతో స్వెటర్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రభుత్వ ఆస్పత్రిలో మహిళలకు ప్రయివేటు ఆస్పత్రులకు ధీటుగా వైద్య సేవ లు అందుతున్నాయని అన్నారు. మెరుగైన సౌకర్యాలతో ప్రభుత్వ ఆస్పత్రులను అభివృద్ధి చేసి పేదలకు, మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తుందని తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఇల్లు, కుటుంబం బాగుంటుందని ప్రభుత్వం ఇటీవలే 'ఆరోగ్య మహిళ' అనే పథకాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నా రు. అనంతరం ఆస్పత్రి ఆవరణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో తెలంగాణ టిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులురాలు మధులత, ఆస్పత్రి సూపరింటెండెంట్ నరేందర్, డిప్యూటీ సూపరింటెం డెంట్ డాక్టర్ రాజ్ కుమార్, ఆర్ఎంఓ డాక్టర్ ప్రభాకర్, ఆర్ఎంఓ ఎంసిహెచ్ డాక్టర్ బంగారయ్య, హెచ్ఓడి డాక్టర్ అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## మాణిక్ రావు థాక్రేను కలిసిన మేఘారెడ్డి



వనపర్తి ప్రతినిధి, జులై 24 (మనం న్యూస్) : హైదరాబాద్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మాణిక్ రావు థాక్రేను నియోజకవర్గం నాయకులు తూడి మేఘారెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మాణిక్ రావు థాక్రేను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి భేటీ అయ్యి వివిధ అంశాలపై వారితో చర్చించారు. కార్యక్రమంలో జూపల్లితోపాటు టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, కూచకుళ్ల రాజేష్ రెడ్డి, ఖిల్లా ఘనపురం సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, కౌన్సిలర్ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 13 ఫిర్యాదులు : ఎఎస్పీ



వనపర్తి ప్రతినిధి, జులై 24 (మనం న్యూస్) : జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో సోమవారం 13 ఫిర్యాదులు స్వీకరించినట్లు అడిషనల్ ఎస్పీ షాకీర్ హుస్సెన్ తెలిపారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్ట ప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా నలుమూలల నుండి మొత్తం 13 ఫిర్యాదు వచ్చాయని వీటిలో భార్యాభర్తలకు సంబంధించినవి-2, భూ తగాదాల ఫిర్యాదులు-8 ఉన్నాయని ఆయన తెలిపారు.

# 'ప్రజావాణి' ఫిర్యాదులను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశం

వనపర్తి ప్రతినిధి, జులై 24 (మనం న్యూస్) : ప్రజావాణి ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. ప్రజావాణి హాల్లో ఫిర్యాదుదారుల నుండి కలెక్టర్ సోమవారం ఫిర్యాదులను స్వీకరించారు. మొత్తం 97 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఏమైనా సమస్యలు ఉంటే తన ను సంప్రదించాలని, పెండింగ్‌లో పెట్టొద్దని అధికారులను ఆదేశించారు. అనంతరం ఉద్యాన వన శాఖ, ఉపాధి హామీ ద్వారా జిల్లాలో పళ్ల తోటల సాగుపై రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. చిన్న, సన్న కారు రైతులు, ఎస్సీ,



ఎస్టీ రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా అధికారులు అవగాహన కల్పించేందుకు తమ వంతు కృషి చేయాలని అధికారులను ఆ



దేశించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఓ పీ.డీ నర్సింహులు, సిపిఓ వెంకట రమణ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సురేష్, జిల్లా అధికారులు అందరూ ప్రజావాణిలో పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూం ఇవ్వాలి

- రోడ్డు విస్తరణలో నష్టపోయిన వారికి పరిహారం చెల్లించాలి
- జిల్లా కలెక్టరేట్ ఎదుట బిజెపి ఆధ్వర్యంలో ధర్నా
- జిల్లా అధ్యక్షులు ఎద్దుల రాజవర్ధన్ రెడ్డి



వనపర్తి ప్రతినిధి, జులై 24 (మనం న్యూస్) : జిల్లా కేంద్రంలోని అర్హులైన నిరు పేదలకు డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇవ్వాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ఎద్దుల రాజవర్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఎం కేసిఆర్ ఎన్నికల ముందు పేదలకు డబుల్ బెడ్ రూం ఇల్లు ఇస్తామని చెప్పిన హామీని నెరవేర్చాలని జిల్లా కలెక్టరేట్ ఎదుట బిజెపి ఆధ్వర్యంలో సోమవారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎద్దుల రాజవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇల్లు లేని పేదలువేలాది మంది ఉన్నారని, డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరు చేస్తామని హా మీ ఇచ్చి 9ఏళ్లు గడుస్తుందన్నారు. నేటికీ పేదలకు డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కోట్లాది రూపాయలుమంజూరు చేసిందని గుర్తు చేశారు. ఆ నిధులను సక్రమంగా పేదల ఇల్లకు ఖర్చు చేయకుండా ప్రత్యేకంగా వనపర్తి నియోజకవర్గంలో మంజూరు చేశారని అన్నారు. పేదలకు దక్కాల్సిన డబుల్ బెడ్‌రూం ఇల్లు ప్రభుత్వ ఉద్యోగస్తులకు, నిబంధనలకు వ్యతిరేకంగా మంజూరు చేసి నిజమైన పేదలకు డబుల్ బెడ్‌రూం ఇల్లు దక్కకుండా చేశారని అన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పట్టణంలో రోడ్ల విస్తరణకు బిజెపి మహిళా కౌన్సిలర్లు రోడ్ల విస్తరణలో మొదటగా తీసుకొని అనేక మంది పేదవాళ్లందరినీ ఒప్పించి ప్రతిపక్షమైనప్పటికీ రోడ్ల విస్తరణకు ప్రభుత్వానికి సహకరించామని తెలిపారు. రోడ్ల విస్తరణలో నష్టపోయిన వారికి ప్రభుత్వం నేటికీ నష్ట పరిహారం అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. నియోజకవర్గ ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇళ్లల్లో తీవ్రంగా నష్టం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇల్లు ఇచ్చేంత వరకు పోరాటాలు చేస్తునే ఉంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కృష్ణ, ఓబిసి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు రామన్న, వెంకటేశ్వర్ రెడ్డి, సీతారాములు, కుమార స్వామి, జిల్లా అధికార ప్రతినిధి, మీడియా ఇన్‌ఛార్జ్ బచ్చు రాము, నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, బిజెవైఎం జిల్లా కార్యదర్శి గౌడ్ బాబు రావు, మహిళా మోర్చా అధ్యక్షులు కల్పన, ఉపాధ్యక్షురాలు సుమిత్రమ్మ, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సాయిలు కుటుంబానికి రెండు లక్షల చెక్కు అందజేత

- టిపిసిసి ఉపాధ్యక్షుడు రమేష్ మహారాజు



బషీరాబాద్ జులై 24 మనం న్యూస్ : బషీరాబాద్ మండలంలో చిన్న గొట్టిగ మంగలి సాయిలు గత సంవత్సరం 2022 ఏప్రిల్ 4 తేదీన కరెంటు స్తంభం మీద పడి చనిపోవడం జరిగింది ఈ వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం ఇన్సూరెన్స్ చేయించడం జరిగింది ఇట్టి వార్తను కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పవన్ కుమార్ గౌడ్ టిపిసిసి ఉపాధ్యక్షుడు రమేష్ మహారాజ్ కి తెలియజేయడంతో వారు వెంటనే కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం ఇన్సూరెన్స్‌ను ప్రమాద బీమా రెండు లక్షలు చెక్కును సోమవారం రోజు వారి కుటుంబ సభ్యులు సాయిలు భార్య సున్నితకు చెక్కును అందజేయడం జరిగింది ఈ సందర్భంలో చెక్కున అందుకున్న కుటుంబ సభ్యులు రమేష్ మహారాజు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ వారికి ఘనంగా శాలువా పూల మాలతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దారాసింగ్ వెంకటేష్ మహారాజ్ ఉత్తమ్ చంద్ నరసింహులు సార్ జనార్దన్ రెడ్డి నర్సింలు గౌడ్ లక్ష్మణ్ మునీర్ భీమప్ప సత్యం సార్ గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలను వాట్సప్ ద్వారా పంపండి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



భద్రాద్రి కొత్తగూడెం జూలై 24 (మనంప్రతినిధి) : ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలను వాట్సప్ ద్వారా పంపాలని జిల్లా కలెక్టర్ డా ప్రియాంక అల తెలిపారు. ఇంటింటా ఇన్నోవేషన్ లో వినూత్న ఆవిష్కరణలు దరఖాస్తు చేయు ప్రక్రియపై సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత ఐదేళ్లుగా ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పలు ఆవిష్కరణల ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ఆవిష కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణలు తదితర అంశాలు దరఖాస్తు చేసేందుకు అవకాశం ఉన్నట్లు చెప్పారు. ప్రదర్శన యొక్క అవిష్కరణపై రెండు నిమిషాల నిడివి గల వీడియో, ఆవిష్కరణ నాలుగు ఫోటోలు, ఆరు వాక్యాలతో ఆసక్తిగల ఔత్సాహికులు 9100678543 నెంబర్కు వాట్సప్ ద్వారా వృత్తి, ఊరిపేరు, జిల్లా పేరుతో వివరాలను పంపించాలన్నారు. ఆవిష్క రణలు ఆగస్టు 5 లోగా పంపాల్సివుందని కలెక్టర్ పేర్కొన్నారు. అన్నిశాఖల. అధికారులు దరఖాస్తు చేయుటపై సమాచారం క్షేత్రస్థాయి వరకు చేర వేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, మధుసూదన్ రాజు, పరిశ్రమల శాఖ జియం సీతారాం, అన్ని శాఖల అధికారులు తదితరలు పాల్గొన్నారు

## యజ్ఞ ఫౌండేషన్‌లో కెటీఆర్ జన్మదిన వేడుకలు



వికారాబాద్ జూలై 24 మనం న్యూస్: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రివర్యులు కేటీఆర్ జన్మదినోత్స వాన్ని పురస్కరించుకొని వికారాబాద్ మండల పరిధిలోని దన్నారం గ్రామంలో యజ్ఞ ఫౌండేషన్‌లో గిఫ్ట్ ఏ స్మైల్ కార్య క్రమంలో భాగంగా అనాధ పిల్లలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు,పిల్లల ఆధ్వర్యంలో పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శ్రీ శుభప్రద్ పటేల్ ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ బి. విజయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ రమేష్,తిమ్మని శంకర్ కేదార్, శాంతికుమార్,ప్రభాకర్ రెడ్డి,సుజిత్,ప్రేమ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల వారసులకు కారుణ్య నియామక పత్రాల అందజేత



భద్రాద్రి కొత్తగూడెం, జూలై 24 (మనంప్రతినిధి) : సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేట్/ మరణించిన కార్మికుల అర్హత కలిగిన డిపెండెంట్లకు కారుణ్య నియామకాల కొరకు ధరఖాస్తు చేసుకున్న కార్మికుల పిల్లలకు సోమవారం కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలెం రాజు కారుణ్య నియామక పత్రాల అందజేశారు. ఈ సందర్భంగా జిఎం ఎం.షాలెం రాజు మాట్లాడుతూ, మన సంస్థ సి అండ్ ఎండి ఆదేశాల మేరకు సోమవారం '05' మందికి కారుణ్య నియామకాల పత్రాలు అందజేసి వారికీ శుభాకాంక్షలు తెలిపారు. శ్రద్ధగా క్రమశిక్షణతో నాగాలు లేకుండా పని చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని, కారుణ్య నియామక ప్రక్రియ ప్రారంభం అయిన అప్పటి నుండి ఈరోజు వరకు కొత్తగూడెం ఏరియా లో 516 మంది కి కారుణ్య నియామక పత్రాలు అందచేశామని, వారు కంపెనీలో బదిలీ వర్కర్ లాగ నియమకం పొంది కంపెనీ నిర్వహించిన అంతర్గత పరీక్షలలో అర్హత సాధించిన వారు ప్రమోషన్ పొంది వివిధ పోస్టులలో పని చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలెం రాజు, ఎస్ ఓటు జిఎం జి.వి కోటిరెడ్డి, ఏజిఎం (పర్సనల్) పి.సామ్యూల్ సుధాకర్, కొత్తగూడెం ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్, సీనియర్ పిఓలు సుధాకర్, మురళి, ఏరియా రక్షణాధికారి ఎం వెంకటేశ్వర్లు, జీకే ఓసి సీనియర్ పిఓ ఎం. శ్రావణ్ కుమార్, పివికె.5 ఇంక్లైన్ సీనియర్ పిఓ అజయ్ జూనియర్ అసిస్టెంట్ ఆర్.ఇంద్రావతి, సింగరేణి కోఆర్డినేటర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్మికులకు ఇచ్చిన నోటీసులు రద్దు చేయాలి

- ఎంపీడీవో ఆఫీసు ఎదుట ధర్నా
- నోటీసు కాపీలను దహనం చేసిన కార్మికులు




చర్ల జులై 24 (మనం న్యూస్ ) : పంచాయతీ కార్మికులను తొలగిస్తామని బెదిరిస్తూ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. తొలుత మండల కేంద్రంలో ప్రదర్శన నిర్వహించి ఎంపిఓ కార్యాలయం ముందు రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారు. నోటీసులు ఇచ్చి కార్మికులను వేధింపులకు గురి చేయటం మానుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి డిమాండ్ చేశారు. దీంతో ఎంపీడిఓ ధర్నా దగ్గరికి వచ్చి పై అధికారుల ఆదేశాల మేరకే మేము పని చేస్తున్నామని మీ ధర్నా డిమాండ్లను డిపిఓకి జిల్లా కలెక్టర్ తెలియజేస్తానని హామీ ఇచ్చారు. నోటీసులు జారీ చేయకుండా పై అధికారులతో మాట్లాడతామని హామీ ఇచ్చారు. దీంతో కార్మికులు శాంతించి ధర్నా విరమించారు. అనంతరం నోటీసు ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మండల కార్యదర్శి జేఏసీ సమ్మె నిర్వహణ కన్వీనర్ కళ్యాణ్ నాయకులు ప్రేమ్ కుమార్, విజయ్, సంతోషమ్మ, కల్లూరి నరసింహారావు, కృపాల్ లింగమూర్తి, లక్ష్మణ్ ప్రసాద్ సురేందర్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహాలు నిర్మించుకునే వారు దళారులను నమ్మొద్దు

- టియస్‌బి పాస్‌లోనే దరఖాస్తు చేసుకోవాలి
- మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు



ఇల్లందు, జూలై 24 (మనం న్యూస్): అవినీతి రహిత పాలన ప్రజలకు అందించడమే తమ పాలకవర్గ ప్రధాన లక్ష్యమని, ఇల్లందు మున్సిపల్ పరిధిలో నూతన గృహం నిర్మించుకునేవారు టిఎస్ బి పాస్ లోనే అప్లై చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మధ్యవర్తులను నమ్మి మోసపోకండి అని తెలియజేశారు. పర్మిషన్ తీసుకున్నాకే ఇల్లు నిర్మించుకోవాలని లేని యెడల ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఇల్లందు పట్టణ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో దమ్మలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పర్మిషన్ తీసుకొని ఇల్లు నిర్మించుకునే వారికి ఆర్థరైజ్ కన్స్ట్రక్షన్ కింద టాక్స్ కూడా తక్కువ పడుతుందని తెలిపారు. ఇదే తరుణంలో గత వారంరోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా దోమలు, ఈగలు, కంటికి కనపడని బ్యాక్టీరియా వైరస్ల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉంటుందని, మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెత్తను ఎవరు కూడా బయట వేయొద్దని చెత్త వాహనాల్లోనే చేతను వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన డి ఈ నవీన్ కుమార్, టిపిఓ అవినాష్, టిపిఎస్ సతీష్, ఏ ఈ కుమార స్వామి, ఏ ఈ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు జస్టిస్‌కు శుభాకాక్షలు

- తెలిపిన తాండూర్ బార్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి రజిత



తాండూర్, జూలై 24, మనం న్యూస్: తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యా యమూర్తి జస్టిస్ అలోక్ ఆరాదే రాజ్ భవ న్‌లో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తాండూర్‌కు చెందిన న్యాయవాది, తాండూర్ బార్ కౌన్సిల్ అసోసియేషన్ జా యింట్ సెక్రెటరీ ఎమ్ రజిత మర్యాదపూ ర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బేబీ మ్యాక్స్‌వెల్‌కు ఆశీర్వాదం..
## వినీ మ్యాక్స్‌వెల్ శ్రీమంతం ఫొటోలు వైరల్

ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ వారసుడు రాబోతున్నాడు. అతడి భార్య వినీ మ్యాక్స్వెల్‌కు ఈమధ్యే ఏడు నెలల నిండాయి. దాంతో, వలైకప్పు అంటే.. దక్షిణ భారత దేశంలో నిర్వహించే సాంప్రదాయ వేడుక శ్రీమంతం ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. వాటికి 'ఆమె బేబీ మ్యాక్స్‌వెల్‌కు మా సంప్రదాయ పద్ధతిలో ఆశీర్వాదం' అని క్యాప్షన్ రాసింది. ప్రస్తుతం ఆ ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. వినీ సెప్టెంబర్‌లో బిడ్డకు జన్మనివ్వనుంది.ఆసీస్ స్టార్ మ్యాక్స్‌వెల్ , భారత సంతతికి చెందిన వినీ రామన్ నిరుడు మార్చిలో పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. మార్చి 18న మొదటగా క్రిస్టియన్ సంప్రదాయం ప్రకారం చర్చిలో వీళ్ల వివాహం జరిగింది. వారం తర్వాత తమిళ ఆచారం ప్రకారం మార్చి 27న పెళ్లి చేసుకున్నారు. వినీ రామన్ మెల్‌బోర్న్‌నే పుట్టి పెరిగింది. అక్కడే ఫార్మసిస్ట్‌గా పని చేసేది. సోషల్‌మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆమెకు ట్రావెలింగ్‌తో పాటు స్విమ్మింగ్, స్టేడియంలో మ్యాచ్లు చూడడమంటే మహా ఇష్టం. ఆన్‌లైన్ పాపులారిటితో ఆమెకు మ్యాక్స్‌వెల్‌తో పరిచయం ఏర్పడింది. వీళ్లిద్దరూ జంటగా 2019లో ఆస్ట్రేలియా క్రికెట్ అవార్డుల వేడుకకు హాజరయ్యారు. అప్పుడే వీళ్ల ప్రేమ వ్యవహారం ప్రపంచం మొత్తానికి తెలిసింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో మ్యాక్స్‌వెల్ ప్రస్తుతం రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. పదహారో సీజన్లో అతను విధ్వంసక ఇన్నింగ్స్‌తో ఫ్యాన్సును అలరించాడు. 11 మ్యాచుల్లో 186.44 స్ట్రైక్ రేటుతో 330 రన్స్ కొట్టాడు. వీటిలో 4 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే. మ్యాక్స్‌వెల్ తోపాటు విరాట్ కోహ్లీ, కెప్టెన్ ఫాఫ్ డూప్లెసిస్ మాత్రమే ఆడడంతో ఆర్సీబీ ఈసారి కూడా ప్లే ఆఫ్స్ చేరలేకపోయింది. చివరి లీగ్ మ్యాచ్లో డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటాన్స్ చేతిలో ఓడిపోయి ఇంటిదారి పట్టింది.



## వరల్డ్ కప్ హీరో ఎంబాపేకు బంపర్ ఆఫర్..

### 2వేల కోట్లు ఇస్తామంటున్న సౌదీ క్లబ్..!

ఫ్రాన్స్ వరల్డ్ కప్ హీరో కైలియన్ ఎంబాపేకు బంపర్ ఆఫర్ వచ్చింది. సౌదీ అరేబియాకు చెందిన అల్ హిలాల్ క్లబ్ అతడికి రికార్డు స్థాయిలో డబ్బులు ఇస్తామని ప్రకటించింది. తమ క్లబ్తో కాంట్రాక్టు కుదుర్చుకుంటే 332 మిలియన్ డాలర్లు (భారతీయ కరెన్సీలో రూ. 2వేల కోట్లు) ఇచ్చేందుకు సిద్ధమని తెలిపింది. అంత ధరనా? అని నోరెళ్లబెడుతున్నారా..! ఫ్రాన్స్ యువ సంచలనం ప్రపంచంలోని అత్యంత ఖరీదైన ఆటగాడు. అవును.. ఎంబాపే ప్రస్తుత మార్కెట్ ధర ఎంతో తెలుసా..? 94.8 మిలియన్ యూరో(దాదాపు రూ.800 కోట్లు )ల నుంచి 157.9 మిలియన్ యూరో(దాదాపు రూ. 1000 కోట్లు)లు. మరి, అంత రేంజ్ ఉన్న అతడికి సౌదీ క్లబ్ రెండు వేల కోట్లు ఆఫర్ చేయడం సమంజసమే అనిపిస్తోంది. ఒకవేళ ఎంబాపే ఈ డీల్‌కు అంగీకరిస్తే అత్యంత ఎక్కువ ధర పలికిన ఫుట్‌బాలర్‌గా చరిత్ర సృష్టిస్తాడు. ఎంబాపే ప్రస్తుతం పారిస్ సెయింట్ జర్మనీ క్లబ్‌కు ఆడుతున్నాడు. త్వరలోనే అతడి కాంట్రాక్టు ముగియనుంది. దాంతో, వచ్చే సీజన్‌లో క్లబ్‌ను వీడుతున్నట్టు ఇప్పటికే అతను యాజమాన్యానికి చెప్పేశాడు. అందుకని ఈ స్టార్ ఆటగాడిని సొంతం చేసుకునేందుకు పలు క్లబ్స్ పోటీ పడుతు న్నాయి. అయితే.. అల్ హిలాల్ క్లబ్ రేసులో అందరికంటే ముందు ఉన్నట్టు తెలుస్తోంది. ఫ్రాన్స్ జట్టు 2018లో వరల్ కప్ గెలవడంలో ఎంబాపే కీలక పాత్ర పోషించాడు. నిరుడు ఖతర్‌లో జరిగిన వరల్ కప్‌లోనూ అతను జట్టుకు ట్రోఫీ అందించినంత పని చేశాడు. అర్జెంటీనాతో హోరాహోరీ పోరులో ఎంబాపే హ్యాట్రిక్ గోల్స్ కొట్టాడు. దాంతో, రెండు సార్లు స్కోర్లు సమం అయ్యాయి.





## క్లీన్‌స్వీప్‌పై కన్నేసిన భారత్..
## వరుణుడు అడ్డు తొలగేనా..?

తొలి టెస్టులో వెస్టిండీస్‌ను చిత్తు చేసిన భారత్ రెండో టెస్టులోనూ విజయంపై కన్నేసింది. టెస్టు చాంపియన్షిప్ 2023-25 సీజన్లో తొలి సిరీస్ను క్లీన్స్వీప్ చేయాలనే పట్టుదలతో ఉంది. కానీ, ఐదో రోజు కూడా వాన ముప్పు ఉందని సమాచారం. దాంతో, ఈ టెస్టులో టీమిండియా గెలుస్తుందా? లేదంటే డ్రాగా ముగుస్తుందా? అనేది ఆసక్తికరంగా మారింది. ఐదో రోజు వరుణుడు అడ్డు తగలకుంటే విండీస్ను వైట్వాష్ చేయడం ఖాయ ం.అవును.. రెండో టెస్టులో టీమిండియా పటిష్ఠ స్థితిలో ఉంది. ఆతిథ్య జట్టు ఈ మ్యాచ్ కాపా డుకోవాలంటే 289 పరుగులు చేయాలి. చేతిలో 8 వికెట్లు ఉన్నాయంతే. అయితే.. తొలి ఇన్నింగ్స్లో ఐదు వికెట్లు తీసిన సిరాజ్, ఇప్పటికే రెండు వికెట్లు పడగొట్టిన అశ్విన్ దెబ్బకు విండీస్ బ్యాటర్లు ఎంత సేపు క్రీజులో నిలుస్తారో చూడాలి. ఈ మ్యాచ్లో విండీస్ జట్టు తంగనరైన్ చందర్పాల్(24 నాటౌట్), జర్మైన్ బ్లాక్వుడ్(20 నాటౌట్)పైనే భారీ ఆశలు పెట్టుకుంది. వీళ్లను తొందరగా ఔట్ చేయడంపైనే భారత విజయం ఆధారపడి ఉంది.పోర్ట్ ఆఫ్ స్పెయిన్లోని క్వీన్స్ పార్క్ ఓవల్‌లో జరుగుతున్న రెండో టెస్టులో భారత జట్టు అదరగొట్టింది. మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ(121) సెంచరీ, బాదడంతో తొలి ఇన్నింగ్స్లో 438 రన్స్ కొట్టింది. ఆ తర్వాత కరీబియన్లను 255కే కట్టడి చేసింది.

## దూషించడం కాదు.. ఆటలో మెరుగవ్వండి..

### పాక్ 'ఏ' జట్టుకు బాబర్ చురకలు

పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజాం ఎమర్జింగ్ ఆసియా కప్ చాంపియన్గా నిలిచిన 'ఏ' జట్టుకు చురకలు అంటించాడు. భారత 'ఏ' జట్టుతో జరిగిన ఫైనల్ మ్యాచ్లో పాక్ ఏ జట్టు ఆటగాళ్ల ప్రవర్తనను బాబార్ తప్పుపట్టాడు. మైదానంలో ఇతరులను దూషించడం కంటే ఆటను మెరుగుపర్చుకోవాలని హితబోధ చేశాడు. ప్రస్తుతం శ్రీలంక పర్యటనలో ఉన్న బాబర్ బృందం ఫైనల్ మ్యాచ్ను వీక్షించింది.మ్యాచ్ అనంతరం విజేతలతో బాబర్ అండ్ కో మాట్లాడారు.



'ఇలాంటి విజయాలతో పొంగిపోకండి. ఇది ఆరంభం మాత్రమే. మైదానంలో ప్రత్యర్థులతో ఎలా ప్రవర్తిస్తున్నారో ఓసారి గమనించుకోండి' అని పాక్ ఏ జట్టును బాబర్ సుతిమెత్తగా హెచ్చరించాడు.

మనం సినిమా manamcinema

## ఖుషి టైటిల్ సాంగ్ టైం ఫిక్స్

టాలీవుడ్ యాక్టర్ విజయ్ దేవర కొండ నటిస్తున్న తాజా చిత్రం ఖుషి . నిన్ను కోరి, మజిలీ లాంటి సక్సెస్‌ఫుల్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన శివనిర్వాణ దర్శకత్వం వహిస్తున్నాడు. సమంత ఫీమేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఇప్పటికే ఖుషి నుంచి విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్లతోపాటు ఫస్ట్ సింగిల్ నా రోజా నువ్వే, ఆరాధ్య పాటలకు సూపర్ రెస్పాన్స్ వస్తోంది. నా రోజా నువ్వే మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ ట్రెండింగ్ సాంగ్స్ జాబితాలో టాప్‌లో నిలుస్తోంది. కాగా మేకర్స్ ఈ మూవీ నుంచి థర్డ్ సింగిల్ అప్డేట్ అందించారు. ఖుషి టైటిల్ సాంగ్‌ను జులై 28న లాంచ్ చేస్తున్నట్టు తెలియ జేశారు. బ్లూ డ్రెస్‌లో ఛిల్ అవుట్ మూడ్‌లో ఉన్న విజయ్ దేవరకొండ లుక్ ఇప్పుడు నెట్టింట హల్ చల్ చేస్తోంది. మ్యూజిక్ డైరెక్టర్ హేశమ్ అబ్దుల్ వహబ్ టీం ఇప్పటికే ఖుషి నువ్ కనబడితే.. ఖుషి నీ మాట వినబడితే.. అంటూ సాగే ట్యూన్‌తో అదిరిపోయే మ్యూజికల్ అప్‌డేట్ అందించాడు. ఈ ట్యూన్‌ను ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు మ్యూజిక్ లవర్స్. ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేయనున్నారు. ఖుషి చిత్రాన్ని సెప్టెంబర్ 1న సినిమా విడుదల చేస్తున్నట్టు తెలియజేస్తూ లాంచ్ చేసిన స్పెషల్ పోస్టర్ అందరినీ ఇంప్రెస్ చేస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో ఈ చిత్రంలో సచిన్ ఖడేకర్, మురళీ శర్మ, లక్ష్మి, అలీ, రోహిణి, వెన్నెల కిశోర్, రాహుల్ రామకృష్ణ, శ్రీకాంత్ అయ్యంగార్, కన్నడ యాక్టర్ జయరాం, శరణ్య ప్రదీప్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.




## స్టన్నింగ్ లుక్స్‌లో హాట్ బ్యూటీ


హాట్ బ్యూటీ డింపుల్ హయాతి సెగలు పుట్టిస్తోంది. నిత్యం హాట్ హాట్ ఫోటో షూట్స్ తో అదరగొడుతోంది. ప్రతి ఫోటో షూట్ లో అందాలతో విందు చేస్తూ.. కుర్రాళ్లను కుదురుగా ఉండనివ్వడం లేదు డింపుల్. తన అందంతో నెటిజన్లను ఊపిరిమెసలనివ్వడంలేదు. అసలు డింపుల్ హయాతి అంటేనే ట్రెండింగ్ భామ. దానికి తోడు ఇలా సెగలు పొగలు పుట్టిస్తూ.. కుర్రాళ్ల చేత కేకలు పెట్టిస్తే.. ఇంక ఏమైనా ఉందా ?. ఇన్స్టాగ్రామ్ బ్లాస్ట్ అయిపోదు. ప్రస్తుతం అదే జరుగుతుంది. డింపుల్ హయాతి తన టాప్ అందాలన్నీ బయట పడేలా అద్భుతం చేసింది. ముఖ్యంగా చాలా చాలని డ్రెస్ లో సెగలు పుట్టించేలా సొగసులతో మగ మనసులను మాయ చేసింది. ఒక్క మాటలో డింపుల్ హయాతి అందాల మత్తు మందు జల్లింది. సోషల్ మీడియా జనాలకు నిద్రలేకుండా చేసింది. అందాల ఆరబోతలో ఏ మాత్రం తగ్గేది లేదంటుంది. ఈ మధ్య సినిమాల విషయంలోనే కాకుండా.. పర్సనల్ విషయంలోనూ డింపుల్ హయాతి వార్తల్లో నిలిచింది. మళ్లీ ఇప్పుడు తన లేటెస్ట్ బోల్ లుక్స్ తో డింపుల్ హయాతి వైరల్ అవుతుంది.



## బ్రో ఈవెంట్‌కు గెట్ రెడీ..

### మరి పవన్‌కల్యాణ్ వస్తున్నాడా..?

టాలీవుడ్ సినీ జనాలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సినిమాల్లో క్రేజీ చిత్రాల్లో ఒకటి బ్రో . సముద్రఖని దర్శకత్వంలో ఫాంటసీ కామెడీ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతోంది. పవన్ కల్యాణ్ , సాయిధరమ్ తేజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా.. ప్రియా ప్రకాశ్ వారియర్, కేతిక శర్మ ఫీమేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. బ్రో జులై 28న థియేటర్లలో గ్రాండ్‌గా సందడి చేసేందుకు ముస్తాబవుతోంది. ప్రమోషన్స్‌లో భాగంగా జులై 25న హైదరాబాద్ శిల్పకళా వేదికలో సాయంత్రం 6 గంటల నుంచి ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నారు. పవన్ కల్యాణ్, సాయిధరమ్ తేజ మేనియాను చూసేందుకు రెడీగా ఉండండి.. అంటూ మేకర్స్ ఓ లుక్ విడుదల చేశారు. అయితే పొలిటికల్ కమిట్మెంట్స్‌తో బిజీ షెడ్యూల్‌లో ఉన్నప్పటికీ డేట్స్ సర్దుబాటు చేసుకొని బ్రో షూటింగును పూర్తి చేసిన పవన్ కల్యాణ్.. మరి




ఈవెంట్‌కు వస్తున్నాడా..? అనే దానిపై డైలమాల్లో పడిపోయారు కొందరు అభిమానులు. పవన్ కల్యాణ్ ఫ్యాన్స్‌ను దృష్టిలో పెట్టుకొని ఈవెంట్‌కు వస్తాడా.. ? అనేది తెలియాలంటే మరికొన్ని గంటలు ఆగాల్సిందే. బ్రో టీజర్, ట్రైలర్ ఇప్పటికే నెట్టింట వ్యూస్ పంట పండిస్తున్నాయి. బ్రో నుంచి లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.